ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 150 పేజీలు : 10+4 వెల : 6.50

ఎన్నికల బదిలీలకు రంగం సిద్ధం 3లో
టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు! 5లో


బక్రీద్ పర్వదినం సందర్భంగా గురువారం హైదరాబాద్ చార్మినార్ వద్ద ముస్లిం సోదరుల ఈద్ ముబారక్

## మోడీ కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!



### 3న పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం

### ఎన్నికల వ్యూహాంపై చర్చలు

### సంస్థాగత ప్రక్షాళనకూ అవకాశం!

**న్యూఢిల్లీ,జూన్ 29:** విదేశీ పర్యటన తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమీక్షను నిర్వహించిన ప్రధానిమోడీ పూర్తిస్థాయికేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. జులై 3వ తేదీ ఆయన మొత్తం కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ఈసమావేశం ఉంటుంది. ఈ ఏడాదిచివరిలో కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలుండటం, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే ప్రణాళికలు వేస్తున్న నేపథ్యంలో ఇక కేవలం ఏడాది మాత్రమే గడువు ఉన్నందున కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. ప్రగతిమైదాన్ ≫2

# కానరాని వాన జాడ



### ఎండుతున్న నాట్లు, మొలకలు

### ఇప్పటికే రెండు సార్లు దెబ్బతిన్న పంటలు

### వరుణుడి రాక కోసం అన్నదాతల ఎదురుచూపులు

### వారం గడిచినా కనిపించని రుతుపవనాల ప్రభావం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** రుతుపవనాల ఆలస్యం తెలంగాణలో వానాకాలం సాగుకు ఆటంకంగా మారింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించి వారం రోజులు అవుతున్నా వర్షాల జాడ కానరావడం లేదు. దీనికి తోడు ఎండలు మండుతుండటంతో పంటల సాగుపై రైతాంగం అన్నదాత దిక్కులు చూస్తోంది. వర్షాలపై ఆధారపడిన భూముల్లో పెట్టిన విత్తనాలు ఎండిపోగా, అంతంత మాత్రంగా వచ్చిన మొలకలు కూడా ఎండిపోయి 15 నుండి 25 వేల రూపాయల వరకూనష్టాలు చవిచూడాల్సిన దుస్థితిఏర్పడింది. రాష్ట్రంలోకి రుతుపవనాలు మూడు వారాలు ఆలస్యం కావడంతో ఆందోళనపడ్డ రైతు రెండు రోజుల పాటు తొలకరి వర్షాలు కురియగానే సంబరంగా సాగు పనులు చేపట్టారు. కానీ ఆ సంబురం ఎక్కువ రోజులు నిలవ లేదు. ఇక వర్షాలు జోరుగా పడతాయన్న ధీమాతో దుక్కి దున్ని సాగుకు అనువుగా సిద్ధం చేసుకున్నారు. అడపాదడపా కురిసిన వర్షాలకు విత్తనాలు పెట్టి ఆశగా వానాల కోసం ఎదురు చూస్తున్నారు. వారం రోజులుగా వర్షాలు లేక, వేసవిని తలపిస్తున్న ఎండలతో విత్తనాలు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ నెలలో రాష్ట్ర సాధారణ వర్షపాతం 126 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 49 శాతం లోటుతో 64.5 మిల్లీ మీటర్ల వర్షపాతానికే పరిమితమైంది. రాష్ట్రంలో 27 జిల్లాల్లో 30 నుండి 77 శాతం లోటు వర్షపాతం రికార్డయింది. ఈ నేపథ్యంలో జూన్ నెలాఖరు వచ్చినా వర్షాలు పడకపోవడం ఇప్పటికే పంటలు రెండు సార్లు వేసి ఎండిపోయి దెబ్బతినడంతో రైతులు నష్టపోయారు. రుతుపవనాలు రాక జాప్యం అయినా వర్షాలు వస్తాయనే ఆశతో పాటు, అదను దాటిపోతోందనే భయంతో రాష్ట్రంలోని పలువురు రైతులు ఒకసారి విత్తనాలు వేసినా వానలు రాక అవి మొలకెత్త లేదు. రెండో సారి విత్తనాలు విత్తినప్పుడు వర్షాలు ఒక మోస్తరుగా కురిసి నిలిచిపోయాయి. మళ్లీ ≫2

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

### ఉపసర్పంచ్, టీచర్ సహా మరో 14 మంది కిడ్నాప్

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోమారు పోలీసు ఇన్‌ఫార్మర్‌ల నెపంతో ఆదివాసీలపై విరుచుకుపడ్డారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ మావోయిస్టుల సమాచారాలను చేరవేస్తూ మావోయిస్టుల ఉనికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారనే కారణంతో సుక్మా జిల్లా, బూర్కాపాల్ పంచాయతీ పరిధిలోని తాడిమెట్ల గ్రామం చెందిన ఉపసర్పంచ్, ఉపాధ్యాయుడు మరో 14 మందిని గత 10 రోజుల క్రితం మావోయిస్టులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అలజడి నెలకొంది. తాడిమెట్ల గ్రామ ఉపసర్పంచ్ మడివి గంగా, టీచర్ దూద్ కవాసీ ≫2

## వచ్చే 8న ప్రధాని వరంగల్ రాక

### అదే రోజు హనుమకొండలో భారీ బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్29:** రాష్ట్రంలో నవంబరు లేదా డిసెంబర్ నెలాఖరు శాసనసభ ఎన్నికలు జరగనుండటంతో బిజెపి అగ్రనాయకులు తెలంగాణపై ఫోకస్ పెట్టారు. జూలై 8న వరంగల్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటించనున్నారు. పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న మోదీ పర్యటన ఎట్టకేలక ఫైనల్ కావడంతో రాష్ట్ర బిజెపి శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. జూలై 8న నిర్వహించే పర్యటనలో వరంగల్‌లోని కాజీపేట వ్యాగన్ ఓవర్ హాలింగ్ సెంటర్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అలాగే దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుగా పేరు ≫2

### మూగబోయిన ఉద్యమగళం

## గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ కన్నుమూత

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జూన్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ యువ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ వి.సాయిచంద్ ఇక లేరు. పిన్న వయస్సులోనే తన గళంతో తెలంగాణ ఉద్యమంలో అందరినీ కదిలించిన గొప్ప గాయకుడి గళం శాశ్వతంగా మూగపోయింది. తన పాటలతో సభికులను ఉత్తేజపరిచిన సాయిచంద్ తీవ్రమైన గుండె నొప్పితో ఆకస్మిక మృతి చెందారు. ఆయన వయస్సు 39 సంవత్సరాలు. తన కుటుంబ ≫2


హైదరాబాద్‌లో సాయిచంద్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్



## సిమ్లా కాదు.. బెంగళూరులో..

### జులై 13న విపక్షాల రెండో సమావేశం

**న్యూఢిల్లీ,జూన్ 29:** నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ చీఫ్ శరద్‌పవార్ విపక్ష కూటమి రెండో సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. బెంగళూరులో వచ్చేనెల 13వ తేదీజరుగుతుందని తెలిపారు. ఈనెల 23వ తేదీనే విపక్ష కూటమి సమావేశం పాట్నాలో జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆ సమావేశంలో స్వయంగా రెండో సమావేశం సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. మొదటి సమావేశానికి మొత్తం 16 విపక్ష పార్టీలు హాజరు అయ్యాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడం ఒక వ్యూహం ≫2

# మన పథకాలు కేంద్రం కాపీ


గురువారం హైదరాబాద్‌లో క్రెడాయ్ నూతన కార్యాలయం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### కాంగ్రెస్, బిజెపిల నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే: మంత్రి కెటిఆర్

### ఐటి కారిడార్‌లో క్రెడాయ్ నూతన కార్యాలయం ప్రారంభం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరించే అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాల అమలను చూసి నేడు దేశం ఆచరిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కెటి.రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఇప్పుడే అడుగులు పడ్డాయని, ముందు ముందు మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత 9ఏళ్లలో చూసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని మంత్రి కెటిఆర్ అన్నారు. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలో నూతనంగా నిర్మించిన ది కాన్ఫిడరేషన్‌ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కెటిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై క్రెడాయ్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఇప్పుడే అడుగులు పడ్డాయని, రానున్న రోజుల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణ తలసరి ఆదాయం 1.17లక్షల రూపాయలని, కానీ నేడు దేశంలో మరే ఇతర రాష్ట్రానికి అందనంత ఎత్తులో 3.17లక్షలతో మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సమయంలో మేము లేకపోతే మీకు బ్రతకడం రాదు అని హేళన చేసిన వారికి నేడు దేశానికే మార్గదర్శకంగా తెలంగాణ నిలిచి చూపిస్తుందన్నారు. రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తిట్టే ప్రధానమంత్రి మెడీ కెసిఆర్ అమలు చేసిన పథకాలను మాత్రం కాపీ కొడుతున్నాడన్నారు. 2017లో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన రైతుబంధును కేంద్రం 2020లో పిఎం కిసాన్ అని, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును చూసి పిఎం మిత్రా అని 7 టెక్స్‌టైల్ పార్కులు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో పూర్తయిన మిషన్ భగీరథను కాపీ కొట్టి హర్ ఘర్ జల్ పేరు పెట్టుకున్నారని, అర్బన్ లంగ్ స్పేస్‌ను కాపీ కొట్టి నగర్ వన్ అని, మిషన్ కాకతీయను కాపీ కొట్టి అమృత్ సరోవర్ అని పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. పక్క రాష్ట్రాలకు వెళ్లి వస్తే తెలంగాణ అభివృద్ధి తెలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో గత 9ఏళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందన్నారు. కోవిడ్ కారణంగా ప్రభుత్వ ఆదాయం తగ్గిపోవడంతో మూసీ సుందరీకరణ చేపట్టలేకపోయామని, రానున్న టర్మ్‌లో ఖచ్చితంగా మూసీ సుందరీకరణ చేపడుతామన్నారు. ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌కు తోడు బిహెచ్‌ఈఎల్ నుంచి హాయత్‌నగర్ వరకు నగరానికి 250 కిలోమీటర్ల మెట్రో లైన్ అవసరమన్నారు. 18.5 కిలోమీటర్ల పొడవుతో రెండు స్కైవేల నిర్మాణం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్‌టిసిలో ≫2




## ఐటిలో రూ.40 కోట్ల కుంభకోణం

### కన్సల్టెంట్లు, పోలీసులు, రైల్వే ఉద్యోగుల పాత్ర!

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఆదాయపు పన్ను శాఖలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పన్ను రిఫండ్‌కు సంబంధించి 40 కోట్ల రూపాయల మేర స్వాహా చేసినట్లు ఆదాయపు శాఖ అధికారులు గురువారం వెలుగులోకి తెచ్చారు. ఆదాయపు పన్ను రిఫండ్ పొందేందుకు బోగస్ పత్రాలు, తప్పుడు కారణాలు చూపించినట్లు ఐటీ అధికారుల సోదాల్లో బయటపడింది. ఏజెంట్ల రిఫండ్ మొత్తంపై 10శాతం కమీషన్ తీసుకునేందుకు ≫2

## నేటి నుండి 'పోడు' పట్టాల పంపిణీ

### ప్రారంభించనున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాల పంపిణీకి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా శుక్రవారం ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,01,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాలను సిద్ధం చేశారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూరనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందనున్నాయి. కాగా ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. అయితే సాధారణ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ రావడం, అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించడంతో ఈనెల 30వ తేదీకి ≫2


కానిస్టేబుల్ రామయ్య (ఫైల్)

## తుపాకి మిస్‌ఫైర్

### ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్,జూన్ 29,ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని ఖైతరాబాద్ మింట్ కాంపౌండ్‌లో తుపాకి మిస్‌ఫైర్ అయ్యింది. ఈఘటనలో కానిస్టేబుల్ రామయ్య మృతి చెందాడు. రామయ్య మింట్ కాంపౌండ్ ప్రెస్‌లో సెక్యూరిటీగా3 ఉన్నారు. గురువారం ఉదయం తుపాకీని శుభ్రం చేసునతండగా ఫైర్ అయినట్లు అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన రామయ్యను అధికారులు నాంపల్లి కేర్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే కానిస్టేబుల్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య (46) పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం మంచిర్యాల జిల్లాగా తెలిసింది. రామయ్య మృతదేహాన్ని ≫2

## ఆస్కార్ 'జ్యూరీ'లో ఆర్ఆర్ఆర్ 'టీం'

### రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి, చంద్రబోస్‌కు అరుదైన గౌరవం



**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డులను ప్రదానం చేసే ద అకాడమీ ఆఫ్ మోషనల్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ సంస్థ కొత్తగా ఆస్కార్ కమిటీలో 398 మందికి సభ్యత్వం కల్పించింది. ఆ జాబితాను తాజాగా విడుదల చేసింది. ఇందులో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన పలువురికి చోటు కల్పించింది. వీరిలో ఆర్ఆర్ఆర్ టీంకు చెందిన ఆరుగురు ఉండటం విశేషం. ఈ ఆరుగురిలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గేయ రచయిత చంద్రబోస్, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, ఛాయాగ్రహకుడు సెంథిల్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్‌కు ఈ కమిటీలో స్థానం దక్కింది. కాగా కొత్తగా చేరిన సభ్యులతో కలిపి ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ జ్యూరీ జాబితాలో సభ్యుల సంఖ్య మొత్తం 10,817 మందికి చేరింది. వీరంతా వేసే ఓటింగ్ ద్వారానే ఆస్కార్ అవార్డు విజేతలను ≫2



## పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రెడీ

### దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పాలకులు రావాలి

### ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరండి

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** పెండింగ్ ప్రాజెక్టుపై చర్చకు తాము రెడీ అని, దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. గురువారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ఇందిర, రాజీవ్ సాగర్ ప్రాజెక్టు పనులు 80శాతం పూర్తయ్యాయని, పదేండ్లు కావొస్తున్నా మిగతా 20శాతం పనులు బీఆర్ఎస్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రూ.1500 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తయి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. కానీ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్ల రూపాయలకు పెంచి పది సంవత్సరాలు కావస్తున్నా ఒక్క ఎకరానికి కూడా చుక్క నీరు ఇవ్వని బీఆర్ఎస్ వైఫల్యంపై చర్చకు తాను సిద్ధమన్నారు. ఈ అంశంపై మాట్లాడడానికి దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఇందిర, రాజీవ్ సాగర్ మాత్రమే కాదు ఆదిలాబాద్‌లో ఉన్న కొమరం భీం, ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన 63 చెరువుల నుంచి పంట పొలాలకు సాగునీరు వెళ్లడానికి కాలువలు తవ్వకుండా దున్నపోతుల్లాగా చూస్తున్నారా అని అన్నారు. ప్రాణహితను చంపేసి కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొచ్చి ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేస్తోందన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్ల మధ్యన డివైడర్లు కట్టి, కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి, కలర్లు వేస్తే అభివృద్ధి అవుతుందా అని అన్నారు. అభివృద్ధి ≫7

# సాయిచంద్ కన్నుమూత

>> సభ్యులతో కలిసి బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం కారుకొండలోని తన స్వంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన ఆయన తిరిగి రాని లోకాలకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో ఛాతీలో తీవ్ర నొప్పి రావడంతో కుప్పకూలిన సాయిచంద్‌ను హుటాహుటిన నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు ఆ తర్వాత అక్కడి వైద్యుల సూచనల మేరకు గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే ఆయన మృతి చెందారు. ఆయనకు భార్య రజని, ఒక కూతురు, కొడుకు ఉన్నారు. మృతి చెందిన సాయిచంద్ భౌతిక కాయాన్ని ఆయన నివసిస్తున్న హైదరాబాద్ శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం గుర్రంగూడకు తరలించారు.

**దిగ్భ్రాంతి చెందిన సీఎం కెసిఆర్.. చెమ్మగిల్లిన కళ్లతో నివాళి**

తన సభల్లో అందరినీ ఉత్తేజపరిచే వాడిలో ఉత్సాహం నింపే యువ గళం మూగబోయిందనే విషయం తెలియగానే సీఎం కెసిఆర్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. గురువారం ఆయన గుర్రంగూడకు విచ్చేసి చెమ్మగిల్లిన కళ్లతో సాయిచంద్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన సాయిచంద్ సతీమణి రజనిని పరామర్శించే క్రమంలో ఆమె రోదనలు మిన్నంటాయి. దీంతో కెసిఆర్ హృదయం ద్రవించి ఆమెను దగ్గర తీసుకొని ఓదార్చారు. సిఎం వెంట ఉన్న విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పలుమార్లు సాయిచంద్ భార్యను ఓదార్చే ప్రయత్నం చేశారు. అనంతరం హృదయ విదారకంగా దుఃఖిస్తున్న సాయిచంద్ తండ్రిని సైతం కెసిఆర్ ఓదార్చి మేమున్నామంటూ ధైర్యం చెప్పారు.

**గద్గద స్వరంతో నివాళులర్పించి కంట తడిపెట్టిన కెటిఆర్**

సాయిచంద్ హఠాన్మరణం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ని తీవ్రంగా కలచివేసింది. బరువెక్కిన హృదయంతో గుర్రంగూడకు వచ్చిన ఆయన సాయిచంద్ పార్థివ దేహాన్ని చూసి చలించిపోయారు. ఉద్యమం నాటి గుర్తుకు వచ్చిన జ్ఞాపకాలతో కెటిఆర్ సాయిచంద్‌కు పుష్పగుచ్ఛంతో నివాళులర్పించి మాట్లాడుతూ కంట తడిపెట్టారు. తెలంగాణలో అరుదైన గాయకుడిగా ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి తన గళంతో గుండెలను కరిగించిన సాయిచంద్ చిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరమని అన్నారు. సాయిచంద్ భార్య రజనిని, పిల్లలను పరామర్శించిన కెటిఆర్ వారికి ధైర్యం చెప్పారు.

**మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖుల నివాళి**

కాగా సాయిచంద్ హఠాన్మరణం విషయం తెలియగానే గుర్రంగూడకు విచ్చేసిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు ఆయనకు ఘన నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి, ఆమె తనయుడు కార్తీక్‌రెడ్డిలు గుర్రంగూడలోని సాయిచంద్ నివాసానికి ముందుగా చేరుకొని నివాళులర్పించారు అనంతరం వారు దగ్గరుండి మరీ అంతియ యాత్ర ఏర్పాట్లు చేయించారు. మంత్రులు హరీష్‌రావు, మహమూద్ అలీ, ఎంపిలు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బాల్క సుమన్, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీలు గోరేటి వెంకన్న, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, కొత్త మనోహర్‌రెడ్డి లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రముఖులు, బిఆర్ఎస్ నాయకులు సాయిచంద్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

**విషాద ఛాయల మధ్య అంతియ యాత్ర**

యువ గాయకుడు సాయిచంద్ అంత్యక్రియలు వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ స్మశానవాటికలో జరిగాయి. వేలాది మంది నివాళులర్పించిన అనంతరం గుర్రంగూడ నుండి ఆయన అంతిమ యాత్ర విషాద ఛాయల మధ్య ప్రారంభమైంది. దారి పొడవుగా పెద్ద సంఖ్యలో ప్రజలు సాయిచంద్ భౌతికకాయాన్ని చూసి చలించిపోయారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో సాహెబ్‌నగర్ హిందూ స్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

## కానరాని వాన జాడ

>> ఎండల తీవ్రత పెరగడంతో రెండోసారి విత్తిన విత్తనాలు మొలకలు వచ్చే అవకాశం లేకపోగా, వచ్చిన మొలకలు ఎండిపోతున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో పత్తి చేలల్లో మొక్కలు వచ్చి, కలుపు తీయడం, ఎరువులు వేయడం వంటి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అలాగే కొన్ని చోట్ల వరి నాట్లు వేశారు. కానీ ఈ సారి వర్షాలు లేక, రాక రైతులు ఇంకా విత్తన దశలోనే ఉండిపోయారు. అలాగే వరి నారుమళ్ల కట్టుకుని అవి పెరిగిపోయి వర్షాలు పడితే నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. మరికొందరు రైతులు విత్తనాలను వెదజల్లే పద్ధతిలో సాగుకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో చాలా చోట్ల ఇప్పటికే పత్తి విత్తనాలు వేశారు. వానాకాలం సాగు ప్రారంభం కావడంతో రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు విత్తుకున్నారు. అయితే ఇప్పటికీ వర్షాలు రాకపోగా ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో వేసిన విత్తనాలు మొలకలు వచ్చే అవకాశం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని చోట్ల విత్తన మొలకలు వచ్చినా ఈ ఎండ, వడగాల్పుల తీవ్రతకు అవి ఎండిపోతున్నాయని కన్సీటి పర్యంతమవుతున్నారు. అలాగే వర్షాలు లేక నాట్లు వడపోవడంతో వరినారు పెరిగిపోతోందని, అదునులో వేయకపోతే దాని ప్రభావం దిగుబడిపై చూపుతుందని పలువురు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లోనే వర్షాలు రాక, పెట్టిన విత్తనాలు మొలకెత్తే అవకాశాలు కనిపించక పోవడంతో మళ్లీ ఎండిపోతాయా అనే ఆందోళనతో పలువురు రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

## ఆస్కార్ 'జ్యూరీ'లో ఆర్ఆర్ఆర్ 'టీం'

>> నిర్ణయిస్తారు. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్–2023లో సంస్థలో చేరటానికి 398మంది ప్రముఖ కళాకారులు, ఎగ్జిక్యూటివ్‌లకు ఆహ్వానాలు పంపగా, ఆర్ఆర్ఆర్ నుంచి రామ్‌చరణ్, ఎన్టీఆర్ సహా సాంకేతిక నిపుణుల్లో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, లిరిసిస్ట్ చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్ సెంథిల్‌కుమార్‌లకు ఈజాబితాలో స్థానం లభించింది. అకాడమీ సంస్థలో సభ్యత్వం ఎంపిక వృత్తిపరమైన అర్హతలపై ఆధారపడి ఉంటుంది. అకాడమీ ప్రతినిధులుగా ఎంపిక కావటం అనేది ఆస్కార్ ను గెలుపొందటం కంటే ఎంతోగొప్పదిగా భావిస్తారు. ఈ జాబితాలో మన తెలుగు వారికి సముచితస్థానం లభించింది. ఇదిలా ఉండగా కొత్తగా సభ్యత్వం పొందిన దర్శకుల జాబితాలో ఆర్ఆర్ఆర్ దర్శకుడు రాజమౌళి పేరు లేకపోవటం ఒకింత నిరాశకు గురిచేసింది..అయితే ఈజాబితాలో సూపర్ మోస్ట్ సీనియర్ దర్శకుడ మణిరత్నం పేరు సుస్పష్టంగా కన్పించింది. ఈ కళాకారులు, సాంకేతిక నిపుణులను మా సభ్యత్వంలోకి స్వాగతిస్తున్నందుకు అకాడమీ గర్విస్తోందని, వారు సినిమా విభాగాల్లో అసాధారణమైన ప్రతిభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అకాడెమీ ప్రకటించింది. ఈసందర్భంగా అకాడెమీ ప్రెసిడెంట్ జానెట్ యాంగ్, సిఇఒ బిల్ క్రామెర్ మాట్లాడుతూ, చలన చిత్ర కళలు శాస్త్రాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులపై కీలక ప్రభావం చూపారని వ్యాఖ్యానించారు.



బక్రీద్ సందర్భంగా ఢిల్లీలోని జామా మసీదులో భారీ సంఖ్యలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

# 8న ప్రధాని వరంగల్ రాక

>> పొందనున్న వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేసిన... అనంతరం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌ను గద్దె దించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్న... బిజెపి తన వ్యూహాలకు పదును పెట్టింది. బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజానీకానికి చూపిస్తూ... బిజెపి ఆరున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించే ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ వస్తోంది. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా... ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న రోడ్ షోలో మోదీ పాల్గొనాల్సి ఉంది. కర్ణాటక తరహాలోనే అత్యధిక రోడ్‌షోలు నిర్వహించి, ప్రజలు వద్దకే బిజెపిని తీసుకు వెళ్లాలని చూశారు. ఈ రోడ్ షో తోపాటే హైదరాబాద్‌లో భారీగా బహిరంగ సభకు ప్లాన్ చేశారు. కానీ.... విదేశీ పర్యటన వల్ల మోదీ ఈ సమావేశాలను వాయిదా వేశారు. తాజాగా మోదీ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మొదలైంది. ఇటీవలి కర్ణాటక ఫలితాలతో రాష్ట్ర బిజెపిలో కాస్త నైరాశ్యం నెలకొని ఉంది. ఇప్పుడు మోదీ పర్యటనతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వస్తుందని ఆ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర పర్యటనలో మోదీ స్థానిక నేతలతో కూడ సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎగురవేయాలని కృత నిశ్చయంతో ఉన్న బిజెపి హైకమాండ్... అందుకు తగ్గట్టుగానే మోదీ పర్యటనను ప్లాన్ చేసింది. మరోవైపు మోదీ పర్యటన నేపథ్యంలో జూలై 8న 11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులతో నిర్వహించే సమావేశాన్ని పార్టీ అధిష్ఠానం వాయిదా వేసింది. హైదరాబాద్‌లో జెపి నడ్డా అధ్యక్షతన ఈ భేటీ జరగాల్సి ఉంది. త్వరలోనే ఈ సమావేశానికి సంబంధించిన కొత్త తేదీని ప్రకటించనున్నారు.

# మోడీ కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!

>> కాంక్లేవ్‌లోనే జి20 సదస్సును సెప్టెంబరులోనిర్వహించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఇతర కీలకపార్టీ నాయకులతో మోడీ ఇప్పటికే విస్తృత చర్చలుజరిపారు. కీలక సమావేశంలో బిజెపి అధ్యక్షుడు నడ్డా పాల్గొనడంతో మంత్రివర్గంలో మార్పులు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అలాగే పార్టీపరంగా కూడా ఉన్నత శ్రేణిలో కీలక మార్పులురావచ్చని అంచనా. 2024లో లోక్‌సభ ఎన్నికలు, ఈ ఏడాది చివరిలో కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోకేబినెట్ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరమ్‌లలో ఈ ఏడాదిచివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గడచిన కొన్ని రోజులుగా హోంమంత్రి అమిత్‌షా, జెపినడ్డా, బిజెపి జాతీయ కార్యదర్శి అంతర్గత వ్యవహారాలుచూస్తున్న బిఎల్‌సంతోష్‌లు అనేక విడతలుగా చర్చలుజరిపారు. సంస్థాగతంగాను, రాజకీయంగాను పలు అంశాలు వీరి చర్చల్లో భాగం అయ్యాయి. మరోవైపు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై మూడో వారంలో జరుగుతున్నందున ఈలోపు పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం నిర్వహణకు నిర్ణయించడంపై కచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు ఉంటాయన్న సమాచారంతో ప్రస్తుత కేబినెట్‌సభ్యులు మల్లగుల్లాలుపడుతున్నారు. గడచిన రెండేళ్లుగా మోడీ మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు, చేర్పులు జరగలేదు. అయితే ఈ ఏడాదిమేనెలలోనే ప్రధానిమోడీ ప్రభుత్వం కిరెన్‌రిజిజును న్యాయశాఖమంత్రిగా తొలగించి ఆయన స్థానంలో అర్జున్‌రామ్ మేఘవాల్‌ను నియమించింది. 2021 జూలైలో భారీ విస్తరణ కొనసాగించారు. 12 మంది మంత్రులను తొలగించిన మోడీ 17 మంది కొత్త మంత్రులను ఎంపికచేసారు. గత ప్రక్షాళనలో మంత్రులు రవిశంకర్‌ప్రసాద్, హర్షవర్ధన్, ప్రకాష్ జవ్‌డేకర్, రమేష్‌పోఖ్రియాల్ నిశాంక్, సంతోష్ గ్యాంగ్‌వార్ వంటివారిని కేబినెట్‌నుంచి తొలగించారు. ఇక కొత్తవారయిన జోయతిరాద్యి సింధియా, నారాయణ రాణే, శరబానందసోనోవాల్, అశ్వినివైష్ణవ్‌లు కేబినెట్‌లోకి వచ్చారు. ఈనేపథ్యంలో రెండేళ్లుగా మళ్లీ విస్తరణ జోలికి వెళ్లని మోడీ రానున్న ఎన్నికల కోసం అయినా మంత్రివర్గ ప్రక్షాళనకు పూనుకుంటారని ఆశావహుల్లో కొంతమేర ఆశలు చిగురించాయి.

# మన పథకాలు కేంద్రం కాపీ

>> త్వరలో 1వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఎస్ఎన్‌డిపి ద్వారా నగర నాలా వ్యవస్థను మొత్తం మారుస్తున్నామని, సెప్టెంబరు నాటికి మురుగునీటిని 100శాతం ట్రీట్‌మెంట్ చేస్తున్న నగరంగా హైదరాబాద్ నిలుస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్‌ను కట్టి తీరుతామని, ద్వితీయ శ్రేణి నగరాలకు సైతం ఐటి పరిశ్రమను మరింత విస్తరించి 50 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. పంట దిగుబడిలో, చేపల ఉత్పత్తిలో, గొర్రెల పెంపకంలో, డైరీ పరిశ్రమ, అయిల్ ఫాం పరిశ్రమలో కొత్త హరిత విప్లవాన్ని తీసుకువస్తున్నామని, ఈరంగాల్లో అభివృద్ధి జరిగితే నిర్మాణ రంగం సైతం బలోపేతం అవుతుందన్నారు. క్రిష్ణా, గోదావరి జీవనదులను ఒడిసిపట్టి, ప్రతి నీటిచుక్కను పొలాలకు మళ్లిస్తున్న కెసిఆర్ ప్రయత్నం అనన్యసామాన్యమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 4ఏళ్లలో పూర్తి చేసి 90లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నామన్నారు. అప్పు తెచ్చి అభివృద్ధి పనుల మీద ఖర్చు చేస్తే కొందరు తప్పు పడుతున్నారని, తెలంగాణలో వరి దాన్యం దిగుబడిని చూడాలన్నారు.

ప్రధాని మోడీతో తమకు పడదని, రాష్ట్రంపై మోడీకి ప్రేమ లేదని, కానీ ప్రధానమంత్రి సైతం రాష్ట్ర అభివృద్ధిని ఒప్పుకోక తప్పడం లేదన్నారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి అవార్డుల్లో 3శాతం జనాభా ఉన్న తెలంగాణ 30శాతం అవార్డులను సొంతం చేసుకోవడం నిదర్శనమన్నారు. సమగ్ర, సమీకృత, సమతుల్య అభివృద్ధి తెలంగాణ అభివృద్ధి అని, మానవ చరిత్రలోనే 3వ అతిపెద్ద హిస్టరీ హరితహారం అన్నారు. తెలంగాణ పథకాలను చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని, అందుకే తాము బిఆర్ఎస్‌గా మారామన్నారు. తమ మీద పోటీపడుతున్న కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు నిర్ణయాలు తీసుకోవాలంటే ఢిల్లీ నుంచి అనుమతి తీసుకోవాలని, కానీ కెసిఆర్ ఒక్కరోజులోనే నిర్మాణ రంగం సమస్యలను పరిష్కరించే నిర్ణయాలను తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు తన హయాంలో ఐటి ఇమేజ్‌ను సొంతం చేసుకుంటే, వైఎస్ఆర్ హయాంలో రైతునేస్తం ఇమేజ్‌ను సొతం చేసుకున్నారని, కానీ కెసిఆర్ మాత్రం అన్ని రంగాల ఇమేజ్‌ను సొంతం చేసుకుంటున్నారన్నారు. చరిత్రను అర్థం చేసుకోలేని ప్రధానమంత్రి ఉచితాలు మంచివి కాదని ప్రకటనలు ఇస్తున్నాడని, కార్పొరేట్ లోన్లు మాఫీ చేస్తూ, రైతు రుణాలను మాఫీ చేయడం తప్పని విమర్శిస్తున్నారన్నారు. కోవిడ్ తరువాత ఎక్కువ పేదలు ఉన్న దేశంగా భారత్ అవతరించిందని అన్నారు. కుల, మతాల పంచాయతీలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వాన్ని రక్షించుకోవాల్సింది ప్రజలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ రేఖా యాదగిరి, క్రెడాయ్ అధ్యక్షుడు మురళీక్రిష్ణారెడ్డి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మి రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిలో రూ.40 కోట్ల కుంభకోణం

>> ఐటీ కన్సల్టెంట్లు తప్పుడు రిటర్న్ దాఖలు చేశారు. తదుపరి ఆమొత్తాన్ని తిరిగి పొందేందుకు తప్పుడు, నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి వాటిని ఐటీ కార్యాలయానికి సమర్పించినట్లు నిర్ధారించారు. ఈ కుంభకోణం వెనుక 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్లతో పాటు, రైల్వే, పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉద్యోగుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడల్లోని పలు ఆదాయపు పన్ను కంపెనీల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, వనస్థలిపురం, నిజాంపేట్‌లోని ఐటీ కన్సల్టెంట్ల కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. ఆయా కంపెనీలకు నోటీసులు జారీ చేసి విచారణ జరపనున్నట్లు ఆదాయపు పన్ను అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా 2017 సంవత్సరంలో సైతం ఇదే తరహాలో కొందరు మోసం చేయగా, వాటిని గుర్తించిన ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో 200 సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ కుంబ సభ్యుల్లో ఉన్న వైకల్యాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల ద్వారా తప్పుడు రిఫండ్ కోసం క్లైములు చేసినట్లు గుర్తించారు. ఐటీ రిఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు అర్హత లేకపోయినా కన్సల్టెంట్లు బోగస్ డాక్యుమెంట్లను దాఖలు చేసి మోసం చేసినట్లు కనుగొన్నారు. దీంతో వారందరిపైనా కేసులు నమోదు చేశారు. ఇప్పుడు కూడా ఇదే తరహాలో మోసం జరిగినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.

# నేటి నుండి 'పోడు' పట్టాల పంపిణి

>> వాయిదా పడింది. ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల పంపిణీ ప్రారంభించడానికి ముందు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం,,బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నారు. కోమురం భీమ్ ,కొట్నాక భీంరావ్ విగ్రహాల ఆవిష్కరణ చేయనున్నారు. తర్వాత జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

## వారం - వర్జ్యం

30-6-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
ద్వాదశి రా.09-55; విశాఖ ను.01-22
వర్జ్యం సా.05-19 ల 06-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం ను.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
ను.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. వ్యాపారుల సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**కుంభం:** స్వల్ప ధన లాభం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తుపాకి మిస్‌ఫైర్

>> పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాయినా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే క్లూస్‌టీం అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ఆప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. మిస్‌ఫైర్ జరిగిన చోటునను సైఫాబాద్ సిఐ సత్తయ్య పరిశీలించారు. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ సిబ్బందిని సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ , సిఐ సత్తయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మావోయిస్టుల ఘాతుకం

>> సుక్మా పోలీసు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నారని వారిని, అనేక పర్యాయాలు హెచ్చరించినా వారి ప్రవర్తనలో రాలేదనే నెపంతో దారుణహత్య చేశారు. వీరి హత్య అనంతరం సమీప గ్రామ ప్రజలను పిలిపించి ప్రజాకోర్టు నిర్వహించి మావోయిస్టుల బంధీలో ఉన్న 14 మందిని సురక్షితంగా విడుదల చేశారు. గత 10 రోజులుగా మావోయిస్టు బందిలో ఉన్న తాటిమెట్ల ఉపసర్పంచ్, టీచర్ మరో 14 మంది మావోయిస్టు చెరలో ఉండడంతో అలజడి నెలకొంది. తాడిమెట్ల గ్రామానికి చెందిన 16 మందిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయి మిగిలిన 14 మంది తమ సొంత గ్రామానికి చేరుకున్నారు. వీరిద్దరి హత్య ఉద్ధాంతం తాటిమెట్ల గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ వార్త దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. మావోయిస్టుల బందీలో 14 మంది గిరిజనులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవడంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ఛత్తీస్‌ఘడ్ దక్షిణ భత్కర్ డివిజనల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిసింది.

## బెంగళూరులో..

>> కాగా, ఎన్‌డిఎను గద్దెదించాలన్న ఏకైక లక్ష్యంతో ఈపార్టీలుపనిచేస్తున్నాయి నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల మధ్య మాటల యుద్ధాన్ని పెంచింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించనిపక్షంలో తాము భవిష్యత్తు సమావేశాలకు రాబోమని, కాంగ్రెస్‌పార్టీ వైఖరిని తెలియజేయనిపక్షంలో తాము విపక్షానికి సహకరించలేమని కూడా స్పష్టంచేసింది. ఇటీవలే పవార్ మాట్లాడుతూ పాట్నా సమావేశంలోప్రధాని అభ్యర్థిపై ప్రస్తావనకు రాలేదని అన్నారు. కేవలం ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటివాటిపైనే చర్చించామని, మతపరమైన హింసను సమిష్టిగా కట్టడిచేయాలని, అలాంటి కుట్రలను భగ్నంచేయాలని నిర్ణయించినట్లు సమావేశం తర్వాత పవార్ పేర్కొన్నారు. రాష్ట్రాలవారీ వ్యూహంతోపాటు జాతీయ ఎన్నికలకు ఉమ్మడి వ్యూహంపైనా చర్చించినట్లు తెలిపారు. అయితే ఇపుడు హఠాత్తుగా సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ఎన్‌సిపి అధినేత పవార్ సూచించడంతో ఇపుడు విపక్ష కూటమి రెండోభేటీ హిమాచల్‌ప్రదేశ్‌నుంచి కర్ణాటకకు మారింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 23060
3rd Prize Rs.3500/-
03886 16125 26960 50116 51311
63285 67552 86962 89964 95384
4th Prize Rs.200/-
1937 2042 3409 4137 5293 6053 6120
8564 8755 9401
5th Prize Rs.100/-
2815 3064 3510 5687 5758 6535 6759
7123 8617 8829
6th Prize Rs.50/-
0132 1903 3419 4703 6541 7858 9270
0259 2165 3649 4723 6675 7885 9511
0656 2274 3701 4785 6851 7913 9576
0668 2631 3708 5007 7009 7943 9659
0680 2677 3866 5046 7041 8031 9701
1009 2684 3948 5078 7175 8331 9837
1067 2753 3974 5095 7233 8346 9847
1147 2786 4015 5451 7302 8487 9863
1170 2931 4056 5678 7414 8549 9869
1178 3042 4384 5879 7428 8703 9889
1427 3166 4393 6068 7560 8950
1757 3303 4399 6288 7581 9019
1797 3318 4632 6447 7615 9128
1844 3326 4682 6485 7681 9166
1870 3346 4683 6504 7747 9229

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 348482
2nd Prize Rs.7000/- 14308
3rd Prize Rs.3500/-
24693 31806 44316 44696 48439
53311 71169 81114 84346 93015
4th Prize Rs.200/-
1295 2601 2807 2827 5482 6115 6251
8747 9313 9555
5th Prize Rs.100/-
0891 1798 4110 4283 5113 5373 6022
6471 8157 8571
6th Prize Rs.50/-
0037 1489 3072 4426 6299 7442 8940
0064 1609 3075 4801 6302 7557 9208
0239 1612 3141 4843 6352 7638 9234
0253 1800 3144 4887 6422 7646 9290
0254 1831 3358 4889 6460 7865 9395
0394 2035 3373 4950 6494 7931 9561
0446 2044 3375 5236 6593 7950 9622
0608 2156 3605 5337 6745 7994 9709
0645 2448 3709 5597 6746 8007 9728
0672 2631 3829 5601 6758 8459 9754
0920 2736 4003 5636 6879 8574
0992 2806 4218 5688 7085 8733
1081 2959 4300 5727 7164 8762
1152 2961 4342 5941 7247 8824
1357 3022 4405 6199 7430 8934

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:29/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 564529
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11443 14527 28988 34167 35481
60878 65261 82685 87564 87647
4th Prize Rs.200/-
1540 2949 4764 5605 5931 6820 7218
7616 9029 9207
5th Prize Rs.100/-
1915 2301 4671 5220 5314 7639 7951
8282 9416 9562
6th Prize Rs.50/-
0136 2225 3316 4707 6107 7500 9180
0279 2410 3319 4777 6209 7521 9374
0392 2416 3463 4788 6433 7629 9460
0675 2448 3471 4824 6453 7704 9465
0699 2512 3567 4908 6587 7734 9601
0845 2614 3586 4970 6858 7795 9703
1023 2689 3601 5255 7050 8146 9780
1320 2696 3712 5444 7069 8191 9824
1809 2964 4096 5558 7089 8555 9856
1836 2976 4116 5564 7210 8667 9935
1876 3027 4406 5897 7219 8757
1905 3076 4450 5927 7256 8828
1960 3125 4464 5972 7315 8844
1974 3248 4510 6070 7455 8979
1995 3275 4683 6095 7470 9094

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 667287
2nd Prize Rs.7000/- 81577
3rd Prize Rs.3500/-
01749 40372 44938 49305 59987
62885 81525 83482 89425 98707
4th Prize Rs.200/-
0145 0361 3432 4924 5487 6158 6219
6720 9480 9709
5th Prize Rs.100/-
0680 0737 1400 4334 5425 5516 5919
8347 9449 9856
6th Prize Rs.50/-
0024 1492 2092 4102 5195 7511 8889
0114 1503 2556 4212 5228 7532 8938
0140 1593 2587 4259 5380 7567 8991
0220 1626 2925 4270 5656 7651 9076
0242 1639 3110 4352 6204 7688 9148
0384 1642 3134 4460 6459 7930 9174
0397 1698 3200 4503 6621 7994 9292
0470 1774 3221 4610 6645 8045 9492
0663 1817 3306 4632 6697 8109 9666
0793 1888 3363 4759 6842 8150 9729
0797 1890 3415 4911 6860 8274
0946 1919 3419 5026 6917 8324
1228 1921 3634 5058 6947 8428
1247 1994 3865 5113 6950 8459
1421 2034 4028 5169 6953 8816

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 928253
2nd Prize Rs.7000/- 80712
3rd Prize Rs.3500/-
14919 16317 16326 41820 42533
54176 74126 77666 86085 91895
4th Prize Rs.200/-
1009 1389 1716 3242 3990 5139 5883
6209 7687 9690
5th Prize Rs.100/-
1211 3037 5588 5706 6115 6122 6331
9269 9613 9903
6th Prize Rs.50/-
0012 1517 3042 4659 6204 7418 8818
0030 1648 3051 4902 6222 7546 8886
0089 1732 3109 5097 6314 7585 8913
0091 1813 3293 5437 6376 7652 9393
0465 1837 3400 5565 6377 7703 9628
0640 1966 3467 5648 6390 8060 9634
0675 2115 3483 5725 6480 8121 9713
0766 2138 3572 5765 6601 8208 9715
0876 2187 3657 5822 6730 8300 9819
0947 2370 3891 5885 6942 8307 9986
1183 2485 4058 6097 6945 8310
1209 2720 4102 6107 6952 8326
1260 2754 4365 6150 7024 8417
1404 2794 4415 6159 7080 8501
1459 2938 4638 6202 7373 8513

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 118631
2nd Prize Rs.7000/- 61938
3rd Prize Rs.3500/-
02516 05304 05980 26681 33428
39767 48252 48664 66843 99351
4th Prize Rs.200/-
0003 0377 2374 2671 3029 3848 4695
5210 6486 7131
5th Prize Rs.100/-
0112 0221 1133 1339 2378 3536 4616
5961 6980 8169
6th Prize Rs.50/-
0009 1330 3304 4484 5721 6777 8890
0030 1475 3346 4529 5734 6817 9035
0051 1570 3400 4595 5750 6891 9067
0099 1637 3408 4787 5778 7107 9082
0160 1662 3453 4924 5787 7232 9379
0251 2243 3475 5032 5828 7436 9383
0480 2307 3494 5121 5901 7454 9480
0603 2467 3644 5185 5998 7548 9584
0604 2514 3820 5221 6146 7858 9872
0689 2626 3915 5231 6208 7941 9948
0693 2832 4004 5243 6356 8007
0794 2926 4072 5328 6411 8165
0852 3026 4140 5427 6436 8457
0928 3242 4148 5449 6466 8779
1146 3251 4454 5472 6702 8816

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 252483
2nd Prize Rs.7000/- 54026
3rd Prize Rs.3500/-
12203 14133 17655 32411 35172
38414 58309 60891 61898 82615
4th Prize Rs.200/-
1133 2370 3928 4204 4280 4433 5210
6865 7090 9149
5th Prize Rs.100/-
0547 1960 2460 3691 5145 5585 5791
6150 6157 7910
6th Prize Rs.50/-
0176 1188 2851 4385 5795 7170 9144
0323 1351 2859 4415 5898 7397 9264
0344 1412 3014 4437 5903 7427 9487
0468 1444 3024 4492 5920 7524 9545
0489 1522 3168 4683 6152 7627 9562
0500 1603 3241 4703 6569 7683 9634
0553 1696 3604 4816 6574 7769 9637
0631 1699 3649 5002 6593 7997 9707
0751 1772 3738 5188 6698 8204 9747
0759 1846 3803 5273 6854 8568 9945
0884 2031 3880 5281 6871 8572
0888 2083 4107 5294 6891 8671
1025 2151 4175 5385 6971 8799
1030 2450 4341 5533 6978 8889
1039 2642 4376 5739 7073 8940

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 647953
2nd Prize Rs.7000/- 02161
3rd Prize Rs.3500/-
03717 05013 09861 28424 37744
43611 46772 47845 70169 88791
4th Prize Rs.200/-
0575 1770 2268 3260 3550 3809 5185
6034 7711 8707
5th Prize Rs.100/-
0036 0132 1259 3898 4129 4266 5736
8303 9658 9953
6th Prize Rs.50/-
0071 1689 2642 4294 6663 7960 9255
0116 1742 2700 4337 6733 8097 9274
0120 1847 2903 4441 6752 8098 9332
0140 1978 2948 4875 7117 8286 9393
0215 2056 3283 5217 7264 8351 9525
0225 2060 3424 5257 7268 8357 9629
0408 2088 3779 5348 7323 8443 9723
0613 2115 3819 5514 7375 8488 9882
0795 2128 3909 5709 7389 8617 9914
0797 2284 3933 5861 7412 8666 9962
1242 2354 4021 5995 7422 8752
1267 2374 4097 6239 7535 9008
1477 2433 4168 6381 7797 9068
1581 2531 4174 6408 7842 9122
1686 2599 4176 6657 7915 9187

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:29/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 745614
2nd Prize Rs.7000/- 35751
3rd Prize Rs.3500/-
02919 10436 33176 41781 42451
55996 57018 63831 82061 88398
4th Prize Rs.200/-
0736 1648 3066 3845 5218 6653 7695
9205 9317 9678
5th Prize Rs.100/-
0104 4523 4998 6642 7382 7391 8956
9311 9833 9963
6th Prize Rs.50/-
0239 1390 2412 4191 5746 7143 8707
0316 1447 2444 4212 5829 7153 8780
0352 1460 2632 4271 6003 7225 8872
0390 1476 2737 4355 6021 7418 8988
0497 1523 2774 4398 6165 7442 9264
0499 1810 3041 4414 6319 7641 9307
0526 1811 3260 4415 6422 7662 9394
0628 1821 3397 4553 6514 7717 9726
0702 1855 3507 4585 6663 8077 9857
0706 1864 3586 4714 6709 8195 9968
0722 1904 3681 4854 6719 8252
0776 2168 3755 5184 6744 8406
1080 2301 3770 5636 6844 8505
1191 2343 3978 5674 6882 8526
1283 2397 4187 5700 6978 8584

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 442527
2nd Prize Rs.7000/- 53114
3rd Prize Rs.3500/-
06765 16640 29133 51757 64018
69047 77380 82822 83098 96953
4th Prize Rs.200/-
0069 1911 2203 2273 2523 4776 5012
6737 8601 9761
5th Prize Rs.100/-
0028 2199 2703 2906 3395 4266 5163
6654 7720 9320
6th Prize Rs.50/-
0027 1878 3655 4742 6500 7896 9036
0198 1909 3656 4762 6577 7903 9077
0252 2044 3660 4830 6580 8049 9264
0419 2091 3676 5122 6642 8114 9309
0515 2105 3747 5316 6815 8135 9469
0784 2289 3906 5321 6820 8171 9551
0901 2494 3943 5362 6833 8190 9694
0971 2564 3988 5389 7048 8226 9884
1044 2630 4078 5390 7208 8432 9946
1058 2664 4227 5466 7211 8531 9991
1121 3055 4322 5891 7273 8611
1175 3081 4352 6018 7527 8615
1682 3354 4411 6205 7544 8812
1754 3611 4442 6313 7580 8898
1798 3651 4552 6419 7700 8936

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:29/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 859804
2nd Prize Rs.7000/- 83203
3rd Prize Rs.3500/-
15109 26371 37413 48438 59535
61826 72615 83923 94516 95737
4th Prize Rs.200/-
0474 0676 1923 4993 5342 5782 6381
6659 9075 9762
5th Prize Rs.100/-
1337 1371 1717 3321 4882 6309 7241
7661 8278 9568
6th Prize Rs.50/-
0127 1571 2764 4070 5955 7468 8953
0235 1654 2815 4242 6100 7670 9074
0254 1727 2821 4485 6254 7737 9108
0349 1786 3068 4712 6351 7875 9159
0525 1847 3090 4744 6409 7978 9387
0553 1866 3091 4946 6443 8054 9596
0557 2056 3250 4957 6802 8183 9601
0563 2096 3267 4958 7015 8190 9778
0638 2180 3420 5141 7038 8216 9802
0703 2195 3505 5169 7111 8334 9857
0950 2230 3761 5280 7142 8543
1053 2606 3810 5359 7233 8551
1253 2691 3856 5436 7319 8553
1404 2693 3911 5574 7320 8742
1461 2710 4069 5848 7376 8923

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 836906
2nd Prize Rs.7000/- 58242
3rd Prize Rs.3500/-
14565 25538 36155 47363 58762
69804 71636 82322 82948 93888
4th Prize Rs.200/-
0819 1402 1469 2242 2818 4426 5912
7869 8818 9778
5th Prize Rs.100/-
0646 0738 1218 2020 2126 2598 3257
3938 5003 9991
6th Prize Rs.50/-
0058 2100 3441 4791 6161 8162 9414
0189 2388 3480 4825 6280 8168 9446
0266 2482 3481 4972 6412 8461 9455
0312 2561 3596 5124 6453 8522 9476
0317 2620 3692 5135 6584 8551 9506
0732 2701 3830 5260 6997 8673 9538
0935 2759 3891 5406 7068 8917 9571
1203 3050 4057 5422 7100 8941 9612
1479 3092 4081 5477 7223 9004 9850
1617 3133 4369 5479 7273 9015 9909
1827 3146 4438 5919 7291 9153
1829 3166 4488 5938 7421 9215
1842 3299 4529 6022 7778 9238
1884 3380 4626 6026 7850 9373
2052 3437 4731 6114 7856 9409

# విదేశీ పర్యాటక కేంద్రాలపై అధ్యయనం

## దక్షిణకొరియా, సింగపూర్ పర్యటనకు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ దక్షిణ కొరియా రాజధాని సియోల్, సింగపూర్‌లలో ఉన్న పర్యాటక కేంద్రాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర మంత్రులు వి శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌లు విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మహబూబ్‌నగర్, కరీం నగర్ జిల్లాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన కేబుల్ బ్రిడ్జి రోప్‌వే, ట్యాంక్‌బండ్ అభివృద్ధి, సుందరీకరణతోపాటు మ్యూజికల్ ఫౌంటేన్, లేజర్ షో, జెయింట్ వీల్, వేవ్‌పూల్, వాటర్ రైడ్స్, వాటర్ గేమ్స్‌లను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడంపై అధ్యయనం చేయడానికి దక్షిణ కొరియాలోని సియోల్ నగరం, సింగపూర్‌లలో అధునాతన పరిజ్ఞానతంతో రూపొందించిన పర్యాటక ప్రదేశాలను సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అధ్యయనంచేసి రాష్ట్రంలో అమలు చేయడానికి ఉన్నతస్థాయి బృందం గురువారం సాయంత్రం నుంచి జూలై 7వ తేదీ వరకు విదేశీ పర్యటన చేయపట్టనుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 47

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,144కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,690 మంది కోలుకోగా 1549 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,905కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,804కి చేరగా, 80,21,159 మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,977కి చేరింది. అందులో 68,33,976మంది కోలుకున్నారు. 71,941మంది మరణించారు.

# ముగింపు దశకు పత్తి కొనుగోళ్లు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి కొనుగోళ్లు ముగింపు దశకు చేరింది. దీంతో వాటి ధరలు ఒక్కసారిగా ధర పెరిగింది. క్వింటాలుకు 7,800 రూపాయల వరకూ కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాల్లో 8,300 రూపాయల ధర పలుకుతోంది. అయితే ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు తమ పంటను విక్రయించారు. కానీ పెద్ద ఎత్తున నిల్వ చేసిన పెద్ద రైతులు మాత్రం పత్తిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్ తదితర జిల్లాల నుండి పత్తిని ఇతర రాష్ట్రాలకు తలిస్తున్నారు. క్వింటాలుకు 500 నుండి 800 రూపాయల వరకూ లాభం వస్తుండటంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వీటిపై దృష్టిసారించారు. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లో జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడి నుండి [illegible] దీంతో ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు తెలంగాణకు వచ్చి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పత్తి నాణ్యతగా ఉండటం మరో కారణం. క్వింటాలు పత్తి జిన్నింగ్ చేస్తే తరుగు పోను 33 కిలోల దూది, 66 కిలోల గింజలు వస్తున్నాయి. దీంతో వీటికి మంచి డిమాండ్ ఏర్పడింది.

# ఆత్మ బలిదానాలు విద్యార్థులవి.. రాజభోగాలు కెసిఆర్ కుటుంబానివి

**రైతులను మోసగించిన కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి**

**మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**వనపర్తి, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం రాజభోగాన్ని అనుభవిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహజన సంపర్క్ అభియాన్ సభను గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ బహిరంగ సభకు హాజరైన బండి సంజయ్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలను తన మాటల గారడితో మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ,ఉచిత ఎరువులు, గిరిజనుల, వాల్మీకుల రిజర్వేషన్లు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిపోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోయినా కేసీఆర్ కుటుంబంలో ఆయన కూతురు, కొడుకు, అల్లుడు ఉద్యోగాలు వచ్చాయని తెలంగాణ కోసం సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుని తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరులో నిర్వహించిన బహిరంగ సభను చూస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి వెన్నులో వణుకు పుడుతుందని, కేసీఆర్ సర్వేలో బీజేపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఖా యంగా తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంత కుమా ర్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మాదిరెడ్డి జలేందర్‌రెడ్డి, రతంగ్ పాండురెడ్డి, బి. కృష్ణ, నాగురావ్ నామాజీ, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల మణెమ్మ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సిద్దిపేటలో మహాజన్ సంపర్క్ అభియాన్

- ఇంటింటా ప్రచారంలో భాగంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ
- ప్రముఖులను కలిసిన కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల



ఇంటింటా బిజెపి కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న కేంద్రమంత్రి రూపాల

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో 9 యేండ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా పార్టీ అధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర పశు సంవర్ధశాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మోడీ 9 యేండ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు సిద్దిపేట పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం మంత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటించి పట్టణంలోని ప్రముఖ డాక్టర్ చాకుంట రామచంద్రరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనా ర్ధన్‌రెడ్డి, వ్యాపారి కూర పాండరి ఇండ్లకు అయన వెళ్లి కలిశారు. అనంతరం శివాజీ నగర్‌లో అయన పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, దేశం కోసం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలి ఏకదశి, బక్రిద్ పర్వదినం సందర్భంగా సిద్దిపేటలో పర్యటించి ప్రముఖులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కాగా శివాజీనగర్‌లో పలు సమస్యలను కాలనీవాసులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. అయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, బైరి శంకర్ ముదిరాజ్, కొత్తపల్లి వేణు, రాంచందర్‌గరవు, ఉపేందర్‌రావు, తోడుపునూరి వెంకటేశం, ఉడత మల్లేశం యాదవ్, అంబటిపల్లి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 40 యేళ్ల డిమాండ్

## ప్రధాని మోడీ స్పందించాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలనేది 40 ఏళ్ల డిమాండ్ అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని గత ప్రభుత్వాలు చెప్పాయని, ఏర్పాటు ప్రక్రియ ఆలస్యం కావడంపై గతంలో ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. గతంలో కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీలు వేరే రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. జూలై 8న ప్రధాని మోడీ కాజీపేట పర్యటనలో కోచ్ ఫ్యాక్టరీపై స్పందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో రైల్వే శాఖ మంత్రి ఏ ప్రాంత వాసి అయితే... ఆ రాష్ట్రానికి కోచ్ ఫ్యాక్టరీలు కేటాయించారని ఆరోపించారు. రైల్వే శాఖ మంత్రిగా ఉన్న జాఫర్ షరీఫ్ బెంగుళూరుకు, మమత బెనర్జీ రైల్వే శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పశ్చిమబెంగాల్, లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్‌కుమార్ రైల్వే మంత్రిగా ఉండగా బీహార్‌కు, యుపిఎ ఛైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ ఉండగా రాయ్‌బరేలికి, పీయుష్ గోయల్ రైల్వే మంత్రిగా ఉండగా మహారాష్ట్ర లాతూర్‌కు, ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌లోని దాహోల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకున్నారని వినోద్‌కుమార్ తెలిపారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వాలని విభజన చట్టంలోనూ ఉంది. దాన్ని కాదని గతంలో వేరే రాష్ట్రంలో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు.



గతేడాది గుజరాత్‌లో ఎన్నికల సందర్భంగా కోచ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్రలో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో అక్కడ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. ఇప్పుడు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కాకుండా... పీరియాడికల్ ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యాగన్ల శుభ్రం, మరమ్మత్తు చేసే ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటుకు ప్రధాని రావడం ఆశ్చర్యంగా ఉంది' అని వినోద్ అన్నారు.

# రిసోర్స్ సెంటర్లలో డిఇఓ, ఐఇఆర్‌పిల భర్తీ

**జూలై 13లోపు నియామక ప్రక్రియ పూర్తి**

**మార్గదర్శకాలు, షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్**

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖ ఆఫీసుల(డీఈవో)తోపాటు, మండల రీసోర్స్ సెంటర్లలలో పలు పోస్టులను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులను పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశించారు. నియామకాలను కాంట్రాక్ట్ పద్ధతిలో చేపట్టాలని పేర్కొంటూ ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలతో షెడ్యూల్‌ను డైరక్టర్ జారీ చేశారు. డీఈవో ఆఫీసులు, ఎంఆర్‌సీల్లఓని డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇన్‌క్లూసీవ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్స్(ఐఈఆర్‌పీ), ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిస్టమ్ అనలిస్ట్, అసిస్టెంట్ ప్రొగ్రామర్స్‌ను భర్తీ చేయాలని పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి 4 సంవత్సరాల క్రితం 2019, డిసెంబర్ 23, 24 తేదిల్లో నిర్వహించిన ఆన్‌లైన్ టెస్ట్‌లో హాజరైన వారిలో మెరిట్ లిస్టు ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. నియామకాలకు సంబంధించి గతలో ప్రకటించిన వాటిలో ఒకటి, రెండు సవరణలు చేశారు.

జూన్ 30న జనరల్ మెరిట్ లిస్టును ప్రకటించాలి. జులై 1న ప్రొవిజనల్ లిస్టును రూపొందించాలి. జులై 3న ప్రొవిజనల్ లిస్టును ప్రకటించాలి. ప్రొవిజనల్ లిస్టుపై అభ్యంతరాలను జులై 4న స్వీకరించాలి. జులై 5న అభ్యంతరాలను పరిశీలించాలి. ప్రొవిజనల్ ఫైనల్ లిస్టును జులై 7న ప్రకటించాలి. ప్రొవిజనల్ లిస్టులో సెలెక్ట్ అయిన వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి జులై 10న ఆర్డర్స్‌ను జారీ చేయాలి. ఆర్డర్స్ పొందిన వారు జులై 13లోపు ఖాళీల్లో చేరేలా చూడాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. పూర్తిగా కాంట్రాక్ట్ పద్ధతిలోనే నియామకాలను చేపట్టనున్నారు. నియామకం అయిన వారు 2024, ఏప్రిల్ 24 వరకు కొనసాగుతారని కాంట్రాక్ట్‌లో స్పష్టం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షలో భాగంగా ఇస్తున్న నిధులలో కోత విధిస్తుండటంతో గత 4 ఏళ్ల క్రితం నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షకు సంబంధించిన వారితోనే భర్తీ ప్రక్రియను హడావుడిగా చేపట్టనున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేవలం కేంద్ర నిధుల కోసమే తప్ప.. అధికారులకు ఇష్టపూర్వకంగా నియామకాలను చేపట్టడం లేదని సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# రోడ్డుపక్కన అపస్మారకస్థితిలో శేజల్

## 'చంపేస్తారేమోనని భయంగా ఉందంటూ' లేఖలో వెల్లడి

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** అరిజిన్ డెయిరీ సీఈవో బోడపాటి శేజల్ మరో సారి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మగుడి సమీపంలో రోడ్డు పక్కన అపస్మారకస్థితిలో పడి ఉన్న ఆమెను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచార మందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆమెను ఆటోలో ఆస్పత్రికి తరలించారు. శేజల్ బ్యాగ్‌లో నిద్రమాత్రలు, లేఖను గుర్తించారు. గురువారం మధ్యా హ్నం ఒకటిన్నర సమయంలో ఆమెను పెద్దమ్మగుడి వద్ద ఎవరో డ్రాప్ చేశారని స్థానికులు చెబుతున్నారు. శేజల్ గత కొంతకాలంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఇటీవల ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్, హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు చేశారు. ఆతర్వాత తెలంగాణ భవన్ వద్ద ఆమె ఆత్మహత్యకు యత్నంచారు. ప్రస్తుతం శేజల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు భావిస్తున్నారు.



**సూసైడ్ నోట్‌లో శేజల్ ఏం చెప్పిందంటే..**

'ఢిల్లీలో నిరసన తెలుపుతున్నప్పుడు మంత్రి కెటిఆర్ కలిశారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కెటిఆర్‌తోపాటు పార్టీ పెద్దలు కూడా ఉన్నారు. దుర్గం చిన్నయ్యపై కచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. నన్ను హైదరాబాద్ వెళ్లిపోమని చెప్పారు. వారం రోజులకి సమస్య పరిష్కారం అవు తుందని చెప్పారు. కానీ మొన్న కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నన్ను నమ్మకద్రోహం చేసినట్లు అనిపించింది. నామీద లైంగికదాడి జరగలేదు అని చెప్పాడు. నన్ను చంపడానికి దుర్గం చిన్నయ్య ప్రయత్నిస్తున్నాడు. నన్ను ఎప్పుడు చంపుతారో తెలియదు. పెద్దమ్మతల్లి నన్ను కాపాడు' అని శేజల్ లేఖలో పేర్కొంది.

# ఎన్నికల బదలీలు సిద్ధం

**ఐఎఎస్‌లపైనే ప్రధాన దృష్టి**

**తుదిదశకు చేరిన కసరత్తు**

**వారంలోగా ఉత్తర్వులు విడుదల**

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగంలో బదిలీల కసరత్తు చివరి దశకు చేరింది. ప్రభుత్వ యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై రాష్ట్ర సర్కారు కసరత్తును ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారుల బదిలీలపై చర్యలు చేపట్టింది. కొన్ని జిల్లాల ఎస్పీలు కూడా ఈ ఎన్నికల బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలియవచ్చింది. వీరితో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలను నిర్వర్తించే పలువురిని మార్చనుంది. వీరితో పాటు కొన్ని చోట్ల ఇన్ చార్జీలు ఉన్న పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాల్లో పూర్తి స్థాయి అధికారులను కూడా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లతో సహా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వర్తించే వారిలో పెద్ద ఎత్తున బదిలీ కావచ్చని అంచనా వేస్తోంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారుల బదిలల జాబితా సిద్ధం కాగా, ప్రస్తుతం ప్రధానంగా ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. వచ్చే వారం లోగా ఈ బదిలీ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లోకేశ్‌కుమార్‌ను రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగాను, ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారిగాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.

వీరితో పాటు మున్సిపల్ శాఖ డైరక్టరుగా పనిచేస్తున్న సత్యన్నారాయణ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. వీరిని ఇప్పటికే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీకి (రేరా) ఛైర్మన్‌గా నియమించింది. పదవీ విరమణ వెంటనే సత్యన్నారాయణ రేరా బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ ముగ్గురు అధికారులను రిలీవ్ చేయడమే కాకుండా వారి స్థానాల్లో కొత్త వారిని నియమించడం ప్రభుత్వానికి అత్యవసరం. మరోవక్క ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించే అధికారులు మూడేళ్ళ ఒకే చోట పని చేయడం, స్థానిక ప్రాంతంలో పనిచేయడం, వివాదాస్పద అధికారులుగా ఉండకూడదు. జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాల రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉండటంతో అటువంటి వారిని బదిలీ చేయడం తప్పనిసరి కానుంది. వీరితో పాటు, పలువురు ఐఏఎస్ అధికారులు వెయిటింగ్‌లో ఉన్నారు. శైలజరామయ్యర్, నిఎల, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన, హైమావతి, ఎస్ శారద తదితరులకు పోస్టింగ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టేందుకు చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తి కావచ్చినట్లు తెలియవచ్చింది.

# అమెరికా టెక్నాలజీతో యుఎస్‌పైనే డ్రాగన్ బెలూన్ ప్రయోగం



**వాషింగ్టన్, జూన్ 29:** అమెరికాపై నిఘా కోసమే చైనా బెలూన్లను ప్రయోగిస్తోందని సిఐఎ అనుమానిస్తోంది. అమెరికాపై నిఘా ఉంచేందుకే డ్రాగన్ ఈ బెలూన్లను ప్రయోగించిందని సిఐఎ తేల్చిచంది. ఇందుకోసం అమెరికా సాంకేతిక పరిజ్ఞానాన్నే చైనా ఉపయోగించినట్లు బయట పడింది. ఈమేరకు అమెరికా పత్రికలు విశేష కథనాలు ప్రకటించాయి. చైనా గూఢచర్యం బెలూన్‌ను అమెరికా కూల్చివేసి శకలాలను సేకరిం చింది. వాటిపై ఆదేశ రక్షణశాఖ, నిఘా సంస్థలు దర్యాప్తు చేపట్టాయి. ఈ బెలూన్‌లో యుఎస్ గేర్‌తోపాటుప్రత్యేకమైన చైనీస్ సెన్సార్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సాంకేతికతతో అమెరికాలోని కీలకప్రదేశాల ఫోటోలు విడియోలు ఇతర సమాచారం సేకరించి బీజింగ్‌కు బదిలీచేయాలని ప్రయ త్నించిందని అమెరికా గూఢచారులు వైట్‌హౌస్‌కు నివేదికలిచ్చారు. ఈ బెలూ న్ వాతావరణ పరిశోధన కోసం ప్రయోగించిన బెలూన్ కాదని అమెరికాపై నిఘా ఉంచాలన్న లక్ష్యం తోనే పంపించారని దర్యా ప్తులో తేలింది. బెలూన్ అలాస్కా, కెనడాతోపాటు అమెరికాలోని కొన్ని రాష్ట్రా ల గగనతలాల మీదుగా ఎని మిదిరోజులు ప్రయాణించింది. ఆ సమయంలో ఎలాంటి డేటాను ఈ బెలూన్ చైనాకు బదలీ చేసినట్లు ఆధారాలు లభించలేదు. ఈ దర్యాప్తుపై అటు శ్వేతసౌధం కానీ, ఇటు ఫెడరల్‌బ్యూరో ఆఫ్ ఇన్వె స్టిగేషన్‌కానీ స్పందించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనాకు చెందిన ఒక భారీ బెలూన్ అమెరికాలోని పలు ప్రాంతాల్లో కనిపించింది. అణు క్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కనిపించడంతో అమెరికా తీవ్రంగా పరిగణించింది. యుద్ధవిమానం ప్రయోగించి కూల్చివేసింది. ఈ ఘటన అప్పట్లో ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలను మరింతపెంచింది. ఈ పరిణామాలతో అగ్రరాజ్య విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ చైనా పర్యటన కూడా రద్దుచేసుకున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** రాష్ట్ర వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆదిలాబాద్‌లో బక్రీద్ పండుగను పురస్కరించుకుని.... ముస్లింలు భక్తి శ్రద్దల నడమ ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద చేరుకున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సంతోషాన్ని జనులందరికీ సమానంగా అందించినప్పుడే సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని ఈ పండుగ తెలుపుతుందని చెప్పారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ కొత్తగంజి సమీపంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట తదితర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# తమిళనాడు కేబినెట్ నుంచి బాలాజీ డిస్మిస్

## గవర్నర్ విచక్షణాధికారాలతో తొలగింపు



**చెన్నై, జూన్ 29:** మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టుచేసిన తమిళనాడు అబ్కారీ, విద్యుత్‌శాఖలమంత్రి సెంథిల్ బాలాజీని తమిళనాడు గవర్నర్ ఆర్ఎస్ రవి డిస్మిస్‌చేసారు. ఈమేరకు గురువారం గవర్నర్ కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మంత్రివర్గం నుంచి గవర్నర్ తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి సెంథిల్ బాలాజీని తొలగించారు. బాలాజీని మండలిలో కొనసాగిస్తే చట్టవిరుద్ధం అవుతుందని, సహేతుకమైన విచారణకు ఆటంకం కూడా కలుగుతుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. అలాగే రాజ్యాంగం ఉల్లంఘించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఒక రాష్ట్ర కేబినెట్‌మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు గవర్నర్‌కు లేవని తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ పేర్కొన్నారు. బాలాజీని డిస్మిస్‌చేయడంపై న్యాయపరంగా పోరాటంచేస్తామని తమిళనాడు సిఎం వెల్లడించారు. తమిళనాడు కేబినెట్‌లో మంత్రిగా బాలాజీ కొనసాగుతున్నా ఆయనకు ఎలాంటి శాఖలు కేటాయించలేదు. ఆయన శాఖలను ఇద్దరు సీనియర్‌మంత్రులకు కేటాయించారు.

# ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించిన మేడ్చల్ జోన్ డిసిపి

## భద్రత విషయంపై చర్చించిన సందీప్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని గురువారం రెండవ రోజున మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ సందర్శించారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ భద్రత విషయంపై ఆయన ఆరా తీసినట్లు సమాచారం. అయితే ఇటీవలనే ఈటల రాజేందర్ సతీమణి జమున ఈటల రాజేందర్‌కు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈటల రాజేందర్‌కు భద్రత పెంచె విషయంపై మంత్రి కెటిఆర్ డిజిపి అంజన్‌కుమార్‌కు ఫోన్ చేసి మాట్లాడటం, డిజిపి ఆదేశాల మేరకు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ విషయం, భద్రత పెంపు విషయంపై చర్చించినట్లు తెలిసింది. ఈటల నివాసం వద్ద సెక్యూరిటీ గదిని ల్యాబ్‌లను పరిశీలించినట్లు తెలిసింది. అయితే బుధవారం ఈటల రాజేందర్ సతీమణి జమునతో భద్రత విషయంపై చర్చించటం జరిగింది. ఈటల రాజేందర్ మాత్రం అందుబాటులో లేక పోవటంతో గురువారం రెండవ రోజున డిసిపి సందీప్ సందర్శించి భద్రత విషయంపై ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడ ఈటల రాజేందర్‌కు భద్రత పెంచటానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. డిసిపి సందీప్ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌కు ఈటల రాజేందర్ భద్రత పెంపు విషయంపై ఓ నివేధిక ఇచ్చిన తరువాత భద్రత పెంపు విషయం ఓ కొలిక్కి రానున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాత్రం తన భద్రత సరే కాని హుజూరాబాద్ నియోజకవర్గంలో బిజెపి నాయకుల, కార్యకర్తలపై వేధింపులు కొనసాగుతున్నట్లు వాటిని ప్రభుత్వం అరికట్టాలని, మా ప్రాంత నాయకులకు, కార్యకర్తలకు కూడ భద్రత అవసరం అని ఆయనకు తెలిపినట్లు పార్టీ నాయకుల నుంచి విశ్వసనీయ సమాచారం.

వార్త


అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

-జార్జి ఆర్వెల్

# యువజన సంక్షోభం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహల్లో నీరసించిపోతున్నారనే విషయం పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు తెలియందికాదు. కానీ ఆ వైపు అడుగులు పడడంలేదు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర ఎంతోకీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపైనే ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, గొప్ప మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పెద్దలు పదేపదే సెలవిస్తూనే ఉంటారు. కాగితాలపై కళాల విన్యాసంతో సిద్ధించేవి కావని,పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా యువజనులెందరో కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని వెల్లడిస్తూనే ఉంటారు. ఇందుకోసం జాతీయస్థాయిలో కానీ, ఆయా రాష్ట్రాలు కానీ అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. కానీ కాన్ఫరెన్స్‌లకే పరిమితమవుతున్న ఆలోచనలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులెందరో హోంగార్డు, పోలీసు కానిస్టేబుల్ లాంటిఉద్యోగాలకు క్యూ కడుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుకు సిద్ధమవుతున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దళారుల చేతుల్లో మోసపోయిన వారు కోకొల్లలుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే తమ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. దేశంలో ఎక్కడ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు పడినా లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. గతంలో వేలల్లో ఉండే ఈ ఫీజులు ఇప్పుడు లక్షల్లోకి చేరుకున్నాయి. నిరుద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమైనా లేక రద్దయి మళ్లీ పెడుతున్నా కొన్ని కోచింగ్ సెంటర్లకు లక్ష్మీప్రసన్నంగా మారిపోయింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి పేపర్లు లీక్‌కావడం దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ఆ సంస్థలో పనిచేసే కొందరు ఉద్యోగులే ప్రశ్నపత్రాలు తస్కరించి అమ్ముకున్న విషయం వెలుగు చూసింది. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినా శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిరుద్యోగం అనేది ప్రభుత్వ ఉద్యోగాలతో మాసిపోయే అవకాశం లేదు. పరిష్కారం కూడా కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం సమంజసం కూడా కాదు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు,యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజన శక్తియుక్తులే దేశానికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీ యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకుసైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక, నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. యువతీయువకుల్లో ఆత్మ విశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. దేశవ్యాప్తంగా యువతీయువకుల కోసం సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యానికి చేరవయ్యే అవకాశాలున్నాయి.

కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.



విలియం కూపర్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

కొందరు మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు. నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం,నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్మేస్తుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పిల్లలను బడిబాట పట్టించాలి

పిల్లలను పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలోలక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నా గిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితి లేదు. అలాఉన్నవాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరం చేయడం దారుణం. ప్రస్తుతవిద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం. ఇది పేదవిద్యార్థినీ విద్యార్థుల పాలిట శాపంగా మారనున్నది. మొత్తంగా చూస్తే దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎవరు గెలిచినా ప్రజాపాలన చేయాలి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ గెలుస్తుందో చెప్పలేం. ఏ రాజకీయపార్టీ గెలిచినా అభ్యంతరం లేదు. కాని గెలిచిన తరువాత రాజకీయాలు మాని ప్రజాసేవ చేయడం నేర్చుకోవాలి. ప్రతిపక్షాలు పాలక పక్షాలకు సహకరించాలి. ప్రజాబలం ఎవరివైపు ఉంటే ఆ పార్టీ గెలువవచ్చు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### అణు యుద్ధం వద్దు

ఐక్యరాజ్యసమితిలో సూపర్ పవర్ దేశాలైన ఐదు దేశాలు అణు ఆయుధాలు కలిగిఉండొచ్చు అనిఎన్‌పిటి, సిటిబిటి, ఒప్పందాల ద్వారా తెలుస్తోంది. ఈనిర్ణయం ఎంత ప్రమాదకరమో ఇప్పుడే తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన ఒక సంవత్సరం దాటిపోయినా యుద్ధం ఓ కొలిక్కి రాకపోవడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమవద్ద అనేక అణ్వాయుధాలు ఉన్నాయని అణు యుద్ధానికి సైతం వెనుకాడబోమని పేర్కొనడం ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికే కొన్ని అణ్వాయుధాలను బెలారస్‌కి తరలించారు. తాజాగా వాగ్నర్ గ్రూప్ రష్యాలో తిరుగుబాటులాంటి సాహసాన్నే చేసింది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో పుతిన్ విచక్షణ కోల్పోయి ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని అణ్వాయుధాలని ప్రయోగిస్తే ప్రపంచ మొత్తం తీవ్రమైన నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధాల అనుభవాలను చవిచూసిన ఈప్రపంచం మూడో ప్రపంచయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు.

-సాకే మాధవ, సిద్దన్నగారిపల్లి, సత్యసాయిజిల్లా

### రైలుభద్రతపై దృష్టిసారించాలి

రైలుభద్రతపై ప్రభుత్వం తగినశ్రద్ధ చూపడం లేదని రైల్వేఉద్యోగులసంఘాలు నిరసనలకు దిగుతున్నాయి. ఇటీవల కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదం తర్వాత ప్రమాదానికి కారణాలను విశ్లేషించకుండా తూతూ మంత్రం చందాన దర్యాప్తు జరపడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండబోదు. రైల్వేశాఖ భద్రతకోసం ప్రయాణీకులనుండి ప్రత్యేక సెస్ వసూలుచేస్తున్నా భద్రత మెరుగుపరచడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైల్వేభద్రతను మెరుగుపరచడానికి రానున్న కొన్నేళ్లలో ఒక లక్షల కోట్లు ఖర్చు చేయాలి. రెండు రైళ్లఢీ కొనడాన్ని నివారించడానికి రైళ్లలో 'కవాచ్' అనే యాంటీ కొలిషన్ పద్ధతినిఏర్పాటుచేసినట్లు రైల్వేమంత్రిత్వశాఖప్రచారం చేస్తోంది. దేశంలోని 97శాతం రైళ్లలో ఇది ఇంకా అమలు చేయలేదు.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

### స్పీడు బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి

రాష్ట్రంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో విద్యాలయాలు, దేవాలయాలు, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు వివిధ ప్రదేశాలలో నిర్మించే స్పీడ్‌బ్రేకర్లు చాలాఎత్తుగా ఒక కట్టలాగా నిర్మించడం వలన వాహనాలకు తగలడం ద్వారా వాహనాలు మరమ్మతులకు డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక రవాణా శాఖ స్థానిక సంస్థలుస్పీడ్‌బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి. వాహనాల యజమానులకు ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# తృణధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

**భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు.**

**డా.ఎం. సురేష్‌బాబు**

ఆకలేస్తే అన్నం తినడం లేదా ఫాస్ట్‌ఫుడ్ తినడం, దాహమేస్తే కూల్‌డ్రింక్ తాగడం అలవాటు చేసుకున్న ప్రజలకు ఏమి తింటున్నాం, ఏమి తాగుతున్నామన్న సోయి లేకుండాపోయింది. అన్నం ఆరోగ్యానికి మేలు చేస్తుందా అంటే అదీ లేదు. లేనిపోని సమస్యలు తప్ప.ఆరోగ్యసమస్యలు వస్తున్నా అన్నాన్నే తింటున్నాం.చిన్నప్పటి నుంచి అలవాటు అయింది కదా. మన తల్లిదండ్రులు మనకు అన్నం తినడమే నేర్పించారు. తృణధాన్యాలు తినడం నేర్పించలేదు. అందుకే అన్నం తప్పించి ఇంకో తిండి తెలియని బతుకులు మనవి. ఇప్పుడిప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? ఎప్పుడు తినాలి? ఎప్పుడు తినకూడదు అన్న విషయాన్ని తెలుసుకుంటున్నారు. డాక్టర్లు కూడా ఆరోగ్యంగా ఉండలాంటే తృణధాన్యాలను తినాలంటూ సూచిస్తున్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలను తిని బతికినవాళ్లే. మనమే అన్నం తిని బతుకుతున్నాం. అనారోగ్యానికి గురువుతున్నాం. మన తాతలు, ముత్తాతలు చిరుధాన్యాలను తిన్నారు కాబట్టే వందేళ్లు సంతోషంగా బతికారు. ఇప్పుడు అవి తినడం లేదు కాబట్టి ముప్పైఏళ్లకు బిపి, షుగర్, మధుమేహం, కేన్సర్ కొన్ని తెచ్చుకుంటున్నారు. జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు, సామలు, అరికెలు, ఊదలు, అవిసెలు వీటిని తృణధాన్యాలు అంటారు. వీటన్నింటిలో ఉండే పోషకాలు కాల్షియం, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, మనిషికి వచ్చే రకరకాల లైఫ్‌స్టైల్ రోగాలను రానివ్వవు. ప్రతిరోజు చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకుంటే రోగాలను దూరం చేసినవారవుతారు. ముఖ్యంగా గుండెజబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, రక్తస్రావం వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు తృణధాన్యాలు తింటే వాళ్లకు ఆ సమస్యలు తీరుతాయి. అందుకే ఇప్పుడు చిరుధాన్యాలకు మార్కెట్ మంచి గిరాకీ ఉంది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం. ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు. చిరుధాన్యాలు సులభంగా పెరగగలవు, వాతావరణాన్ని, కరవును తట్టుకోగలవు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం. సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్‌కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది.



గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. జాతీయ మట్టి సర్వే భూవినియోగ ప్రణాళిక సంస్థ వారు స్థానిక సాగు భూములు తీరుతెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్య వారు ప్రచురించిన నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లోని భూముల్లో సేంద్రియ కర్బనం అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగుయోగ్యం కాకుండాపోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే పంట భూములు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్యసూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులు మాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో స్వల్పకాలంలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటుకాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి,తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణ ప్రత్యామ్నయం లేక భూమి నిస్సారమైనా పర్వాలేదు బాగుపడతామనే మూర్ఖపు పట్టుదలలో రైతులు ఉన్నారు. భూమిపై ఆహార వైవిధ్యం అవశ్యకతను, పౌష్టికాహారలోపం గురించి నిరంతరం చెబుతున్న ఆహార శాస్త్రవేత్తల హెచ్చరికలను సలహాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. వ్యవసాయం ఏకపంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. తృణధాన్యాల సాగు వల్ల సాగుదారులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది.ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది.వ్యవసాయం ఏకపంటగా మారితే అది మన ఆరోగ్యం, మన భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం, ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

# ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

**జి. తిరుపతి రెడ్డి**

అందరికీ ఒకే రకమైన విద్య, నాణ్యమైన విద్య ప్రభుత్వరంగంలోనే కేజి నుండి పీజీ వరకు ఉచితంగా అందిస్తామంటే ఉద్యమకాలంలో ఎగిరి గంతేశారు. మన రాష్ట్రం మనకు వస్తే విద్య అందరికీ ఒకేరకంగా అందుతుందని ఆశపడ్డారు. కానీ వచ్చాక చూస్తే ఆ మాటలన్నీ నీటి మూటలని నిరూపితమవుతున్నది. ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఒకే రకమైన విద్య అందించే బదులు కులాల వారీగా, మతాల వారీగా, గురుకులాలను ఏర్పాటు చేసి ఇదే మేము అందించే విద్య అని చెప్తున్నారు. అప్పటికే నడుస్తున్న ప్రభుత్వ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నడిచే వేలాది పాఠశాలలను గాలికి వదిలేశారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోగా, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన పేదల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వేలాది టీచర్‌పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలలు ఇబ్బందులకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతి రాక నిరాశకుగురవుతున్నారు. రాష్ట్రంలో 33 డిపార్ట్‌మెంట్లకు శాఖల వారీగా రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు పొందని శాఖ ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే. ప్రస్తుతం హైకోర్టులో కేవలం బదలీలపై స్టే కొనసాగుతున్నది. ప్రభుత్వం అనుకుంటే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టించుకోకపోవడం వలన ఉపాధ్యాయులు ప్రమోషన్లు అందని ద్రాక్ష అయ్యాయి. చాలా మంది ఉపాధ్యాయులు నియామకమైన పోస్టుల్లోనే 20 నుండి 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసి అదే పోస్టులో రిటైర్డ్ కావడం బాధాకరం. ఇప్పటికే అర్హతలు ఉండి, ఖాళీ పోస్టులు ఉండి ప్రమోషన్ పొందకుండా వందలాది మంది టీచర్లు రిటైర్ అయ్యారు. వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు పాలన అందుబాటు కోసం 2016లో జిల్లాలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్లకు



ఉన్నతాధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం విద్యాశాఖను మాత్రం విస్మరించింది. నూతనంగా 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి వాటికి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను మంజూరు చేయలేదు. అంతా ఇంచార్జీలతోని నడిపిస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి ప్రొఫెసర్లను, డైట్ లెక్చరర్స్, అసిస్టెంట్ డైరెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. దీనితో పర్యవేక్షణ లోపం వలన విద్యాశాఖ సరైన పద్ధతిలో నడవడం లేదు. రాష్ట్రంలో సుమారు 528 మండల విద్యాధికారుల పోస్టులు ఉంటే 21 మంది మాత్రమే పనిచేస్తున్నారు. నాలుగువేలకుపైగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్లో 1900 ఖాళీలుగా ఉన్నాయి.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన 90శాతం ఎంఈఓ పోస్టులు,92శాతం లెక్చరర్ పోస్టులు,వందలాదిగా డిప్యూటీ డిఈవో పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతున్నది. 'ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని రోజులు నెలవారీగా ప్రమోషన్లు, కొన్ని సంవత్సరాలు, సంవత్సరం కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమోషన్స్ చేపట్టి ఉపాధ్యాయులకు మేలు చేసేవారు. నేడు రాష్ట్రంలో ప్రతిసంవత్సరం ప్రమోషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2015న ఒకసారి మాత్రమే ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందారు.ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్ల ప్రక్రియ జరగకపోవడంతో ఉపాధ్యాయవర్గం తీవ్ర నిరాశకు లోనవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో ఉన్న కేసుల్ని ఎత్తివేయించి వెంటనే ప్రమోషన్లు, బదలీలు చేపట్టాల్సిన అవశ్యకత ఉన్నది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి హైకోర్టులో ఉన్న కేసుపై సరైన నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పిస్తే విద్యారంగానికి మేలు జరుగుతుంది. అధికారులు ప్రమోషన్లను ఆర్థిక అంశంగా చూడకుండా విద్యాభివృద్ధిగా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రతి పాఠశాలలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తే విద్యావ్యవస్థ పటిష్టమవుతుంది.ఈ అంశాన్ని అధికారులు గ్రహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఐక్య డిమాండ్‌తో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. గతంలో మంజూరు అయిన పండిట్ పోస్టులను, పదివేలకుపైగా హెచ్‌ఎం పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులను పాఠశాలలకు కేటాయించి ప్రమోషన్ల ద్వారా భర్తీచేయాలి. ప్రమోషన్లు ఇవ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్సీలపై ఉంది. ●

# మూడో ఆర్థికశక్తిని ఓడించడం మావోలకు సాధ్యమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ కదలికల దిశగా కాలుకదిపితే ఎంతో కొంత ఫలితం కనిపిస్తుంది. అలాగాక సుడిగాలికి ఎదురెళతాం, కెరటాలకు బలమైన అలలకు అడ్డు నిలుస్తాం అంటే విషాదం మిగులుతుంది. ప్రజాస్వామ్య యుగంలో వ్యక్తిగతంగా ఎలాంటి విషాదాలను ఆహ్వానించినా అది వారి ఇష్టం. కాని సామూహికంగా పార్టీ పేర ప్రజల్ని అలా విషాదంవైపు పునః నడిపించడం క్షమించరాని నేరం. భారతదేశ మావోయిస్టులు దీనికి పాల్పడుతున్నారు. పైగా తాము ప్రజల పక్షాన పనిచేసే వారమని చెబుతున్నారు. ఇది పూర్తిగా విడ్డూరం, నయవంచనగాక ఏమవుతుంది? తాజాగా జూన్ 28న ఛత్తీస్‌గఢ్, సుక్మాజిల్లా తాడిమెట్ల గ్రామ ఉపసర్పంచ్ మాడ్విగంగను మరొరిని హతమార్చారు. అంతకు పదిరోజుల ముందు ఆమెను మరికొందరిని మావోయిస్టులు కిడ్నాప్ చేసి తమ చేరలో బంధించి పోలీసులకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారంటూ చితకబాదారు. చిత్రహింసకు గురిచేశారు. చివరికి కాల్చి చంపారు. ఇలా చేయడం ఇది తొలిసారి కాదు. బహుశ చివరిసారి కూడా కాకపోవచ్చు. మరలాంటప్పుడు మావోయిస్టు పార్టీ ప్రజల పార్టీ అని ఎలా చెప్పుకుంటారు? ఇది కోటి రూకల ప్రశ్న! ఆదివాసీల హక్కులు, మానవ హక్కులు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం ప్రజల సాధికారత గూర్చి గొప్పగా గట్టిగా మాట్లాడే మావోయిస్టులు ఆచరణ అంతా కంగాళీగా కనిపిస్తోంది.ఇన్ని దారుణాలు, దాష్టీకం ప్రజల రక్తం కాల్వలై పారడం ఎలా సమర్థనీయమవుతుంది? అదే రోజు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ములుగు జిల్లా మంగపేట మండలం, కోమటిపల్లిలో ఐదుగురు మావోయిస్టులు మిలీషియా ముఠా సభ్యలను పోలీసులు అరెస్టు చేశారు. వీరివద్ద పెద్ద మొత్తంలో ఎలక్ట్రిక్ వైరు బిండళ్లు, బ్యాటరీలు, పేలుడుకు ఉపకరించే ఉపకరణాలతో పాటు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మావోల మార్గదర్శనంలో మాటువేసి, పోలీసు గాలింపు బృందాలను హతమార్చేందుకు వీరు కుట్రపన్నారని విచారణలో వెల్లడైనట్టు తెలుస్తోంది. ఓవైపు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థ నుంచి మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుండగా, సంపద సృష్టి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూ, ప్రపంచంలో ఏదేశం సాధించని వృద్ధిరేటును సాధిస్తూ అత్యంత ప్రభావశీల దేశంగా ప్రకాశిస్తున్న వేళ ఇలాంటి సాయుధ చర్యలకు అంతర్యుద్ధ ఆలోచనలకు మాన్యత ఉంటుందా? దశాబ్దం క్రితం ప్రపంచంలో పదవ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ వర్తమానంలో మూడవ శక్తివంతమైన దేశంగా ఎదగడమంటే దేశ ప్రజలు ఎదుగుతున్నారనే కదా అర్థం? ఈ వృద్ధికి ప్రగతికి పెడర్థాలు తీసి



ప్రజలు దగాకు గురవుతున్నారని తమకు అనుకూల సిద్ధాంతాలు వల్లె వేస్తే ఏమిటి ప్రయోజనం? ప్రజాస్వామ్యయుగం లక్షణాన్ని గమనించకుండా, వర్తమాన సాంకేతిక పరిజ్ఞానం, సంపద సృష్టి, ప్రక్రియ మారిందన్న మాటను లక్ష్యపెట్టకుండా కమ్యూనిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పుతాం, అందుకే తమ సాయుధ పోరాటమని పేర్కొనడం పసలేని వాదం. దాంతో అజేయమైన ఈ ఆర్థిక శక్తిని ఓడించడం మావోయిస్టులకు సాధ్యమా? ఏ సిద్ధాంతమైనా ప్రజలు కేంద్రకంగా ఉంటేనే పరిఢవిల్లుతుంది. అలాగాక దాదాపు రెండువందల ఏళ్ల క్రితపు మార్క్స్ సిద్ధాంతాలకు ప్రాదిప్రతిష్ట చేస్తామని సాయుధ పోరాటానికి పూనుకుంటే అందులో ఏమైన దార్శనికత, ఆధునికత కనిపిస్తోందా? శూన్యం. మరలాంటప్పుడు ఇన్ని దశాబ్దాలుగా దండకారణ్యంలో, దానిచుట్టూ మారణకాండ సృష్టించడంలో వివేకం కనిపిస్తోందా?అవివేకం తప్ప! కమ్యూనిస్టు దేశం చైనా స్వభావమేమిటో ప్రపంచమంతా గమనిస్తోంది. చిన్న చిన్న దేశాలకు అప్పులిచ్చి కాబూలీవాలాలా వ్యవహరిస్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. విస్తరణ కాదు, సామ్రాజ్యవాదం పోకడలతో ప్రపంచాన్ని ఓ పట్టు పట్టేందుకు సిద్ధమవుతుంది. ఈ స్వభావాన్ని సిద్ధాంతాన్ని ఆదేశ నాయకుడు మావోను, ఆయన నుడివిన సూక్తులను వల్లిస్తూ వాటిని ఆదర్శంగా భావించడం, భారత మావోయిస్టుల దౌర్భాగ్యం తప్ప మరొకటి ఎలా అవుతుంది? తొలి పారిశ్రామిక విప్లవ కాలం నాటి సిద్ధాంతాలనే ఇంకా పట్టుకుని వేలాడితే ఒరిగేది ఏమిటి? వెనుకబాటుతనం తప్ప! మరి ప్రజలెవరూ వెనుకబాటుతనాన్ని కోరుకోవడం లేదు. ఆశించడమూ లేదు. మరి మావోయిస్టులు చర్యలు, చేష్టలు, మాటలు ఎలా ప్రాసంగికమవుతాయి. గత ఆరు దశాబ్దాలుగా శిలాజ రూపంలో అదే సాయుధ మార్గాన్ని నమ్ముకుని మందుతుపాకులు, మరతుపాకులు పేలిస్తే మిగిలింది సమాధులు, బూడిద కుప్పలు, కళేబరాలు మాత్రమే. ఇది కాదుకదా రాజకీయ పార్టీ లక్ష్యం. ఇది కాదు కదా ప్రజల మేలుకోరే మేధావుల ఆకాంక్ష. మరి జరుగుతున్నదేమిటి? ఇంకెప్పుడు ఆత్మవిమర్శకు, ఆత్మపరిశీలనకు పెద్దపీటవేసి ప్రజల నిజమైన సాధికారత, జ్ఞాన ఉన్నతీకరణకు పాటుపడతారు? ప్రపంచం 5జి, 6జి టెక్నాలజీ సెమీకండక్టర్లు, స్మార్ట్‌ఫోన్, చాట్ జిపిటి మాధ్యమంలో మాట్లాడుతూ ఉంటే ఈ సాంకేతిక విజ్ఞాన విప్లవ వెల్లువకు ఎదురు నిలిచి ఎర్రజెండా భుజంపై మోస్తూ దండకారణ్యం కీకారణ్యాలు దాటి ఢిల్లీ ఎర్రకోటపై అరుణపతాకం ఎగురవేస్తాం అని పదేపదే చెప్పడమంటే అది తుపాకి రాముని మాటల్ని తలపిస్తుందే తప్ప మరొకటి కాదు. మొత్తం మానవ జీవన విధానం విప్లవీకరించబడింది. సాంకేతికత ఆరవ ప్రాణంగా ఆక్సిజన్‌గా మారినవేళ సంపద సృష్టి విధి విధానాలు సంపూర్ణంగా మారిన తరుణంలో సెమీకండక్టర్లు ఇరుసుగా ప్రపంచం పరిభ్రమిస్తున్న సమయంలో శ్రమ సిద్ధాంతం అదనపు విలువ అన్న మాటల మాటున మావోయిస్టులు చెబుతున్న ఏ ఒక్క అభిప్రాయానికి ఆలోచనకు ప్రాసంగికత కనిపించడం లేదు. ఆ ఉక్రోషంతో, అపజయాలు, మాటచెల్లుబాటుగాని ఆక్రోషంతో దేశాన్ని పీనుగుల పెంటగా మార్చడం భావ్యంకాదు. ఈదేశం ప్రజలది, కొత్త తరానిది. 'మిలినియల్స్'గా పిలుస్తున్న వర్తమాన యువతది. వారు ఎటువైపు నడక సాగిస్తున్నారో, ఏ విద్యను అభ్యసిస్తున్నారో, వేటిని ఆవిష్కరిస్తున్నారో చూస్తూ వింటూ కూడా ఇలా 'తుపాకి గొట్టం' ద్వారానే రాజ్యాధికారం అని నినదించడం నిష్ప్రయోజనం, నిష్ఫలం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో రెండుదేశాల రాయబారులు భేటీ



న్యూఢిల్లీ,జూన్ 29: భారత్‌తో తమ రెండుదేశాల సంబంధాలను పటిష్టంచేసుకునే అంశాలపై రెండు అగ్రరాజ్యాలకు చెందిన రాయబారులు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను ఆయన నివాసంలో కలిసి చర్చించారు. జర్మనీ హైకమిషనర్ ఫిలిప్ ఆకర్‌మ్యాన్, ఆస్ట్రేలియా హైకమిషనర్ బ్యారీ ఓ ఫ్యారెల్‌లు ఇరువురు మల్లి ఖార్జున్‌ను ఆయన నివాసంలోనే కలిసి చర్చలు జరి పారు. జర్మనీ దేశంలో దౌత్య పరమైన బంధం పటిష్టం చేసుకున్న దేశా ల్లో భారత్ మొట్టమొదటి దేశం అని ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచ దేశాల తీరుతో చూసినా, ద్వైపాక్షిక హోదాతో చూసినా జర్మనీ భారత్‌కు అత్యంత కీలకమైన స్నేహ పూర్వకదేశమని పేర్కొ న్నారు. అత్యం త నమ్మకమైన, పర స్పరం గౌరవించుకునే దిశగా రెండుదేశాలు కృషిచేస్తున్నాయని తెలిపారు. అలాగే భారత్ ఆస్ట్రేలియాలకు అనేక అంశాల్లో భావసారూప్యత ఉందని, విభిన్నరంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పరసహకారం ఎంతో ఉందని అన్నారు. మా వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలను మరింత ఉన్నతస్థాయికి చేర్చిందని అన్నారు. రెండుదేశాలమధ్య బంధం మరింత బలపడేందుకు ఉన్న మార్గాలపై ఆస్ట్రేలియా హైకమిషనర్‌తో చర్చించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్లడించారు.

# టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు!



న్యూయార్క్, జూన్ 29: అట్లాంటిక్ మహాసముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శకలాల వద్దకు బయల్దేరిన టైటాన్ అనే మినీ జలాంతర్గామి సాహసయాత్ర విషాదాంతమైన విషయం విదితమే. ఇప్పుడు ఆ మినీ జలాంతర్గామి శకలాలు తీరానికి చేరాయి. ఈ క్రమంలో మాన అవశేషాలుగా అను మానిస్తున్న భాగాలను నిపుణులు సేకరించారు. ఈ అవశేషాలను అమెరికాకు చెందిన వైద్య నిపుణులు విశ్లేషించనున్నారని యుఎస్ కోస్ట్ గార్డ్ వెల్లడించింది. ఇటీవల టైటానిక్ శకలాలను వీక్షించేందుకు వెళ్లి టైటాన్ జలాంతర్గామిలో ఈ యాత్ర నిర్వహాకుడైన ఓషన్ గేట్ సిఇఒ స్టాక్టన్ రష్, పాకిస్థానీ బిలియనీర్ షాజాదా దావూద్‌తో పాటు ఆయన కుమారుడు సులేమాన్, యుఎఇలో ఉంటున్న బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ మాజీ నౌకాదళ అధికారి పాల్ హెన్రీ ఉన్నారు. ఇక ఈ మినీ జలాంతర్గామి అదృశ్యమైన కొద్ది గంటలకే విచ్ఛిన్నమైందనే అంచనాలు వెలువడ్డాయి. ఈ ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలను గుర్తించడానికి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు గణనీయమైన కృషి అవసరమని ఈ విషాదంపై దర్యాప్తు జరుపుతోన్న కెప్టెన్ జేసన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, కెనడాలోని న్యూ ఫౌండ్‌లాండ్ అండ్ లాబ్రడార్ ప్రావిన్స్‌లో సెయింట్ జాన్స్ ఓడరేవుకు బుధవారం టైటాన్ శకలలు చేరుకున్న విషయం విదితమే. ఈ ప్రమాదానికి కారణాలేంటో తెలుసుకునేందుకు జరుగుతున్న దర్యాప్తులో ఇది కీలక పరిణామమని నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సాహసయాత్రలో సులేమాన్ స్థానంలో అతడి తల్లి క్రిస్టిన్ దావూద్ వెళ్లాల్సి ఉంది. అయితే కుమారుడి ఆసక్తిని గమనించిన ఆమె వెనక్కి తగ్గారు. ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. ఆ యాత్రలో భాగం కావాలని నా కుమారుడు ఎంతో ఆసక్తి ప్రదర్శించాడు.



## దేశప్రజలకు మోడీ తొలి ఏకాదశి, బక్రీద్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,జూన్ 29: తొలి ఏకాదశి, ఈద్ ఉల్ అథా సందర్భంగాను ప్రధానిమోడీ భారత ప్రజలకు శుభాకాంక్షలు అందచేసారు. ఈదుల్ అథా సందర్భంగా అందరి కుటుంబాల్లో మతసామరస్యం మరింత పెంపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే సమాజంలో సర్వమానవ సమానత్వం నెలకొంటుందని ఆయన ఆకాంక్షించారు. భగవాన్ విఠల్ ఆశీస్సులతో దేశ ప్రజలందరూ శాంతి సామరస్య వాతావరణంలో పరస్పరం గౌరవించుకోగలరని మోడీ ఆకాంక్షించారు. గురువారం సంభవించిన ఆషాది ఏకాదశితో విష్ణుమూర్తి నాలుగునెలలపాటు విశ్రాంతిలోకి వెళతారని ప్రజలు విశ్వసిస్తారని, ఈ విశ్రాంతినే చాతుర్మాస్ అని చెపుతుంటారని ప్రజలకు ఈకాలం ఎంతో ప్రాధాన్యతమైనదని అన్నారు. తొలి ఏకాదశిరోజున ప్రజలు మరింత భక్తిప్రపత్తులతో కొనసాగాలని, వర్కారి సాంప్రదాయం ప్రకారం ప్రజలు పూజలు చేసి భగవాన్ విఠల్ ఆశీస్సులు అందుకోగలరని తెలిపారు.



## వంశపారంపర్య, ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెట్టిన బిజెపి

### బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

జైపూర్, జూన్ 29: ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికాలో ఇటీవల జరిపిన తన పర్యటనలో భాగంగా అంతరిక్షం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ఒప్పందాలపై సంతకాలు జరిగాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం అన్నారు. అయితే గతంలో ప్రధానమంత్రులు జరిపె విదేశీ పర్యటనలు ఉగ్రవాదంపై చర్చలు జరపడానికి మాత్రమే పరిమితమయ్యేవని ఆయన అన్నారు. రాజస్థానలోని భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక వంశపారంపర్య, ఓటుబ్యాంకు రాజకీయాలను రూపుమాపిందంటూ ప్రత్యర్థి పార్టీలను దుయ్యబట్టారు. అలాగే, దేశంలోని పార్టీలన్నీ కుటుంబ పార్టీలుగా తయారయ్యారని, కానీ బిజెపి పార్టీయే ఓ కుటుంబంగా ఉంటుందని, అలాగే వ్యవహారిస్తుందని జెపి నడ్డా అన్నారు. ఇంతకుముందు ప్రధానమంత్రులు అమెరికా పర్యటనలకు వెళ్లినప్పుడు ఆ పర్యటలను కేవలం ఉగ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలా అనే అంశంపైనే చర్చలు జరిపేందుకు ఉపయోగించుకునే వారని, కానీ ప్రధాని మోడీ ఇటీవల అమెరికా పర్యటలనకు వెళ్లినప్పుడు అంతరిక్షం, ఎఫ్‌డిఐ, సాంకేతిక మద్దతు వంటి ఒప్పందాలపై సంతకాలు చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం భారత్ గురించి మాట్లాడేటప్పుడు ఎవరూ కూడా పాకిస్థాన్ గురించి ప్రస్తావించరని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశాన్ని సురక్షితంగా ఉంచుకునే సామర్థ్యాన్ని మనం అందిపుచ్చుకున్నామని ఆయన అన్నారు. భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగించడానికి ముందు జెపి నడ్డా ఇక్కడ కొత్తగా నిర్మించిన బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కాగా, కార్యక్రమానికి రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరారాజె తదితర నేతలు హాజరయ్యారు. అలాగే రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ భరత్‌పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ యూనిఫామ్ సివిల్ కోడ్ అవసరమెంతమైనా ఉందన్నారు. అందరికే ఒకే చట్టం ఉండాలని అంటూ దీనిపై పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాలి ్స ఉందని ఆయన అన్నారు. ద్వంద్వ చట్టాలతో దేశం ఎలా పనిచేస్తుందని, ఎలా ముందుకెళుతుందని అంటూ ఏకరూప సివిల్ కోడ్ అవసరాన్ని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నొక్కి చెప్పారు.

యుసిసి అంశాన్ని ప్రతిపక్షా పార్టీలు సాకుగా తీసుకుని ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే కాకుండా ముస్లింలను రెచ్చగొడుతున్నాయని ఆయన ఆరోపించారు.

# రూ.4 కోట్ల బీమా కోసం స్నేహితుడినే చంపి తానే చనిపోయినట్లు నమ్మించిన యువకుడు

ఛండీగఢ్, జూన్ 29: మానవ జీవితాల్లో ప్రధానంగా మారిన డబ్బు మనుషులను కిరాతకంగా మార్చుతోందని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. వ్యాపారంలో నష్టపోయిన ఓ వ్యక్తి తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును కొట్టేసేందుకు ప్లాన్ చేశాడు. స్నేహితుడిని దారుణంగా చంపేసి ఆపై తానే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేశాడు. పంజాబ్‌లో జరిగిందీ ఘటన. హాతుడు సుఖ్‌జీత్ సింగ్ భార్య జీవన్‌దీప్ కౌర్ కనిపించడం లేదన్న ఫిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి రాందాస్ నగర్ ప్రాంతానికి చెందిన గురుప్రీత్ సింగ్, ఆయన భార్య ఖుష్‌దీప్ సింగ్, మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యాపారంలో నష్టపోయిన గురుప్రీత్ తన భార్య మరో నలుగురు, సుఖ్వందర్ సింగ్ సంగ్త, జస్పాల్ సింగ్, దినేశ్ కుమార్, రాజేశ్‌కుమార్‌తో కలిసి సుఖ్‌జీత్ హత్యకు కుట్ర పన్నాడు. అతడిని చంపి తానే చనిపోయినట్లు నమ్మించడం ద్వారా తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును సొంతం చేసుకుని అప్పుల నుంచి బయటపడాలని పథకం వేశాడు. సుఖ్‌జీత్‌ను చంపే ఉద్దేశంతో గురుప్రీత్ అతడితో స్నేహం చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 19న సుఖ్‌జీత్ హఠాత్తుగా అదృశ్యమయ్యాడు. తన భర్త కనిపించడం లేదంటూ అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పాటియాలా రోడ్డులోని ఓ కాలువ వద్ద సుఖ్‌జీత్ మోటార్ సైకిల్, చెప్పులను గుర్తించారు. దీంతో అతడు ఆత్మ హత్య చేసుకుని ఉంటాడని భావించారు. మరో వైపు గుర్‌ప్రీత్ కొన్ని రోజులుగా తన భర్త కోసం మద్యం కొంటున్నట్లు సుఖ్‌జీత్ భార్య పోలీసులకు తెలిపింది. దీంతో ఆ దిశగా విచారణ జరిపిన పోలీసులకు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు అతడి కుటుంబసభ్యులు తెలిపారు. వాని సమాధానంతో అనుమానించిన పోలీసులు గురుప్రీత్ కుటుంబసభ్యులను మరోమారు ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రూ.4 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు కోసమే ఈ నాటకం ఆడారని, గురుప్రీత్ బతికే ఉన్నాడని నిర్ధారించుకున్నారు. మరోవైపు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఆయన కుటుంబసభ్యులు రాజ్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 20న ఫిర్యాదు చేసినట్లు తేలింది. అంతకుముందు రోజులు సుఖ్‌జీత్‌ను మద్యం మత్తులో ముంచి అపస్మారక స్థితిలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత అతడి దుస్తులు విప్పి తాను వేసుకుని, తన దుస్తులను అతడికి తొడిగాడు. ఆపై ట్రక్కు కిందకి తోసి ఎవరూ గుర్తుపట్టకుండా నుజ్జునుజ్జు చేశాడు. చివరికి విషయం వెలుగులోకి రావడంతో అందరూ జైలుపాలయ్యారు.

# రథయాత్ర ప్రమాదంపై మేజిస్టీరియల్ విచారణ

## మృతులు, గాయపడిన వారికి ఆర్థికసాయం: త్రిపుర సిఎం మాణిక్‌సాహా



అగర్తలా,జూన్ 29: త్రిపురలో నిర్వహించిన ఉల్టారథయాత్ర ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం మరో 15 మందికి తీవ్రగాయాలు జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి మాణిక్‌సాహా దర్యాప్తునకు ఆదేశించారు. త్రిపురలోని ఉనాకోటి జిల్లాలో ముందురోజు రథానికి 133కెవి విద్యుత్‌వైర్లు తగిలి షాక్ ఇవ్వడంతో ఏడుగురు అక్కడికక్కడేచనిపోగా మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించామని, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని సాహా చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా హోంశాఖను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే కుమార్‌ఘాట్‌కు రైలులో వెళ్లి ప్రమాదంపై ఆరాతీసారు. రథయాత్ర ఏడురోజుల అనంతరం ఈ రథం తిరిగి జగన్నాద్ బారి దేవాలయానికి వెళుతున్న సమయంలో ఈప్రమాదం చోటుచేసుకుంది. సీఎం సాహా చికిత్సపొందుతున్నవారిని ఆసుపత్రికివెళ్లి పరామర్శించారు. నాలుగులక్షలు మృతుల కుటుంబాలకు, 2.5 లక్షల రూపాయలు తీవ్ర గాయాలపాలయినవారికి, 75వేల రూపాయలు స్వల్పగాయాలయినవారికి అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ప్రధానమంత్రి రెండులక్షల రూపాయలు చొప్పున మృతుల కుటుంబాలకు ప్రకటించారు. 50వేల రూపాయలు గాయపడినవారికి పిఎం రిలీఫ్‌ఫండ్‌నుంచి అందిస్తారు. చికిత్సపొందుతున్న వారి పూర్తి ఖర్చులనుప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అవసరమైతే గాయపడినవారికి బయట ఆసుపత్రుల్లో చికిత్సకు కూడా పంపిస్తుందని, ఆఖర్చుకూడా ప్రభుత్వమే భరిస్తుందని సాహా తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌మంత్రి రతన్‌లాల్‌నాథ్ విద్యుత్ శాఖ డిజిఎం కుమార్‌ఘాట్ సర్కిల్ అధికారులను ఈసంఘటనపై పూర్తి విచారణజరిపి నివేదిక ఇవ్వాలనికోరినట్లు సోషల్‌మీడియా పోస్టుపెట్టారు. తాను త్రిపురలో లేనని, సంఘటన వివరాలను స్థానిక ఎమ్మెల్యే భగబాన్‌దాస్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

# సుశాంత్ మృతికేసులో కీలక సాక్ష్యాలు లభ్యం

## మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్



ముంబై, జూన్ 29: బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణంపై మిస్టరీ ఇంకా వీడట్లేదు. తాజాగా ఈ కేసుపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన కీలకమైన సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతిపై జరుగుతున్న సిబిఐ దర్యాప్తు గురించి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ,' ఈ కేసులో తొలుత ఉన్న సమాచారం వాళ్లూవీళ్లు చెప్పిన మాటల ఆధారంగానే ఉంది. కానీ ఆ తర్వాత కొంతమంది ఈ కేసుకు సంబంధించి తమ వద్ద బలమైన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. దానిపై మేం చర్యలు చేపట్టాం. వారి వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు సమ ర్పించాలని కోరాం. ప్రాథమిక సాక్ష్యాలను సేక రించాం. ప్రస్తుతం వాటి విశ్వస నీయతను అధికారులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు కొన సాగుతోంది. ఈ దశలో నేను కేసు గురించి ఏం చెప్పలేను' అని వెల్లడించారు. 2020 జూన్ సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ముంబైలోని తన అపార్ట్‌మెంట్‌లో విగత జీవిగా కనిపించిన విషయం విదితమే. ఆయన మృతి బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా సినీ అభిమానులను షాక్‌కు గురిచేసింది. తొలుత ఆయనది ఆత్మహత్య అని వార్తలు వచ్చాయి. అయితే సుశాంత్ మృతితో కుట్ర కోణం ఉందని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు.

దీంతో ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టింది. అయితే మూడేళ్లు గడచినా, ఇప్పటి వరకు ఈ కేసులో ఎలాంటి పురోగతి లభించకపోవడం విశేషం. మరోవైపు సుశాంత్ మరణానికి వారం రోజుల ముందే ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు.

# కొలీజియంలోకి జస్టిస్ బి.ఆర్ గవాయ్ జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ, జూన్ 29: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియంలో మార్పులు చేర్పులు జరిగాయి. కొలీజియం సభ్యులు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగీ పదవీ విరమణ చేయడంతో వారి స్థానంలో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లను సిజెఐ తీసుకున్నారు. కొత్త కొలీజియంలో సిజెఐతో పాటు, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు సభ్యులు. వీరిలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లకు భవిష్యత్తులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వేసవి సెలవుల్లో ఉన్న సర్వోన్నత న్యాయస్థానం వచ్చే నెల 3న తెరుచుకోనుంది. ఇటీవల ముగ్గురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య పూర్తి సామర్థ్యమైన 34 సభ్యుల నుంచి 31కి తగ్గిపోయింది. జులై 8న జస్టిస్ కృష్ణమురారి కూడా పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఈ సంఖ్య 30కి పరిమితం కానుంది. ఈ ఖాళీలను కొత్త కొలీజియం భర్తీ చేయాల్సి ఉంటుంది. హైకోర్టు న్యాయమూర్తుల పేర్లను సిఫార్సు చేసే ముగ్గురు సభ్యుల కొలీజియంలోనూ ఒక మార్పు జరిగింది. జస్టిస్ కె.ఎం.జోసెఫ్ స్థానంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా వచ్చారు. సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ఇందులోని ఇతర సభ్యులు.

## ప్రభుత్వ ఉద్యోగ పరీక్షకు ఒకరికి బదులు వేరొకరు

# నకిలీల భరతం పట్టిన కృత్రిమ మేధ

లక్నో, జూన్29: ఉద్యోగ నియామకం కోసం నిర్వహించిన పరీక్షకు అసలు అభ్యర్థి స్థానంలో హాజరైన నకిలీలను కృత్రిమ మేధ పట్టించింది. ఉత్తరప్రదేశ్‌లో విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు రాత పరీక్ష నిర్వహించారు. అసలైన అభ్యర్థులకు బదులుగా పరీక్షకు హాజరైన వారిని పోలీసులు అరెస్టు చేశారు. కృత్రిమ మేధ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ సాయంతో వీరి మోసం బయటపడినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా లక్నోలో 11 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు. గౌతమ్ బుద్ధ నగర్, ఘాజియాబాద్ జిల్లాల్లో 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నకిలీ అభ్యర్థుల్లో ఓ మహిళ కూడా ఉన్నారని తెలిపారు. యూపి సబార్టినేట్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 87 మంది నకిలీ అభ్యర్థులను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మార్గదర్శకత్వంలో పరీక్షలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి యుపిఎస్ఎస్ఎస్సీ అన్ని ప్రయత్నాలు చేసింది. పరీక్షా కేంద్రంలో కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో నిశితంగా పరిశీలించి, పర్యవేక్షించడం జరిగింది అని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, టెక్నాలజీని ఉపయోగించడం, స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసు యంత్రాంగం క్రియాశీల మద్దతుతో మంగళవారం 87 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు అని చెప్పారు. లక్నోలో అత్యధికంగా 11 మంది, బాందాలో 10, అలీగఢ్ 8,

కాన్పూర్ 8, వారణాసి 8, ఘాజియాబాద్ 7, గోరఖ్‌పుర్ 6, అజంగఢ్ 5, గౌతమ్ బుద్ధనగర్ 5, మీర్జాపూర్ 5, ఆగ్రా 4, ఝాన్సీ 4, బస్తీ 2, బరేలీ, మీరట్, ప్రయాగ్‌రాజ్, మొరాదాబాద్‌లో ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

# షహాబాద్ డెయిరీ హత్యకేసులో 640 పేజీల ఛార్జిషీట్

## నిందితుడికి మరణశిక్ష విధించాలని పోలీసుల వాదనలు

న్యూఢిల్లీ,జూన్ 29: ఢిల్లీలోని షాబాద్ డైయిరీవద్ద జరిగిన బాలిక హత్యకేసులో మాజీ బాయ్‌ఫ్రెండే నిందితుడని తేలింది. నిందితుడు కాపుకాచి ఆయువతిని అనేక సార్లు పొడవడంతో తీవ్ర రక్తస్రావంతో ఆ బాలిక చని పోయింది. ఈకేసును నెలరోజుల్లోపే ఛేదించి ఢిల్లీ పోలీసులు 640



పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారు. రోహిణి కోర్టులో గురువారం అభియోగపత్రం దాఖలయింది. లైంగిక వేధింపులు, హత్య సెక్షన్లకింద నిందితుడు సాహిల్‌పై కేసునమోదుచేసారు. ఐపిసి 302, 354ఎ, 509 కింద కేసులునమోదుచేసినట్లు స్పెషల్ కమిషనర్ దీపేందర్‌పాథక్ తెలిపారు. అంతేకాకుండా సాహిల్‌పై పోక్సో చట్టం సెక్షన్ 3(2)(బ) ఎస్సీఎస్టీ చట్టం, ఆయుధచట్టం సెక్షన్ 25,27 కింద కూడా కేసులునమోదుచేసారు. బాధితురాలి తండ్రి నిందితుడికి ఖచ్చితంగా ఉరిశిక్ష పడాల్సిందేనని పేర్కొన్నారు. పోలీసులు సమర్థవంతంగా శరవేగంగా దర్యాప్తుచేసారని చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చిన ఈ కుటుంబం చిన్న సింగిల్‌బెడ్‌రూమ్ ఇంటిలో నివసిస్తున్నారు. తల్లితండ్రులతోపాటు ఆ బాలిక మరో పదేళ్ల సోదరుడు ఉన్నారు. తన అక్కకు ఏమయిందోకూడా తెలుసుకోలేని వయసు ఆతడిది. పదోతరగతి పరీక్షలురాసిన ఈ బాలిక ఇటీవలే ఉత్తీర్ణురాలయినట్లు తెలిపింది. న్యాయవాది అవుతానని ఆమె చెప్పేదని, ఆలోపు ముందు ఇంటర్మీడియేట్ పూర్తిచేస్తానని కూడా చెప్పింది. బాలిక తండ్రి మాట్లాడుతూ ఆమె ఎంతో తెలివైనదని, చలాకీగా ఉంటుందని చదువు అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. ఇంటిచుట్టుపక్కలవారికి కూడా ఎంతో సాయం చేసేదని తన తమ్ముడు అంటే ప్రాణంగా చూసుకునేదని ఆతడు చెపుతూ ఆమె మరణవార్త ఆతడిని షాక్‌కు గురిచేసిందని, తన అక్కను ఆతడు ఎప్పటికీ మరువలేడని చెప్పారు. స్పెషల్ సిపి మాట్లాడుతూ నెలరోజుల్లోపే మొత్తం ఆధారాలన్నింటినీ సేకరించి ఛార్జిషీటు దాఖలుచేసినట్లు తెలిపారు. నిందితుడికి మరణశిక్ష విధించడమే సరైన శిక్ష అని స్పెషల్ సిపి కూడా అన్నారు.




# రష్యాపై తిరుగుబాటులో అసలు ప్రిగోజిన్ ప్లాన్ ఏమిటి?

మాస్కో, జూన్29: రష్యాలో తిరుగబాటు చేసిన వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ రక్షణశాఖలో ఇద్దరు వ్యక్తులను లక్ష్యంగా చేసుకొన్నాడని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ పేర్కొంది. వీరిని బంధించాలనే లక్ష్యంతో అతడు రొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సరిహద్దుల సందర్శనకు వచ్చిన సమయంలో తన కుట్రను అమలు చేయాలని ప్రిగోజిన్ భావించాడు. ఈ కుట్రను రెండు రోజులు ముందే రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పసిగట్టింది. దీంతో ప్రిగోజిన్ కూడా చివరి నిమిషంలో తన పథకాన్ని పూర్తి చేసుకుని మాస్కో దిశగా కిరాయి సైన్యంతో కవాతు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో ఉన్నరొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాలను వాగ్నర్ గ్రూప్ ఆక్రమించుకొంది. ప్రిగోజిన్ తిరుగుబాటును నిలిపివేసే సమయానికి ఈ కిరాయి సైన్యం మాస్కో వైపు పయనం మొదలుపెట్టింది. ఈ మొత్తాన్ని చూస్తే కీలక సైనిక నాయకత్వాన్ని బంధించాలనే ఉద్దేశంలో ప్రిగోజిన్ ఉన్నాడని ఐరోపాకు చెందిన భద్రతా నిపుణులు వెల్లడించారు. కాకపోతే అతడి వద్దఖచ్చితమైన ప్రణాళిక ఉందనడానికి ఆధారాలు లేవన్నారు. మరోవైపు రష్యా సైన్యంలోని ఓ కీలక కమాండర్‌కు కూడా ప్రిగోజిన్ తిరుగుబాటు చేస్తాడనే విషయం తెలుసని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఈ తిరుగుబాటు మొదలయ్యాక అతడే ప్రిగోజిన్‌ను వెనక్కి తగ్గాలని కోరాడని పేర్కొన్నాయి. ఈ రకంగా తాను పుతిన్ పక్షం వహిస్తున్నట్లు సంకేతాలు పంపినట్లు వెల్లడించాయి. ఐరోపాలోని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రిగోజిన్ పథకాల గురించి రష్యా భద్రతా దళాల్లోని కొన్ని వర్గాలకు తెలి సినా ఉన్నత స్థాయిలోని వారికి తెలియ జేయలేదని చెబుతున్నాయి. అతడి పథకాలు విజయవంతం కావాలని ఆశించినట్లు పేర్కొన్నాయి.

# ఆఫ్రికా టీనేజర్‌ను కాల్చి చంపిన పోలీసులు ఫ్రాన్స్‌లో విధ్వంసం

ఫ్రాన్స్, జూన్29: ఉత్తర ఆఫ్రికా జాతీయుడైన 17 ఏళ్ల టీనేజర్‌ను పోలీసులు కాల్చిం చంపడంపై ఫ్రాన్స్ అట్టుడుకుతోంది. పారిస్ శివారులోని నాంటెర్రిలో ట్రాఫిక్ స్టాప్ ప్రాంతంలో కుర్రాడిని పోలీసులు కాల్చి చంపడంపై నిరసనలు వెల్లువెత్తాయి. పోలీస్ స్టేషన్‌పై టపాసులు విసిరిన నిరసకారులు కార్లకు మంటపెట్టారు. వరుసగా రెండో రాత్రి కూడా అల్లర్లు కొనసాగాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు లీల్లీ, టౌలౌస్ నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అమీన్స్, డిజోన్, ఎస్సోలోను అశాంతి నెలకొంది. పారిస్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఘర్షణలు జరుగుతున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. పారిస్ తూర్పు దిక్కున ఉన్న మాంట్రూయిల్ టౌన్ హాల్‌పైకి నిరసకారులు డజన్ల కొద్దీ టపాసులను విసురుతున్న వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీనేజర్‌పై పోలీసుల కాల్పులను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మా న్యుయేల్ మక్రాన్, వివరించలేని, క్షమించ రానివిగా పేర్కొన్నారు. నాంటెర్రిలో ట్రాఫిక్ తనిఖీల సందర్భంగా 17 ఏళ్ల నయెల్ అనే డెలివరీ వాహన డ్రైవర్‌పై అనుమానంతో పోలీసులు కాల్పులు జరిపారు.


# అమెరికా కాన్సులేట్ బయట కాల్పులు దుండగుడితోపాటు సెక్యూరిటీగార్డు మృతి



జెడ్డా,జూన్ 29: సౌదీఅరేబియాలోని ఓడరేవునగరం జెడ్డాలో ఉన్న అమెరికా కాన్సులేట్‌కార్యాలయం బయట ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో నేపాల్ సెక్యూరిటీ గార్డు చనిపోయాడు. గుర్తుతెలీని దుండగుడు అకస్మాత్తుగా కాల్పులుప్రారంభించడంతో కాన్సులేట్ బయట సెక్యూరిటీ ఉన్న నేపాలి సెక్యూరిటీ ఎదురుకాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో ఇరువురూ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అమెరికా, సౌదీ అరేబియా రెండుదేశాలు కూడా ఈ కాల్పుల సంఘటనను ధృవీకరించాయి. ఒక వ్యక్తి కారులో వచ్చి జెడ్డాలోని గవర్నరేట్ కార్యాలయం పక్కనే ఉన్న అమెరికన్ కాన్సులేట్ భవనం వద్ద నిలిపాడు. దీనితో అనుమానం వచ్చిన సెక్యూరిటీ ఆతడిని వివరాలుప్రశ్నించడంతో కాల్పులకు దిగాడు. ఫలితంగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఆతడు చనిపోయినట్లు సౌదీ అదికారులు తెలిపారు. అమెరికా పౌరులు ఎవరూ ఈ కాల్పులఘటనలో చనిపోలేదని కాన్సులేట్ అధికారులు ప్రకటించారు. ఈసంఘటనపై దర్యాప్తు జరుగుతున్నందున కాన్సులేట్ కార్యాలయం సౌదీ అదికారులకు టచ్‌లోనే ఉందని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. జెడ్డాలోని కాన్సులేట్ గత కొంతకాలంగా ముష్కరులకు టార్గెట్‌గా ఉంది. 2016 నుంచి హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఒక వ్యక్తి ఆనాడు డా.సులేమాన్ ఫకీ ఆసుపత్రివద్ద ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆతడిని వెంబడించి పట్టుకోడానికి ప్రయత్నిస్తే వెంటనే ఆతడు ఆత్మాహుతికి పాల్పడ్డాడు. తన నడుముకు చుట్టుకున్న బెల్ట్‌బాంబును పేల్చేసుకున్నాడు. ఈసంఘటనలో ఆగంతకుడు చనిపోవడంతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. దాడులకు పాల్పడిన ఐదుగురిలో ముగ్గురు అక్కడే చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. 2013లో సౌదీ అరేబియా కోర్టు ఒక వ్యక్తికి మరణశిక్ష విదించింది. 2004 దాడులకు సంబంధించిన విచారణలో ఈ శిక్ష వేసింది.

# మధ్యప్రదేశ్ సిఎంపై పోస్టర్లు - కాంగ్రెస్‌కు ఫోన్‌పే హెచ్చరిక!

భోపాల్, జూన్ 29: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకలో మాదిరిగానే మధ్యప్రదేశ్‌లోనూ అధికార, ప్రతిపక్షాల మధ్య పోస్టర్ యుద్ధం మొదలైంది. అయితే బిజెపిని ఉద్దేశించి కాంగ్రెస్ వెలువరించిన పోస్టర్లపై అభ్యంతరం వ్యక్తమైంది. డిజిటల్ పేమెంట్స్ సంస్థ ఫోన్‌పే ఈ పోస్టర్లపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌కు హెచ్చరిక పంపింది. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఈ యేడాది మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపి, కాంగ్రెస్ పోస్టర్ వార్ మొదలుపెట్టాయి. ఆ పోస్టర్ల మీద ప్రత్యర్థి ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నాయి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఫోటోలు, క్యూఆర్ కోడ్స్ ఉంటున్నాయి. అంతేకాకుండా ఫోన్‌పే బ్రాండ్ నేమ్, లోగో కూడా కనిపిస్తున్నాయి. ఈ చిత్రాలను మధ్యప్రదేశ్ కాంగ్రెస్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసి, రాష్ట్ర ప్రభుత్వంలో ఒక పని జరగాలంటే 50శాతం కమీషన్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించింది. ఇప్పుడు దీనిపై ఫోన్‌పే స్పందించింది.' మా బ్రాండ్ లోగో దుర్వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మాకు ఏ రాజకీయ పార్టీ లేక ప్రచారంతో సంబంధం లేదు. ఫోన్ పే లోగో, మా సంస్థకు చెందిన రిజిస్టర్ ట్రేడ్‌మార్క్ దీని అనధికారిక వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకునే వీలుంది.





ఒప్పందపత్రాలను మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా తీసుకుంటున్న ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

## గిరిజన విద్యార్థుల కోసం ఒయు, గిరిజన సంక్షేమ శాఖ ఒప్పందం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 29, ప్రభాతవార్త:** గిరిజన విధ్యార్థుల సంక్షేమం కోసం ఉస్మానియా యూనివర్సిటీతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరస్పర అవగాహన ఒప్పందం చేసుకొంది. గిరిజన విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, నాణ్యమైన ఉన్నత విద్య కల్పించే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా గిరిజన విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమ శాఖ రూ.20 కోట్లను కేటాయించింది. 300 మంది విద్యార్థినిల వసతి గృహం కోసం రూ.10 కోట్లు, మరో 300 మంది విద్యార్థుల వసతి గృహం కోసం మరో రూ.10 కోట్లను విడుదల చేయనుంది. దీంతో ఒ.యూలో దాదాపు 600 మందికి సరిపడే రెండు వసతి గృహాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం ఎకరం చొప్పున భూమిని ఒ.యూ కేటాయించింది. నిర్మాణ భాద్యతలు పూర్తిగా గిరిజన సంక్షేమ శాఖనే చూసుకుంటుంది. వసతి గృహాల నిర్మాణం పూర్తి అయ్యాక పూర్తి మౌళిల వసతులతో సహా గిరిజన సంక్షేమ శాఖ ఒ.యూకు అప్పగించింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ, మంత్రి సత్యతి రాథోడ్, డా..క్రిష్టినా జె.చోంగ్తు సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.మల్లేశం, ఎస్టీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు నాయక్, ప్రొ.గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలోని 3.22 లక్షల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

### ప్రధాని నరేంద్రమోడీకి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 29, ప్రభాతవార్త:** కొన్ని సంవత్సరాలుగా రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇడిక్కడ ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఒక లేఖను రాశారు. రైల్వేలో తరుచు ప్రమాదాలు గురికావడానికి కారణం రైల్వేలో భారీగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడమేనని ఆరోపించారు. ప్రజలను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తక్షణమే జోక్యం చేసుకుని రైల్వేలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులు భర్తీకి ప్రత్యేకంగా చోరవ తీసుకోవాలని, ఉద్యోగాల భర్తీ కోసం విద్యావంతులైన లక్షలాది మంది నిరుద్యోగులు సంవత్సరాలు తరబడి ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు రవాణ సౌకర్యం రైల్వేలో కొనసాగుతున్నదని అయితే లక్షలాది ఉద్యోగాలను ఖాళీగా ఉంచడం సమంజసం కాదన్నారు. రైల్వే భద్రత కేటగిరిలో ముఖ్యంగా లోకో పైలట్లు, ట్రాక్ ఇన్‌స్పెక్టర్లు, పాయింట్స్ మెన్, ఇంజనీర్లు, ఎలక్ట్రిషియన్లు, సిగ్నిల్ అసిస్టెంట్స్, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, టికెట్ కలెక్టర్లు, సూపర్ వైజర్లు వంటి పోస్టులు రెండు లక్షలకుపైగా ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయకపోవ దంతో రైల్వే శాఖ బలహీనపడిందని ఆరోపించారు. భద్రత కేటగిరిలో రెండు లక్ష లకుపైగా ఖాళీలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంతపెద్ద మొత్తంలో ఖాళీలు ఉంటే రైల్వేకు భద్రత ఎలా? ఉంటుందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేస్తే రైల్వే శాఖ సమన్వయంగా, సాఫీగా, పటిష్టంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అణచివేస్తే నిజాలు అబద్ధాలు కావు

### గవర్నర్, వైద్యులకు వెంటనే క్షమాపణ చెప్పండి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** పేదల కోసం ఒక ఆసుపత్రి కట్టించండి అని రాష్ట్ర ప్రథమ పౌరురాలు ఆవేదనతో కోరితే, గవర్నర్ కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టా హరీష్‌రావు గారూ అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. స్వయంగా వైద్యురాలైనా గవర్నర్ పేదల ఆరోగ్యం కోసం ఆందోళన చెందిన మాట్లాడితే ఆమెను గౌరవించాల్సింది పోయి ఒక వీధి రౌడి కంటే హీనంగా మాట్లాడుతారా అన్నారు. వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తే వాళ్ల ద్రోహులేనా? మీ పనితీరు మీద నిందలు వేసినట్లా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను మూయించే మీకు గవర్నర్ అంటే లెక్కేలేదు, అందులో మహిళలు అంటే అసలు గౌరవమే లేదన్నారు. ఉస్మానియా ఆసుపత్రి పాడుబడదని, అద్భుతమైన ట్విన్ టవర్స్ కడతామని, 2015లో చెప్పి మీ పిట్టల దొర కెసిఆర్ మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. టోపి పెట్టుకుని రెండేళ్లలో కొత్త భవనాలు అని మాట ఇచ్చిన సంగతి యాది చేసుకోండి అన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉంటే ఒక ఆరోగ్యశాఖ మంత్రిగా తాత్కాలిక సౌకర్యాలు కల్పించాలన్న సోయి వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మీకు ఉండాలే అన్నారు. వైద్యం అందడం లేదు మహాప్రభో అని రోగులు ఆర్తనాదాలు అంతా ఇంతా కాదన్నారు. ప్రాణం మీదకొచ్చిందని పెద్దాసుపత్రికొస్తే బెడ్లు లేవని రోజుకు వందల మందిని తిప్పిపంపిస్తున్నారన్నారు. ఒక్కో బెడ్డు మీద ముగ్గురు, నలుగురు వైద్యం చేస్తున్నాం అంటూ వైద్యులే స్వయంగా చెప్తున్నారన్నారు. మీ విలాసాల కోసం రూ.1600కోట్లతో రెండేళ్లకే సచివాలయం పూర్తయితే, వెయ్యికోట్లతో నిర్మించే ఉస్మానియా టవర్లకు పునాది రాయి కూడా పడలేదన్నారు. కనీసం నలుమూలల కడతామని చెప్పిన పెద్దాసుపత్రులకు దిక్కులేదన్నారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ లెక్కనే ఉందన్నారు. మీ ఆరోగ్యశాఖ పనితీరు ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని పరిశీలించడానికి వెళ్లిన నన్ను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేశారు. ఎక్కడ మీ డొల్లతనం బయటపడుతుందోనని నా గొంతు నొక్కారన్నారు. మీరు అణచినంత మాత్రాన నిజాలు అబద్దాలు కాదన్నారు. గవర్నర్‌కు, వైద్యులకు క్షమాపణ చెప్పి ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజారోగ్యంపైన మీకు చిత్తశుద్ధి ఉంటే వైద్యులు డిమాండ్ చేసినట్లుగా సచివాలయం భవనం ఉస్మానియా ఆసుపత్రి ఇవ్వాలని, లేకపోతే మాట ఇచ్చినట్లు వెటనే ట్వీట్ టవర్స్ అయినా కట్టాలన్నారు.

# ప్రజాగాయకునికి కన్నీటి వీడ్కోలు

**ఉద్యమ గాయకుడుగా మొదలై.. కార్పొరేషన్ చైర్మన్‌గా ఎదిగి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త:** కళాకారుడు, ఉద్యమ నాయకుడు, ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హైదరాబాద్‌లో ఆయన అంత్యక్రియలకు అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

1984 సెప్టెంబర్ 20న వనపర్తి జిల్లా అమరచింతలో తల్లిదండ్రులు వెంకట్రాములు,మణెమ్మల దంపతులకు జన్మించారు. భార్య రజిని, ఇద్దరు సంతానం. కూతురు నది, కుమారుడు చరీష్ ఉన్నారు.

అభ్యుదయ భావాలు కలిగిన సాయిచంద్ తండ్రిలాగే ప్రజా సమస్యలపై పాటలు రాస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేసేవారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ధూం ధాం కార్యక్రమాలను నడిపించి ఆడి, పాడి జనాల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించారు.

తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ పథకాలపై ఆటపాటతో ప్రతి సభలో వివరిస్తూ వచ్చారు. పీడీఎస్‌యూ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై , ప్రైవేట్ విద్యపై గ్రామాల్లో ప్రజలు, హాస్టళ్లలో, పాఠశాలల్లో చైతన్యం చేసే దిశగా ప్రయాణించాడు.

పాలమూరు జిల్లా పేద జిల్లా..కరువు జిల్లా..వలస జిల్లా..వెనుకబాటుకు వివక్షకు గురైన పాలమూరు ప్రాంత ప్రజల కరువును కన్నీళ్లను, కష్టాలను తనపాటతో ఆటలతో, మాటలతో ప్రపంచానికి వినిపించిన గొప్ప కళాకారుడు సాయిచింద్. "రాతి గుండెల్లోనా కొలువైన శివుడా.. రక్తబంధం విలువ నీకు తెలియదురా.." అంటూ తన గొంతెత్తి పాడిన పాటకు యావత్ తెలంగాణ రాష్ట్రం కన్నీరు పెట్టుకున్నది. అమరవీరులను స్మరిస్తూ పాడిన పాటతో అందరికీ కన్నీళ్లు తెప్పించాడు.

**రాజకీయ జీవితం..**

ప్రతి ప్రగతి నివేదన సభలోనూ, 2014,2018లో బీఆర్‌ఎస్ పార్టీ తరపున ఎన్నికల సభలు సమావేశాల్లోనూ తనదైన శైలిలో పాటలతో కార్యక్రమాలను విజయ వంతం చేశారు. సాయిచంద్ లేని కార్యక్రమం, సభలు, సమావేశాలు ఊహించడమే కష్టం అనేస్థాయికి ఎదిగారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించినా కొన్ని కారణాల వల్ల టిక్కెట్ దక్కలేదు. 2021లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు టీఆర్‌ఎస్ అభ్యర్థిగా సాయిచంద్ పేరు ఖారారైన చివరి నిమిషంలో జాబితాలో మార్పు చేయడం కారణంగా టికెట్ దక్కలేదు. 2021 డిసెంబర్‌లో సాయిచంద్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించారు. డిసెంబర్ 24లో బాధ్యతలు చేపట్టారు.



ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి తదితరులు

# సివిల్ సర్వీసెస్‌కి ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్

**జూలై 31 నుంచి వచ్చే యేడాది ఏప్రిల్ 30 వరకు**

**ఒయు క్యాంపస్‌లోని బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ**

**టిఎస్‌బిసి ఇఎస్‌డిటిసి డైరెక్టర్ అలోక్‌కుమార్**

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌కి ఉచిత కోచింగ్‌ను బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఇవ్వనున్నారు. ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్‌ను జులై 31 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ఇవ్వనున్నట్టు తెలంగాణ స్టేట్ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్ సెంటర్ డైరెక్టర్ అలోక్ కుమార్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో గల బీసీ స్టడీ సర్కిల్‌లో జులై 31న ఉచిత సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌ను ప్రారంభించనున్నారు. 150 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. 50 మందిని నేరుగా.. మరో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. జులై 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని అలోక్ కుమార్ తెలిపారు. లాడ్జింగ్ మరియు బోర్డింగ్‌తోపాటు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ. 5000 చెల్లించబడుతుందని తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు రూ. 5000 విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించబడుతుందన్నారు. 31 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలి. గతంలో సివిల్ సర్వీసెస్(ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రలిమ్స్ న కమ్ మెయిన్స్) ఎగ్జామినేషన్-2024 ఉచిత కోచింగ్‌కు డైరెక్ట్ అడ్మిషన్స్ ఇవ్వ బడతాయని అలోక్ కుమార్ తెలిపారు. ఇందుకోసం బీసీ స్టడీ సర్కిల్ ఓయూ సెంటర్‌లో సంబంధిత పత్రాలతో జులై 10లోపు నేరుగా అప్లికేషన్స్ సమర్పిం చవచ్చని తెలిపారు. మిగిలిన వారు జులై 10లోపు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే పరీక్షకై దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను తమ అధికారిక వెబ్‌సైట్‌లో సమర్పించాలని అలోక్ కుమార్ సూచించారు.

## సాయిచంద్ మృతి పట్ల సిపిఐ సంతాపం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ హఠన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సాయిచంద్ మృతికి సీపీఐ రాష్ట్ర సమితి తరపున సంతాపం తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. అతిచిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పివి

### కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :** ప్రపంచమంతా ఆర్థిక సరళీకరణలో పోతోంటే భారతదేశం వెనుకబడిపోకుండా గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఆధ్యుడు, అద్భుతవ్యక్తి, చిరంజీవిగా భారతీయ చరిత్రలో నిలిచి పోయే మహోన్నతవ్యక్తి పి.వి.అని కొనియాడిన కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలుకలూరి ఇనాక్ పార్లమెంటులో మెజారిటీ లేకుండా 5 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉంటూ పాలన సాగించిన మొదటి, చివరి వ్యక్తి కూడా ఆయననేని, ఇది అపూర్వం అనితరసాధ్యమని, ఆయనే లేకుంటే భారతీయ ఆర్థిక పరిస్థితి నేడు ఇంత సరళీకృతమయ్యేదికాదని, ఈ అద్భుతం సాధించినవాడు తెలుగువాడు కావడం తెలుగుజాతి అదృష్టమని, ఆయన రచనలు వెలకట్టలేని వన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భారత పూర్వప్రధాని పి.వి.నరసింహారావు 102వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కవిసమ్మేళనం, పి.వి. నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి శ్రీవేంటకేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులు డి.చక్రపాణి, హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ, దైవజ్ఞ శర్మ, సంస్థ కార్యదర్శి రఘుశ్రీ తదితరులతో పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి కవిసమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులను పి.వి.నరసింహా రావు స్మారక ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. సభకు రఘుశ్రీ స్వాగతం పలుకగా, డా. కొదాటి అరుణ కవిసమ్మేళనాన్ని నిర్వహించారు.



పి.వి.నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారగ్రహీతలతో కొలుకలూరి ఇనాక్, రఘుశ్రీ, దైవజ్ఞశర్మ, చక్రపాణి తదితరులు



సమావేశంలో పాల్గొన్న ఆర్టీసి యూనియన్‌ల ప్రతినిధులు

## ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏకమైన వివిధ యూనియన్‌లు

### టిఎస్‌ఆర్‌టిసి జెఎసిగా ఆవిర్భావం..

### చైర్మన్‌గా అశ్వత్థామరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అన్ని యూనియన్‌లు ఏకమైనాయి. ఈ సందర్భంగా టిఎస్‌ఆర్‌టిసి జేఏసీగా ఆవిర్భవించింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో జేఏసీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. చైర్మన్‌గా ఇ.అశ్వత్థామరెడ్డి(టిఎంయు), కన్వీనర్‌గా కె.హనుమంతుమదిరాజ్ (టిజేఎంయు)లకు సమాన హోదాను అధికారాలను కల్పిస్తూ నిర్ణయించారు. అదే విధంగా కోకన్వీనర్‌లుగా ఎం.నరేందర్(ఎన్ఎంయు), ఎర్రం స్వామి, కెఎస్(బిఎంఎస్), కె.అబ్రహాం, ఎస్‌డబ్ల్యుయు (ఐఎన్‌టటియుసి), సుద్దాల సురేశ్(డబ్ల్యుయు), బి.యాదగిరి కెపి(టిఎన్‌టియుసి), పున్న హరికిషన్(ఎస్‌టిఎంయు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశ్వత్థామరెడ్డి, హనుమంతు మూదిరాజ్ మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులకు చట్టప్రకారం నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి 10 సంవత్స రాలవుతున్నా నేటికి వేతనాలు పెంచకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవ్యతిరేక డ్యూటీలతో అధికారుల వేదింపులు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధనలో భాగంగా జూలై 1న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉదయం మరోసారి సమావేశం కావాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## దుమారం రేపిన బిజెపి నేత జితేందర్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి నాయకత్వానికి ఇలాంటి ట్రీట్‌మెంట్ అవసరమంటూ ఆ పార్టీకి సంబంధించి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి చేసిన ఓ ట్వీట్ పార్టీలో దుమారం రేపుతుంది. దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న విడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు. ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. మొదటి ట్వీట్‌ను అమిత్ షా, బిఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ లాంటి అగ్రనేతలకు ట్యాగ్ జితేందర్‌రెడ్డి ట్యాగ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా ఈ ట్వీట్‌పై జితేందర్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆయన మరో ట్వీట్ చేశారు. కెసిఆర్ సోషల్ మీడియా ఊరకుక్కలకు తెల్వాల్సిన ముచ్చటం ఏందంటే బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్లకు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలో చెప్పేందుకు తాను చేసిన ప్రయత్నాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని మరో ట్వీట్ చేశారు.

## జితేందర్‌రెడ్డి గారూ..

### బిజెపిలో అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో వివరించారు: రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** బిజెపి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. జితేందర్‌రెడ్డిగారూ బిజెపి అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో ప్రజలకు వివరించారు. అన్నారు. ఈ పార్టీలో చేరిన వారి పరిస్థితి గురించి ఇంత కంటే గొప్పగా ఎవరూ చెప్పలేరు అంటూ ట్వీట్ చేశారు. అంతకంటే ముందు జితేంత్‌రెడ్డి దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న వీడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు. ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. ఈ ట్వీట్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

### మధ్యంతర భృతిని ప్రకటించాలి.. టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో మొదటి పీఆర్‌సీ గడువు నేటి(జూన్30)తో ముగుస్తున్నందున వెంటనే 2వ పీఆర్‌సీని నియమించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. మొదటి పీఆర్‌సీని చాలా ఆలస్యంగా అమలు చేయడం వలన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కావున 2వ పీఆర్‌సీ అయినా ఆలస్యం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. జులై-2023 నుంచి మధ్యంతర భృతి(ఐఆర్)ని నేడు పెరిగిన ధరలనకు అనుగుణంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లకు రెగ్యులర్ స్కేళ్లను రెగ్యులరైజ్ చేసి పే స్కేళ్లను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లుగా పదోన్నతులు లేవు.. 5 ఏళ్లగా బదలీలు చేయకపోవడంతో పర్యవేక్షక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

## మాజీ ఐఆర్‌ఎస్ అధికారి ఇంట్లో చోరీ కేసు.. ఎస్ఐ సస్పెన్షన్

### ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్‌చేసే అవకాశం



సస్పెన్షన్‌కు గురైన ఎస్ఐ కృష్ణ (ఫైల్)

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 29, ప్రభాతవార్త:** గత నెల 30 వ తేదీ మాజీ ఐఆర్‌ఎస్ అధికారి ఇంట్లో జరిగిన చోరీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండిగల్ ఎస్ఐ కృష్ణను గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర సస్పెండ్ చేశారు. గత నెల 30 వ తేదీ జరిగిన చోరీకి సంబంధించి ఈనెల 14వ తేదీ బాధితుడు మాజీ ఐఆర్‌ఎస్ అధికారి శామ్యూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ముషీరాబాద్ పోలీసులు 18 వ తేదీ నిందితుడు సురేందర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసినదే. సురేందర్ దీనికి సూత్రధారి డీఎస్ఐ కృష్ణ అని వెల్లడించటంతో కృష్ణను విచారించేందుకు ప్రయత్నించిన పోలీసులతో ఒక దొంగ చెప్పిన మాట విని నన్ను విచారణకు పిలుస్తారా అంటూ ప్రశ్నించటంతో పోలీసులు వెనక్కు తగ్గారు. ఎస్ఐ ను తప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ, కావాలనే కేసును గుట్టుగా ఉంచారని, ఇంకా వేరే పోలీసుల హస్తం ఉందేమో అంటూ పలు అనుమానాలు వివిధ మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న క్రమంలో ఎస్ఐ కృష్ణ సస్పెన్షన్‌పై ఆసక్తి నెలకొంది. అంతే కాకుండా డీఎస్ఐ కృష్ణ వ్యవహారంపై ఉన్నతాధికారితో విచారణకు ఆదేశించటం, ఏసీబీ అధికారులు సైతం కృష్ణ ఆస్తుల వివరాలపై ఆరా తీయనున్నట్లు సమాచారం. దీనితో ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో డీఎస్ఐ కృష్ణను ఒకటి రెండు రోజులలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని, కృష్ణ అరెస్ట్ అయితే ఇంకా ఎవరికైనా ఈ వ్యవహారంతో లింకు ఉందా లేదా అనే విషయం స్పష్టం కానుందని భావిస్తున్నారు.

# సంస్కృతికి ప్రతిబింబాలు శాస్త్రీయ, సంప్రదాయ కళలు



48వ జాతీయస్థాయి నృత్య సంగీత పోటీలు- ఉత్సవాల వాల్‌పోస్టరును ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, వసుంధర, సుధామాల తదితరులు

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- వైభవంగా జాతీయస్థాయిలో

### 48వ నృత్య, సంగీత పోటీలు.. ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :** లలిత కళలు, సంగీతం, నృత్యం, జానపదులు అన్నీ మన సంస్కృతిలో భాగాలేనని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపజేసేవి శాస్త్రీయ, సంప్రదాయ సంగీత నృత్యరీతులేనని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. 1958వ సంవత్సరంలో భారతీయ సంప్రదాయ శాస్త్రీయ కళలు సంగీతం, నృత్యరీతులను జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు స్థాపింపబడిన నవ్యనాటక సమితి గత 65 సంవత్సరాలుగా కళాసేవలందిస్తూ ప్రతీయేటా వివిధ కళలలో దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహిస్తూ ఔత్సాహిక యువకళాకారులను ప్రోత్సహించడం, వేదికను అందించి వారి ప్రతిభకు పట్టం కట్టడం, సాంస్కృతిక కళారంగం ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలు, కళలు, భాషా సంప్రదాయలను సమైక్యపరుస్తూ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడానికి విశేష కృషిచేయడం అభినందనీయమన్నారు. నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 26నుండి 8రోజులపాటు పెద్దయెత్తున జాతీయస్థాయిలో నిర్వహించనున్న 48వ జాతీయస్థాయి శాస్త్రీయ నృత్య, సంగీత పోటీలకు సంబంధించిన గోడపత్రిక పోస్టర్‌ను గురువారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో డా. కె.వి.రమణాచారి సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, నిష్టల సుధామాల, జి.వసుంధర, నృత్యగురువులు వై.చలపతిశాస్త్రి, గీతాగణేశన్, డా. ఇందిరాహేమ, వాణీరమణ, శ్రీలత నారపరాజు, వాసా గోపీనాథరావు, డా, అస్మితామిత్రా, వి.దుర్గారావు, హరనాథ్‌బాబు, కె.చక్రపాణి, బి.వి.శర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రపంగించారు. ఈ పోటీలను సీనియర్లు(17-23 సంవత్సరాలు); జూనియర్లు (13-16సంవత్సరాలు); సబ్‌జూనియర్లు (8-12సంవత్సరాలు)గా విభజించి నిర్వహిస్తున్నట్లు, సంగీతంలో కర్ణాటక, హిందూస్థానీ; నృత్యాలలో భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్‌లలో పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వందమంది కళాకారులకు బహుమతులు అందజేస్తారని, ఆసక్తిగల కళాకారులు పూర్తి వివరాలు, దరఖాస్తులకు వై.ఎం.సి.ఏ నారాయణగూడలోని తమ కార్యాలయంలో లేదా వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. నవ్యనాటకసమితి.ఆర్గ్ (ఓఆర్‌జి) నుండి పొందవచ్చునని వివరించారు.

# జూలై 1న గ్రూప్ 4 పరీక్ష

## పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లు, కాలేజీలకు సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** జూలై 1న జరిగే గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు టిఎస్‌పీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మరోవైపు పరీక్షా కేంద్రాలున్న స్కూళ్లు,కాలేజీలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది. ఈ క్రమంలో జూలై 8 రెండో శనివారం రోజున వర్కింగ్ డే ప్రకటించింది. రాష్ట్రంలో 8,180 గ్రూప్ 4 పోస్టుల భర్తీకి జూలై 1న పరీక్ష జరగనుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,846 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు సెషన్స్‌లో గ్రూప్ 4 పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్ష మొత్తం 9 లక్షల 50వేల మంది రాయనున్నారు. ఉదయం 9 గంటల 45 నిమిషాల వరకు,మధ్యాహ్నం 2గంటల 15 నిమిషాల వరకు మాత్రమే అభ్యర్థులను అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు.



సభలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

# బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియే

## బిఆర్ఎస్ ది డ్రంకెన్ డ్రైవ్ సర్కారు

## తెలంగాణలో వచ్చేది రామరాజ్యమే

### ఆత్మకూరు బహిరంగసభలో

### రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్29, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెబుతుంటే సీఎం కేసీఆర్ ఎంఐఎం, కాంగ్రెస్‌కు లోలోపల మద్దతు తెలుపుతూ పార్టీని పైకి లేపే ప్రయత్నం చేస్తున్నారన్నారని, కాంగ్రెస్ పార్టీ జాకీ పెట్ట పైకి లేవదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ కిరాణం షాపులో సామాన్లు కొన్నట్లే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొంటాడని చెప్పారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో 4 సీట్ల ఉన్న బీజేపీ 48సీట్లు గెలిచిందన్నారు. కాంగ్రెస్ కేవలం 2సీట్లకే పరిమితమైందన్నారు. పార్టీకి చాలా చోట్ల క్యాడెట్లే లేరన్నారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట కూడా దక్కలేదని, బీఆర్ఎస్‌పై బీజేపీ గెలిచిందని, మునుగోడులో కాంగ్రెస్ డిపాటిజ్ గల్లంతైందని, బీజేపీ కేవలం 10వేల ఓట్లతో ఓడిపోయిందన్నారు. మొన్న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలిచాడని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓడిపోయాయన్నారు. బీఆర్ఎస్ అరాచక, అవినీతి పాలనకు ప్రత్యామ్నాయం బీజేపీ అని ప్రజలకు నమ్మారని వచ్చే ఎన్నికల్లో గెలిచేది మోడీ ప్రభుత్వమని, రామరాజ్యం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ బలాన్ని జీర్ణించుకోలేకే ఎంఐఎం, కాంగ్రెస్‌ను కేసీఆర్ లేపే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో డ్రంకెన్ డ్రైవ్ ప్రభుత్వం నడుస్తుందని, ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ దొంగ దీక్షల వల్ల తెలంగాణ రాలేదని, 1400 పేదలు అమరులైతే, ఆత్మబలిదానాలు చేసుకుంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. నిప్పంటించుకొని శ్రీకాంతాచారి, రైలుకు ఎదురెల్లి సుమన్, గన్‌తో పేల్చుకొని కిష్టయ్య అమరులైతే రాష్ట్రం ఏర్పడ్డదన్నారు. ప్రత్యేక తెలంగాణ బిల్లుకు పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ మద్దతు తెలిపిందన్నారు. సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయాయయన్నారు. లక్షా 30వేల కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్ని ఎకరాలకు నీళ్లించ్చిందో చెప్పాలన్నారు. ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. నేడు తెలంగాణలో బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మోడీ ప్రభుత్వం మరుగుదొడ్లు 12కోట్ల మందికి స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు, ఉజ్వల గ్యాస్ సిలిండర్లు, 80కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తున్నదన్నారు. ప్రధాన్‌మంత్రి ఆవాస్‌యోజన కింద 3కోట్ల మందికి ఇండ్లు నిర్మిస్తే, తెలంగాణకు 2.40లక్షలు ఇండ్లు మంజూరు చేసిందన్నారు ఆ ఇండ్లు ఏమయ్యాయో కేసీఆర్ లెక్క చెప్పాలన్నారు. తెలంగాణకు వీధిదీపాలు,శ్మశాన వాటిక, రైతు వేదికలకు కేంద్రమే నిధులు ఇస్తుందన్నారు. 220కోట్ల డోసుల ఉచితంగా వ్యాక్సిన్ అందజేసి ప్రాణాలు కాపాడిన గొప్ప నాయకుడు మోడీ అన్నారు. వ్యాక్సిన్ అందజేసినందుకు ప్రపంచ దేశాలు మోడీ వద్ద మోకరిల్లాయన్నారు. కేసీఆర్ ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఎందు ఇవ్వలేదో, నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేదో, దళితులకు మూడెకరాలు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. యూరియాపై కేంద్రమే సబ్సిడీ ఇస్తుంటే, కేసీఆర్ రైతుబంధ్ ఇచ్చి సబ్సిడీలు ఎత్తేశాడన్నారు. మిగులు రాష్ట్రాన్ని 5లక్షల కోట్లు అప్పు రాష్ట్రంగా మార్చాడన్నారు. అన్ని నిధులు దోచి, దాచుకొని ...నేడు మహారాష్ట్రకు 600 కార్లలో ప్రజల సొమ్ముతో ఏం ఉద్దరించడానికి వెళ్లాడని ప్రశ్నించాడు. అప్పు ఎలా తీరుస్తాడో తెలంగాణ సమాజానికి చెప్పాలన్నారు.

# గిరిజన హాస్టళ్లలో 623 ఎఎన్ఎం పోస్టుల భర్తీ

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గురుకులాలు, ప్రీ, పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న 623 ఏఎన్ఎం పోస్టుల భర్తీకి ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ విధానంలో వీటిని భర్తీ చేయనున్నారు. ఈ మేరకు మార్గదర్శకాలను అధికారులు తాజాగా విడుదల చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం ఈ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 3 నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు జూలై 13 చివరి తేదీగా పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో 322 మంది, ఎస్టీ ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 138 మంది, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 163 మంది చొప్పున ఏఎన్ఎంలను తీసుకోనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం

## తుంగతుర్తిలో అభివృద్ధికి రూ.2,600 కోట్లు

## సంక్షేమానికి రూ.3,600 కోట్లు

## లక్షా 41 వేల 57 ఎకరాలకు నీళ్లు

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నం. వన్

## హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కిశోర్‌ను గెలిపించాలి

**తిరుమలగిరి, జూన్ 29, ప్రభాతవార్త:** తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి జరిగిన ప్రగతి నివేదన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండిలా నడుస్తుందని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు, పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి ప్రగతి నివేదన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధికి 2600 కోట్లు, సంక్షేమానికి 3600 కోట్లతో అభివృద్ధి సాధించామన్నారు. గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష 41 వేల 57 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని దీని ద్వారా ఆయకట్టు పెంచామన్నారు. దేశంలో ధాన్యం దిగుబడికి తెలంగాణ నెంబర్ వన్ అయితే రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నెంబర్ వన్ అన్నారు. కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో కష్టాలు కన్నీళ్ళు తప్ప అభివృద్ధిపై సోయి లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కెసిఆర్‌ను దించాలి జైల్లో పెట్టాలని మాట్లాడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గంలో 49,130 మందికి పెన్షన్లు 10,374 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 8245 మందికి కెసిఆర్ కిట్, 8643 మందికి సిఎం రిలీఫ్ ఫండ్, 93,929 మందికి రైతులకు రైతు బంధు అందించామని, 959 మంది రైతులు వివిధ కారణాలతో మరణిస్తే రైతు బీమా 47.95 కోట్లు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం ద్వారా 2400 కుటుంబాలకు 240 కోట్ల ఆర్థికసాయం చేసి వారికి స్వయం ఉపాధి కల్పిస్తామన్నారు. యాదవులకు గొర్రెల పంపిణీ ద్వారా 8456 మందికి 105.82 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లల పథకానికి ఒక కోటి 72 లక్షలను ఖర్చు చేసిందన్నారు. రైతు వేదిక నిర్మాణం కోసం 6.16 కోట్లు, వైకుంఠధామాలకు 32.94 కోట్లు, పల్లె ప్రకృతి వనాలకు 9.24 కోట్లు అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని చెప్పారు. ఇవే కాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా చెప్పుకోవచ్చు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి కాంగ్రెస్, కమ్యూనిస్టు, టిడిపి పార్టీలు ఎమ్మెల్యేలుగా గెలిచి అభివృద్ధి చేయలేదని అన్నారు. టిఆర్ఎస్ 14 ఏండ్ల తర్వాత తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామాగా నిలిచి తుంగతుర్తి అభివృద్ధి గురించి చెప్పాలంటే 2014 ముందు 2104 తర్వాత అవగాహనతో పరిశీలిస్తే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. 2014 వరకు అభివృద్ధి అంటే తెలియదు. 2104 తర్వాత వచ్చిన విప్లవాత్మక మార్పులతో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం సిఎం కెసిఆర్ బాధ్యతలు స్వీకరించడం తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. తుంగతుర్తి నియోజకవర్గంలో పలుమార్లు పర్యటించిన అనుభవం ఉన్న కెసిఆర్ ఇక్కడ బాధలు పోవాలంటే ఉద్యమకారుడైతే ప్రజల ఆకాంక్షలు తీరుస్తాడని కలిసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా ఉన్న గాదరి కిషోర్‌కుమార్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థికి ఎంపిక చేశామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన కిషోర్ నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలుకుతూ అహర్నిశలు కష్టపడి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి 64 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పదేండ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించారు. గిరిజనుల కోరిక మేరకు నియోజకవర్గంలో 28 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి 6 శాతం నుండి 10 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతి నుండి రక్షించామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు మూడు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. యాదాద్రి దేవస్థానాన్ని తిరుమల తిరుపతి ధీటుగా నిర్మించామన్నారు. కాంగ్రెస్, బిజెపి చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని ఆగం కాకుండా మూడోసారి ముఖ్యమంత్రిగా, మూడోసారి కిషోర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. మోత్కూరు, తిరుమలగిరి ఒక్కొక్క మున్సిపాలిటీకి 10 కోట్లు మంజూరు చేస్తున్నామని కొన్ని గ్రామాలలో జగదీశ్వర్‌రెడ్డి నేను ముఖ్యమంత్రితో మాట్లాడుతామని అన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కిశోర్‌ను 40 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి డబ్బులిస్తే తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



**మా అభివృద్ధి ఏమిటో చూపిస్తాం : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**

మా తొమ్మిదేండ్ల పాలనలో అభివృద్ధి ఎంత చేశామో చూపిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూమి సాగు పెంచామని దేశానికే నల్గొండ జిల్లాలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతై అన్నపూర్ణగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందుగా మున్సిపల్ భవనానికి అభివృద్ధి పనులు సుమారు 60 కోట్ల నిధులకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకొని సాయిచంద్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్లు గుజ్జ దీపిక యుగంధర్‌రావు, బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, [illegible] చైర్మన్లు రామకృష్ణారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వారంలో 'నీట్' రాష్ట్రస్థాయి ర్యాంకులు

## ● ఏకకాలంలో మెడికల్ కౌన్సెలింగ్ ● రాష్ట్రంలో 8,400 మెడికల్ సీట్లు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** నీట్‌కి సంబంధించిన రాష్ట్ర ర్యాంకులను వారం రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. నీట్ జాతీయ స్థాయి ఫలితాలు జూన్ 13న విడుదలైన సంగతి తెలిసిందే. నీట్ ఆలిండియా ర్యాంకులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రకటించింది. అయితే ఆయా రాష్ట్రాల వారీగా జాబితాను డీజీహెచ్ఎస్ విడుదల చేసే అవకాశం ఉందని ఉన్నతాధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు డీజీహెచ్ఎస్ ఆలిండియా కోటా కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయలేదు. ఆలిండియా కోటా షెడ్యూల్ వస్తే.. రాష్ట్రానికి చెందిన కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,790 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే ప్రైవేటు మెడికల్ కాలేజీల్లట 4550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రభుత్వ కాలేజీల్లోని సీట్లలో 15 శాతం ఆలిండియా కోటాలోకి వెళతాయి. అంటే అయి ఆలిండియా పూల్‌లో ఉంటాయి. ఈ ఏడాది అఖిల భారత కోటా సీట్లు 568 సీట్లు ఉండనున్నాయి. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కాగా.. మిగిలిన 50 శాతంలో 35 శాతం సీట్లు బీ కేటగిరీలోకి.. మరో 15 శాతం సీట్లు సీ కేటగిరీలో భర్తీ చేస్తారు. మొత్తంగా కన్వీనర్ కోటాలో 5472 సీట్లు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీటు వస్తే ఏడాదికి రూ. 10వేలు, ప్రైవేటులో కన్వీనర్ కోటాలో సీటు వస్తే రూ. 60వేల నుంచి రూ. 70వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

**400 మార్కులొస్తే కన్వీనర్ కోటాలో సీటు**

ఈ దాది ఓసీల్లో నీట్‌లో 400 మార్కులొచ్చిన వారికి కూడా రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీటు వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాదిలో బీసీ ఏలో 360 మార్కులు, బీసీ బీలో 428 మార్కులు, బీసీ సీలో 383 మార్కులు, బీసీ డీలో 447 మార్కులు, బీసీ ఈలో 424 మార్కులు అలాగే ఎస్సీల్లో 373 మార్కులకు, ఎస్టీల్లో 376 మార్కులొచ్చిన వారికి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయి. ఈ ఏడాది రాష్ట్రం నుంచి నీట్ పరీక్షకు 72,842 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 42,654 మంది అర్హత సాధించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి మొత్తం 56 కాలేజీల్లో మొత్తం 8340 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సీటుకు సుమారు 5 మంది విద్యార్థులు పోటీ పడుతున్నారు.

**ఉమ్మడి కౌన్సెలింగ్ చేపట్టే అవకాశం..**

ఈ ఏడాది వైద్య విద్య ప్రవేశాల ప్రక్రియ ఏక కాలంలో జరగనుంది. దేశమంతా ఒకేసారి కౌన్సెలింగ్‌ను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఒకేసారి కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు ఆలిండియా ర్యాంకులకు ఒకసారి.. రాష్ట్ర ర్యాంకులకు ఒకసారికౌన్సెలింగ్‌ను నిర్వహించేవారు. కానీ ఈ ఏడాది నుంచి ఒకేసారి ఇటు రాష్ట్ర ర్యాంకులకు.. అటు ఆలిండియా ర్యాంకులకు ఒకేసారి కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. ఆలిండియా కోటా సీట్లకు నాలుగు రౌండ్లలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఇది ముగిసిన అనంతరం రాష్ట్ర స్థాయిలోని కన్వీనర్ కోటా సీట్లకు హెల్త్ యూనివర్సిటీ కౌన్సెలింగ్ నిర్వహించనుంది. అనంతరం మేనేజ్‌మెంట్ కోటా(బీ కేటగిరి), ఎన్ఆర్ఐ కోటా సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించబడతుంది. అయితే ఆలిండియా కోటా సీట్లకు మన రాష్ట్ర కోటా సీట్లకు ఒకేసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తే రాష్ట్ర విద్యార్థులు ఆలిండియా సీట్ల కోసం పోటీపడే అవకాశాలు తక్కువగా ఉంటాయని హెల్త్ యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు.



# పోలీసులు అడ్డగించడంతో హెలికాప్టర్‌లో వెళ్లిన రాహుల్

## మణిపూర్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ అగ్రనేత

**ఇంఫాల్, జూన్ 29:** మణిపూర్ కల్లోలితప్రాంతాలపర్యటనకు వచ్చిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ కాన్వాయ్‌ను అక్కడి భద్రతా బలగాలు నిలిపి వేయడంతో రాహుల్ హెలికాప్టర్‌లో అక్కడకు చేరుకుని కాలినడకన ఆ ప్రాంతాలను పర్యటించారు. చుర్‌చాంద్‌పూర్, బిష్ణుపూర్‌ప్రాంతాలను ఆయన సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇంఫాల్‌కు 20 కిలోమీటర్లదూరంలోని బిష్ణుపూర్‌లోనే రాహుల్ ఆయన బృందాన్ని పోలీసులు నిలిపివేసారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన హెలికాప్టర్‌లో చురచంద్‌పూర్ సందర్శనకు వెళ్లారు. హెలికాప్టర్‌లో ఉన్నతస్థాయి పోలీస్ అదికారులు, పాలనాధికారులు ఆయనవెంట ఉన్నట్లు మణిపూర్‌ప్రభుత్వం ప్రకటించింది. రెండురోజులపాటు హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లోపర్యటించేందుకు రాహుల్‌గాంధీ వచ్చారు. ఒక వర్గం ఆయన్ను స్వాగతిస్తుంటే మరో వర్గం ఆయన్ను వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ మాట్లాడుతూ ఇదొక అనుకోని అవాంతరమని, ఈ హింసాకాండ మంచిది కాదని, మణిపూర్‌ప్రజల జీవితాలను విచ్ఛిన్నంచేసిందని దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రగాయం చేసిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఎఐసిసి ఇన్‌ఛార్జి ఈశాన్య ప్రాంత ప్రతినిధి అజయ్‌కుమార్ మాట్లాడుతూ మొత్తంశాంతిభద్రతలు విఫలం అయ్యాయని అన్నారు. హెలికాప్టర్‌లో వెళ్లిన గాంధీ ఆయన కాన్వాయ్ చుర్‌చాంద్‌పూర్‌లో మృతులు కుటుంబాలను కూడా పరామర్శించారు.

# పచ్చ బంగారం ధర పైపైకి

## ● తొమ్మిది వేలు దాటిన పసుపు ధర ● ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రైతులు గత సంవత్సరం పసుపు పంటను సాగు తక్కువ ధరకు విక్రయించగా నేడు ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గతంలో రైతులు పసుపు పంటను అధికంగా వేసే రైతులు మధ్యలో ధర తగ్గడంతో కొంత తగ్గించి మళ్లీ ఎక్కువగానే గత సంవత్సరం సాగుచేశారు.కాగా జగిత్యాల జిల్లాలో రైతులు 40 నుండి 45 వేల ఎకరాల్లో పసుపు పంటను సాగు చేస్తున్నారు.గత సీజన్లో కురిసిన భారీ వర్షాల వల్ల పసుపు రైతులకు సరైన ధర,దిగుబడి రాకుండా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.కాగా పసుపు రైతులకు ఇప్పుడిప్పుడే మంచి ధర పలుకుతుంది.గత వారం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర రూ.9269/- పలికింది.స్పైస్ బోర్డు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో ఈ సీజన్లో ధర తక్కువున్న కారణంగా రైతులు కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేసుకున్నారు.ఇప్పుడిప్పుడే పసుపు ధరలు కొంత మేరకు ఆశాజనకంగా ఉండడంతో రైతులు అమ్మడానికి మార్కెట్ యార్డుకు తీసుకొస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల, లక్ష్మీపూర్, మల్లాపూర్,ఇబ్రహీంపట్నం,కోరుట్ల,మెట్పల్లి తదితర ప్రాంతాల్లో పసుపు పంటను రైతులు ఎక్కువగా సాగుచేస్తుంటారు.జగిత్యాల జిల్లాలో ఇబ్రహీంపట్నంకు చెందిన రైతులకు 9200-9300 వరకు ధర పలికింది.పభుత్వం కోల్డ్ స్టోరేజిలు ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు చేసి,ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందజేస్తే పంటలు నిల్వచేసుకుంటామని రైతులు కోరుతున్నారు.

**పసుపు పంట కోల్డ్ స్టోరీజీలో నిల్వ చేయడంతోనే లాభం**



ఎన్.దన్నయ్య, రైతు ఇబ్రహీంపట్నం

గత సంవత్సరం పసుపు పంట వేశానని,అధిక వర్షాల కారణంగా పంట దిగుబడి తక్కువగా వచ్చిందని మార్చి,ఏప్రిల్ మాసంలో పసుపు క్వింటాళు ధర రూ.4 వేలు మాత్రమే ఉన్నదని,పంట పెట్టుబడి కూడా రావడం లేదని గ్రహించి,స్పైస్ బోర్డు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో కొద్దిపాటి దిగుబడి వచ్చిన పసుపును వాసవి కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేశానని దీంతో ఇప్పుడు నిజామాబాద్ మార్కెట్‌లో విక్రయించగా క్వింటాళ్లకు రూ.9300/- ధర పలికిందని మండ పసుపుకు రూ.7900/- క్వింటాళు ధర వచ్చిందని,పసుపు సాగు చేయగా పెట్టుబడి కంటే కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేయడం చేయడంతోనే లాభం వచ్చిందని,రైతుల ప్రతి పంటను కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేసుకొని అధిక ధరలు వచ్చినప్పుడే అమ్ముకోవాలని పేర్కొన్నారు.

**పసుపు పంటతో తీవ్రంగా నష్టపోయాం**



నల్ల స్వామిరెడ్డి, రైతు లక్ష్మీపూర్

గత సంవత్సరం పసుపు పంట అధిక మొత్తంలో వేశామని, ఎకరానా 1.50 లక్షల పెట్టుబడి వచ్చిందని అధిక వర్షాలతో కొంత వరకు పసుపు పంట దిగుబడి వచ్చినప్పటికీ ఏప్రిల్ ప్రాంతంలో క్వింటాళుకు రూ.4 వేల నుండి 4 వేల 500 మాత్రమే ఉన్నదని ఆ సమయంలోనే 4వేలకే అమ్ముకున్నానని అన్నారు.ఎకరానికి 40 నుండి 50 వేల నష్టం వచ్చిందని,మే,జూన్ మాసంలో రూ.8 వేలు నుండి 9 వేల 500 వరకు క్వింటాళ్లకు రేటు ఉన్నదని,పసుపు నిల్వ చేసుకున్నవారికి లాభాలు వస్తున్నాయని జగిత్యాల ప్రాంతంలో కోల్డ్ స్టోరేజిలు ఎక్కువగా లేకపోవడం ఉన్న కోల్డ్ స్టోరేజిలను కొందరు రైతులు నిల్వ చేసుకుంటున్నారని దీంతో పంటను త్వరగా అమ్ముకోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా కోల్డ్ స్టోరేజిలను నిర్మించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

**క్వింటాల్‌కు రూ.10వేల వరకు కొనుగోలు చేస్తాం: ట్రేడర్ పసుపు మార్కెట్, నిజామాబాద్**



గత మార్చి,ఏప్రిల్ మాసంలో రేటు తక్కువగా ఉన్న మాట వాస్తవమేనని,ఇప్పుడు క్వాలిటీ ఉంటే 9 వేల నుండి 10 వేల వరకు క్వింటాళ్లకు పసుపు కొనుగోలు చేస్తామని,కిసాన్ పసుపు పంట రైతులు పెట్టుకుంటే అధిక ధర పొందవచ్చునని పేర్కొన్నారు.

# పంద్రాగస్టు నాటికి అన్ని పంచాయతీల్లో డిజిటల్ వ్యవస్థలు!

## యుపిఐ వ్యవస్థల్లోనే చెల్లింపులు, పన్ను వసూళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 29:** దేశంలోని అన్ని పంచాయతీలు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు ఏర్పాటుచేసుకోవాలని అన్ని అభివృద్ధి పనులు, రెవెన్యూ వసూళ్లు కూడా డిజిటల్ చెల్లింపుల్లో నిర్వహించాలని ఈ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశంలోని అన్ని పంచాయితీలుకూడా యుపిఐ వ్యవస్థలు అమలుచేయాలని కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ వెల్లడించింది. ప్రముఖుల సమక్షంలోనే యుపిఐ వ్యవస్థలను స్వాతంత్ర్య దినోత్సవరోజున ప్రారంభిం చాలని, ముఖ్యమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు వంటి ప్రముఖుల చేతులమీదుగా పంచాయతీల్లో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్(యుపిఐ)లను ఏర్పాటుచేయాలని సూచించారు. ఈమేరకు ఆశాఖ కార్యదర్శి సునీల్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే 98శాతం పంచాయతీలు ఇపపటికే యుపిఐ ఆధారిత చెల్లింపులుచేస్తున్నాయన్నారు. 1.5 లక్షలకోట్లమేర పిఎంఎఫ్ఎస్ ఆధారిత చెల్లింపులుచేస్తున్నాయన్నారు. అలాగే పంచాయతీలకు చెల్లింపులు కూడా ఇక డిజిటల్ విదానంలోనే జరుగుతాయని చెక్కులు, నగదురూపంలో చెల్లింపులు నిలిపివేసినట్లు తెలిపారు. ఇ వ్యవస్థ ఇపుడు సార్వత్రిక కవరేజితో ఉందని పంచాయితీలన్నింటికీ ఈ వ్యవస్థను పొందుపరుస్తున్నట్లు తెలిపారు. సర్వీస్‌ప్రొవైడర్లతో పంచాయతీలు సమావేశాలునిర్వహించుకోవాలని, యుపిఐ ప్లాట్‌ఫామ్స్ జిపే, ఫోన్‌పే, పేటిఎం, భీమ్, మొబిక్విక్, వాట్సాప్‌పే, అమెజాన్‌పే, భారత్‌పే వంటివి ఇప్పటికే మంత్రిత్వశాఖ ఈ సాధనాలను పేమెంట్ గేట్‌వేలుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. అలాగే సర్వీస్ ప్రొవైడర్లకు మార్గదర్శకాలను కూడా జులై30వ తేదీనాటికే అందచేయనున్నట్లు వివరించారు.

ఈ లావాదేవీలపర్యవేక్షణకు కేంద్రీకృత డ్యాష్‌బోర్డు ఏర్పాటుచేయాలని, శిక్షణాశిబిరాలు జిల్లా, బ్లాక్‌స్థాయిల్లో నిర్వహించాలని సూచించారు. పంచాయతీరాజ్‌శాఖ సహాయ మంత్రి రాజ్‌కపిల్ మోరేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు డిజిటల్ లావాదేవీలు ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ గణాంకాలప్రకారంచూస్తే సుమారు 806.3కోట్ల లావాదేవీలు జరిగాయి. వాటి విలువ 12.98 లక్షలకోట్లుగా ఉందని, ఒక్క జనవరినెలలోనే భీమ్ యాప్‌ద్వారా ఈ లావాదేవీలునిర్వహించినట్లు తెలిపారు.

పంచాయతీరాజ్ సంస్థఉ డిజిటల్ చెల్లింపులను పిఎఫ్ఎంఎస్ ఇగ్రామ్‌స్వరాజ్ ఇంటర్‌ఫేస్ వ్యవస్థద్వారా చెల్లిస్తున్నాయి. 90శాతం పంచాయతీరాజ్ సంస్థలు ఆన్‌లైన్‌లోనే ఆడిట్‌నిర్వహిస్తున్నట్లు ఆశాఖ కార్యదర్శి వివరించారు.

# పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రెడీ

≫ అంటే నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టు కట్టాలని, స్పాంజ్ ఐరన్ కంపెనీలు తీసుకురావాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నారు. కొత్త పవర్ ప్రాజెక్టు సంస్థలు తీసుకురావాలన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు, కొలువులు, విద్య, వైద్యం, ఉద్యోగాలు లేని యువతకు స్వయం ఉపాధి ద్వారా రుణాలు ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెంచడం నిజమైన అభివృద్ధి అని తెలిపారు.

ఖమ్మం జిల్లాకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. పదేండ్ల పరిపాలనలో ఒకన ఇరిగేషన్ ప్రజెక్టు పూర్తి చేశారా, కొత్త పరిశ్రమలు తీసుకొచ్చారా, కొత్త కొలువులు ఇచ్చారా అని అన్నారు.

పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లను కాంట్రాక్టుల కోసం స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కేసీఆర్ వద్ద అమ్మేశారన్నారు. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళితే మొగోడిలాగా ఉండేదన్నారు. గతంలో పాలేరు నుంచి శాసనసభ్యులుగా గెలిచిన సంభాని చంద్రశేఖర్, రామ్‌రెడ్డి వెంకటరెడ్డి లాంటి నేతలు ఏనాడూ ప్రజల ఓట్లను కందాళ ఉపేందర్‌రెడ్డి లాగా అమ్ముకోలేదన్నారు. వారు పాలేరుకు నాగార్జునసాగర్ జలాలు తీసుకొచ్చేలా చేశారన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇప్పించారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇక్కడి ప్రజలు తలెత్తుకునేలా పని చేశారని, కానీ కందాళ ఉపేందర్‌రెడ్డి కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ల వద్ద మోకరిల్లిన ప్రజాద్రోహి అని విమర్శించారు.


కందాళ ఉపేందర్‌రెడ్డి.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిస్తావా అని అన్నారు. నాలుగు నెలలు ఆగితే నిన్ను నీ పార్టీని పాలేరు ప్రజలు బంగాళాఖాతంలో పడేస్తారన్నారు. ప్రజలతో రాళ్లు వేయించుకునే దుస్థితి తెచ్చుకున్నందుకు కందాళ ఉపేందర్‌రెడ్డి సిగ్గుపడాల్సింది పోయి అధికారం ఉందని పోలీసులతో కేసులు పెట్టిస్తావా అని ప్రశ్నించారు. కూసుమంచి పాదయాత్ర వేదిక నుంచి ఏసీపీని హెచ్చరిస్తున్నా.. ఇది ప్రజాస్వామ్య రాష్ట్రం, పోలీస్ రాజ్యం కాదన్నారు. ఏసీపీ ఎక్కడి నుంచి వచ్చారో తెలుసుని, మిమ్మల్ని ఎవరు తీసుకొచ్చారో కూడా తెలుసన్నారు. ఏసీపీ పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయకుండా సంఘ విద్రోహ శక్తులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి మండల కాంగ్రెస్ నాయకుల ఇంటికి ఎలా వెళ్తావని ప్రశ్నించారు. మీలాంటి పోలీసుల గురించి చిట్టా రాస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు.

పోలీస్ వ్యవస్థ రాజకీయ వ్యవస్థ అయితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని మీలాంటి పోలీసుల గురించి ఇటీవల సీఎం కేసీఆర్‌కు లేఖ రాశానన్నారు. అధికార మదం తలకెక్కితే ఆ మదాన్ని దించడానికి ఆదిలాబాద్ నుంచి కదం తొక్కుతూ పీపుల్స్ మార్చ్ ఖమ్మం వరకు వస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండని పాలేరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఓటుకు విలువ ఇచ్చే వారిని ఎన్నుకోవాలన్నారు.

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జులై 2న ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారన్నారు. ఇదే సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక ఉంటుందన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

# 'ఆస్కార్' జ్యూరీలో మనోళ్లు!

రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి,చంద్రబోస్,మణిరత్నం, సెంథిల్‌కుమార్‌లకు అకాడెమీ ఆహ్వానం




వివరాలు మెయిన్‌లో

## పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ 'బ్రో' టీజర్

విజయవంతమైన చిత్రాలతో అతికొద్ది కాలంలోనే తెలుగుసినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తదుపరి చిత్రం కోసం జీస్టూడియోస్‌తో చేతులు కలిపింది.. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ ప్రధాన పాత్రలో పోషిస్తున్న ఈచిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రతిప్రచార చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. .ఈసినిమా జూలై 28న విడుదల కానున్న నేపథ్యంలో ఈచిత్రంలోని ప్రధాన తారాగణం నటించిన పవర్‌ప్యాక్డ్ టీజర్‌ను గురువారం మేకర్స్ విడుదల చేశారు. చీకటిలో చిక్కుకుని ఒకరి సహాయం



కోరుతున్న సాయిధరమ్‌తేజ్ వాయిస్‌తో టీజర్ ప్రారంభమవుతుంది.. అతను వారిని మాస్టర్ , గురు, తమ్ముడు అని రకరకాలుగా సంబోధిస్తాడు. చివరకు బ్రో అని పిలుస్తాడు.. ఆ తర్వాత పెద్ద ఉరుము పవన్‌కల్యాణ్ రాకకు స్వాగతం పలుకుతుంది. తమ్ముడు. సహా తన ఇతర హిట్ చిత్రాలను గుర్తుచూస్తే టిగ్లాస్ పట్టుకుని, పవర్‌స్టార్ అనేక రకాల లుక్స్‌లో కన్పిస్తారు. ప్రధాన అంశాన్ని రివీల్ చేయకుండానే టీజర్‌ను ఎంతో ఆకర్షణీయంగా రూపొందించారు. థమన్ ఆకట్టుకునే సంగీతం, అందమైన విజువల్స్, పవన్‌కల్యాణ్ అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో జూలైలో వెండి తెరపై చిందు ఖాయమనే నమ్మకాన్ని టీజర్ కల్గిస్తోంది.. ఇందులో టైటిల్ పాత్రధారి బ్రోగా పవన్‌కల్యాణ్ నటిస్తున్నారు. మార్క్ ఆకా మార్కండేయులుగా సాయిధరమ్‌తేజ్ నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. తన మేనల్లుడుతో పవన్‌కల్యాణ్ నటిస్తున్న మొదటిసినిమా కావటంతో 'బ్రో' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ ఆధ్యాత్మికత అంశాలతో కూడిన ఫ్యామిలీ డ్రామాగా ఈచిత్రం రూపొందుతోంది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ళ భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృధ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్

## 'స్లమ్ డాగ్ హస్బెండ్' ట్రైలర్

'పిట్టకథ' సినిమాతో తెరంగేట్రం చేసిన యువ నటుడు సంజయ్‌రావ్ స్లమ్ డాగ్ హస్బెండ్ అనే కొత్త సినిమాతో రాబోతున్నారు. ఈ హీరో నటించిన పిట్టకథ సినిమా వైవిధ్యమైన థ్రిల్లర్‌గా అప్పట్లో అందరినీ ఆకట్టుకుంది.. ఇపుడు రాబోతున్న ఈచిత్రం కూడ వైవిధ్యమైన కామెడీ ఎంటర్‌టైనర్ కథతో రాబోతోందని సినిమా ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. స్లమ్ ఏరియాలో ఉండే అమ్మాయి అబ్బాయి పెళ్లికోసం తాపత్రయం పడే సీన్లతో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత ఈ



ట్రైలర్ మొత్తం చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఆ అమ్మాయి, అబ్బాయి పెళ్లి చేసుకోవాలి అంటే ఆ అబ్బాయికి ఒక గండం ఉండటంతో తాను ఆ కారణం వల్ల మొదటిగా కుక్కని పెళ్లిచేసుకోవటం ఇక కుక్కని పెళ్లి చేసుకున్నాక ఆ గండం గట్టెక్కిద్ది అనే నమ్మకంతో హీరోయిన్‌ను పెళ్లి ఏసుకోవాలనుకున్నపుడు కోర్టులో మొదటి భార్య (కుక్క) బతికి ఉండగా రెండో భార్యని ఎలా చేసుకుంటారు అని కేసు పెట్టటంతో ఈ ట్రైలర్ మరింతగా ఆసక్తిగా మారింది.. ఇక ఈ ట్రైలర్ చూశాక ప్రేక్షకులకు ఇది వింతగా అన్పించటమే కాకుండా ఎక్స్‌యిట్‌మెంట్‌ను కూడ పెంచేయటం ఖాయంగా తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ మొత్తం మంచి కామెడీతో కూడి, ఆద్యంతం ఈసినిమా ప్రేక్షకులనవు నవ్విస్తూనే ఉంటుందని తెలుస్తోంది.ఈ ట్రైలర్‌లో బ్రహ్మాజీ, సప్తగిరి అలాగే ఆలీ వంటి నటుడు కామెడీని పండించారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రానికి ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. మైక్ మూవీస్ బ్యానర్‌పై వెంకట్ అన్నపరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## 'బ్రమ్మాచారి' మూవీ గీతాలు

దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లి చేసుకుందామనుకున్న టైంలో అమ్మాయి దొరక్క ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు? చివరికేం జరిగింది? అనేదే ఈ కథ. అద్వితీయ ఎంటర్‌టైనర్స్ పతాకంపై గుంట మల్లేశం, సిరి,స్వప్న నటీనటులుగా నర్సింగ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ బి. రాంభూపాల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భం గా తెలంగాణ ఉద్యమనేత కవి, గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై




ఆడియో, టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు.తెలంగాణ జీవితాల్లో వెలికితీసి ప్రదర్శించేటటువంటి కథలు మన తెలంగాణలో ఉన్నాయని, అవి కల్చరల్, హిస్టారికల్, మానవ జీవితానికి సంబంధించిన అంశాలు ఇలా ఏవైనా కావచ్చన్నారు. చాలా కథలు ఉన్నాయన్నారు. అవి ఇపుడు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇపుడు తెలంగాణకు సంబంధించిన టెక్నీషియన్లు, యాక్టర్స్ కావటం శుభపరిణామం అన్నారు. దర్వకుడు మంచి రైటర్ అని, తను రాసుకున్న కథ వాస్తవానికి చాలా దగ్గరగా ఉందన్నారు. తను ఇలాంటి మంచి కథలతో సినిమాలు తీసి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర నిర్మాత రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, చిన్నపుడు రవీంద్రభారతిలో నా నటనకు ఎన్టీఆర్‌గారిచే బహుమతి తీసుకోవటం జరిగిందని గుర్తుచేసుకున్నారు. ఇలాంటి మంచి సినిమాలు ఎన్నో చేయటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నర్సింగ్, చిత్ర హీరో గుంట మల్లేశం, హీరోయిన్లు సిరి, స్వప్న తదితరులు మాట్లాడారు.

## 'బాగ్ సాలే' టీంకు మెగాస్టార్ అభినందన

శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన చిత్రం బాగ్‌సాలే.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈసినిమా తెరకెక్కింది. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.గంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న ఈచిత్రం విడుదలకు సిద్ధమవు



తోంది.. తాజాగా మెగాస్టార్ చిరంజీవి యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. సినిమా ట్రైలర్‌ను చూసి బాగుందని ప్రశంసించారు. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు..బాగ్ సాలే సినిమా ట్రైలర్ చాలా బాగుందన్నారు. శ్రీసింహా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకున్నా డని అన్నారు. కామెడీ, మాస్ ఎంటర్‌టైనింగ్‌తోపాటు క్రైమ్ అంశాలతో సినిమాలు చేస్తూ పేరు తెచ్చుకుంటున్నాడని ప్రశంసించారు. శ్రీసింహా కీరవాణి గారి అబ్బాయి అని అతను హీరోగా పేరు తెచ్చుకునే దాకా నాకు తెలియదు అన్నారు. వారసుడిగా కాకుండా తను స్వతహాగా ఎదగాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు. కీరవాణి గారికి పేరు తెచ్చేంతగా గుర్తింపు సంపాదించుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే కాలభైరవ అంతే చరణ్‌కు చాలా ఇష్టమని, వీరిద్దరూ మత్తు వదలరా సినిమాతో సక్సెస్ అందుకున్నారని అన్నారు. ఇకపైనా మంచి అవకాశాలతో తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. దర్శకుడు ప్రణీత్ బ్రహ్మాండంగా ఈసినిమాను రూపొందించాడని అన్నారు. నిర్మాత అర్జున్ దాస్యన్ మంచి ప్రయత్నం చేశాడని, ఈసినిమా జూలై 7న విడుదల అవుతోందని, సినిమా సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.




## జయప్రకాష్‌రెడ్డి కూతురు నిర్మాతగా తొలిచిత్రం

ప్రముఖ నటుడు జయప్రకాష్‌రెడ్డి కుమార్తె మల్లికారెడ్డి నిర్మాతగా, శ్రీజయప్రకాష్‌రెడ్డి ప్రొడక్షన్స్ (జెపి ప్రొడక్షన్స్) బ్యానర్‌పై 'ఊరికి ఉత్తరాన' ఫేమ్ నరేన్ వనపర్తి హీరోగా, మల్లికార్జున్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇచ్చారు.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ కెమెరా



స్విచ్చాన్ చేశారు. దర్శకుడు త్రినాధనరావు నక్కిన ముహూర్తపు సన్నివేశానికి దర్శకత్వం వహించారు. పాయల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి శివ డిఓపీగా పనిచేస్తున్నారు. నిర్మాత మల్లికారెడ్డి మాట్లాడుతూ, నాన్నగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్మాణరంగంలోకి వచ్చినట్టు తెలిపారు. మా నాన్నగారికి ఫస్ట్‌హీరో బి.గోపాల్‌గారని అన్నారు. సురేష్‌బాబుగారు బెస్ట్ విషెస్ అందించారని తెలిపారు. జెపి ప్రొడక్షన్స్‌లో ఇర్మిస్తున్న ఈచిత్రం విజయం సాధించేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అవినాష్ కోకటి మాట్లాడుతూ, దర్శకుడిగా తనకు రెండో చిత్రమన్నారు. యూత్‌ఫుల్ ఎలిమెంట్స్‌తో మంచి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. 70శాతం షూటింగ్ తెలంగాణ, ఆంధ్రాలో జరుగుతుందన్నారు. మిగతాది కేరళలో జరుగుతుందని

## ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ '7:11 పిఎం' ట్రైలర్

సైన్స్‌ఫిక్షన్ జోనర్ చిత్రాలకు హై బడ్జెట్ అవసరం.. అయితే సాహస్,దీపిక నటించిన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ '7:11 పిఎం' నిర్మాతలు కథ, భారీస్థాయి మేకింగ్ అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు.. ఈచిత్రం పరిమిత బడ్జెట్ వనరులతో రూపొందించినప్పటికీ , అవుట్‌పుట్ మాత్రం అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టుకి సరిసమానంగా ఉంది. ఈసినిమా టీజర్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది.. గురువారం థియే ట్రికల్ ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ లాంచ్ చేశారు. కథ మూడు వేర్వేరు కాలాలు, రెండు వేర్వేరు గ్రహాల్లో జరుగుతుంది.. కథ చాలా వినూ త్నంగా ఉంది. రచన, తీసిన విధానం చాలా ఆకట్టుకుంది.. విఎఫ్ ఎక్స్ కోసం వెచ్చించే ప్రతిపైసా, ఒక్కోఫ్రేమ్‌లో స్పష్టంగా కన్పి స్తుంది.. ఆర్కస్ ఫిలిం బ్యానర్‌పై నరేష్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మించిన ఈచిత్రానికి చైతు మాదాల దర్శకత్వం వహిస్తున్నారు. కార్యక్రమంలో నిర్మాత వై.రవిశంకర్, ఆర్పీపట్నాయక్, దర్శకుడు చైతు మాదాల, సాహస్ మాట్లాడారు. ప్రముఖ ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ హౌస్ మైత్రీ ద్వారా జూలై 7న ఈచిత్రం భారీగా విడుదల కానుంది.



## 'సైంధవ్' కీలక షెడ్యూల్ కంప్లీట్


విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ 'సైంధవ్'.కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఊపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్ర యూనిట్ తాజాగా మరో కీలక షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. హీరో వెంకటేష్‌తోపాఉట శ్రద్ధాదాస్, రుహాని శర్మ ఇతర తారాగణంగా నటిస్తున్నారు. సెట్స్‌లో ఉన్న వీడియోను పంచుకున్నారు మేకర్స్. నెక్ట్స్ ఫైనల్ మిషన్ వైపు దూసుకు



వెళ్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కన్పిస్తోంది. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తుంది.. డాక్టర్ రేణు పాత్రలో రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కన్పించనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి ఫస్ట్‌లుక్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం పాన్‌ఇండియా మూవీగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా రాబోతోంది.

## వినాయక చవితికి 'చంద్రముఖి 2'

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం చంద్రముఖి2. బాలీవుడ్‌స్టార్ హీరోయిన్ కంచనా రనౌత్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తనదైన గుర్తింపు తెచ్చు కున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ దర్శకుడు పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 18 ఏళ్లకు ముందు పి.వాసు దర్శకత్వంలోవచ్చిన చంద్ర ముఖి సినిమా ఎంత బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇపుడు చంద్రముఖి2 సినిమాను రూపొందిస్తున్నారు. కాగా దర్శకుడు పి.వాసు



దర్శకత్వంలో తెరకెక్కుతున్న 65వ సినిమా ఇది. అన్‌కాంప్రమైజ్డ్‌గా భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తున్న చంద్ర ముఖి 2 చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా సుభాస్కరన్ మాట్లాడుతూ, ఇండియన్ మూవీ హిస్టరీలో చంద్ర ముఖికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. దానికి సీక్వెల్‌గా చంద్రముఖి2 ను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నా మని తెలిపారు. ప్రేక్షకుల అంచనాలను పెంచేలా మూవీ ఉంటుంద న్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

## 'బేబీ' రిలీజ్‌డేట్ అనౌన్స్


ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిస నటించిన చిత్రం బేబీ.. కలర్ ఫొటో వంటి నేషనల్ అవార్డు సినిమాను ప్రొడ్యూస్ చేసిన సాయిరాజేష్ దర్శకత్వంలో బేబీ మూవీని చేస్తున్నారు. ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఈసినిమా ను జూలై 14న విడుదల చేయనున్నారు. ఇదే విషయాన్ని ప్రసాద్ ఐమాక్స్ వద్ద దాదాపు 70 అడుగుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ విడుదల తేదీ పోస్టర్ లాంచ్‌లో ఆనంద్ దేవరకొండ, విరాజ్‌అశ్విన్, వైష్ణవి




చైతన్యలతోపాటు దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్‌కెఎన్, కో ప్రొడ్యూ సర్ ధీరజ్ పాల్గొన్నారు.. ఇంటెన్స్ లవ్‌స్టోరీతో అందరికీ నచ్చే అంశాలతో జూలై 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ప్రకటించారు. రిలీజ్ డేట్ దగ్గరపడటంతో ఈచిత్రం యూనిట్ ఈసినిమా ట్రైలర్‌ను వచ్చేవారంలో విడుదల చేస్తున్నామని తెలిపారు.

## 'కీడా కోలా' టీజర్..

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ క్రైమ్ కామెడీ 'కీడా కోలా'.. టీజర్ విడుదలైంది.. మేకర్స్ గతంలో హ్యూమరస్ పోస్టర్ల ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశారు. ఒక కోలా బాటిల్‌లోఏదోకదులుతూ ఉంటుంది. అది ఏంటి బ్రహ్మానందం అడిగితే? చైతన్యనరావు ద్రాక్ష అని చెబుతారు.. ఇద్దరి మధ్య సెటైరికల్ పంటచ్‌లతో టీజర్ హిలేరియస్‌గా మొదలవుతుంది..



తర్వాత గ్యాంగ్ ఆఫ్ మిస్‌ఫిట్స్ యాక్షన్‌లోకి దిగటం ఇంకా ఆసక్తికరంగా ఉంది.. టీజర్ సినిమాలోని పాత్రలు, వారి వరల్డ్‌ని పరిచయం చేసింది.. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంటూ తర్వాత వచ్చే ప్రమోషనల్ మెటీరియల్‌పై క్యూరియాసిటీని పెంచింది.. టీజర్‌లోకామెడీ బ్రహ్మా బ్రహ్మానందం వినోదాత్మక పాత్రలో కన్పించారు. తరుణ్‌భాస్కర్ లోకల్ డాన్‌గా నటించారు. చైతన్యరావు మాదాడి, రఘురామ్, రవీంద్ర విజయ్, జీవన్‌కుమార్, విష్ణు, రాగ్‌మయూర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కీడా కోలా విజి సైన్మా మొదటి ప్రొడక్షన్, కె.వివేక్ సుధాంషు, సాయికృష్ణ గద్వాల్, , శ్రీనివాస్, కౌశిక్ నండూరి, శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్ర వర్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# కలం పడితే కలదు సుఖం !



కాగితంమీద పెన్నుతో రాసి ఎన్నాళ్లవుతోంది. వారం నెల, ఏడాది? కంప్యూటర్, ఫోన్ వచ్చాక రాసే పద్ధతి మారిపోయింది. కానీ చేత్తో రాయడమనేది ఇటు మనసుకీ, అటు మెదడుకీ మంచిదంటున్నాయి అధ్యయనాలు.

- చేత్తో రాసినప్పుడు మెదడులో జ్ఞానేంద్రియాల్ని నియంత్రించే భాగాల్లో, అలాగే జ్ఞాపకశక్తికి మూలమైన హిప్పో క్యాంపస్‌లో కదలికలు వస్తాయి. దాంతో ఆయా భాగాల పనితీరూ మెరుగవుతుంది.
- కర్సివ్‌రైటింగ్ కలిపిరాత రాసేవాళ్లలో కొత్త విషయాన్ని నేర్చుకోవడంలో వేగంతోపాటు, జ్ఞాపకశక్తి మెరుగైనట్టు 'నార్వే యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' తరగతి గదిలో విద్యార్థులపైన చేసి అధ్యయనంలో తేలింది.
- జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం భాషాపరమైన నైపుణ్యాలు ఏదైనా అంశాన్ని టైప్ చేయడం, వీడియో రూపంలో చూడ్డంకంటే కూడా చేత్తో రాయడంవల్ల మెరుగ్గా ఉంటాయి.
- చేతి రాతతో శారీరక ఆరోగ్యమూ మెరుగవుతుంది. వివిధ రకాలైన శారీరక నొప్పులతో బాధపడుతున్నవారిచేత రోజూ కొన్ని నిమిషాలు రాయించగా నొప్పి తీవ్రత తగ్గడాన్ని గుర్తించారు. వారిలో కుంగుబాటు తీవ్రతా తగ్గింది.
- చేతి రాత ఎందుకు మంచిదో చెప్పడానికీ కారణలున్నాయి. నిమిషంలో సగటున 40 పదాలు టైప్ చేస్తే, చేత్తో 13 పదాల్ని రాయగలం. చేత్తో రాసినప్పుడు ఆ పదాలతో కొన్ని ఆలోచనలు చేయడానికి మెదడుకు సమయం ఉంటుంది. సమాచార శోషణకూ, భావాల్ని లోతుగా అర్థం చేసుకోవడానికీ వీలు పడుతుంది కాబట్టి అప్పుడప్పుడూ అయినా కస్త కలం పట్టండి. ❑

# మహిళాసాధికారత కోసం కృషి ..

ఆ ప్రాంతానికి ప్రత్యేక సంప్రదాయ కళ ఉంది. అయితే శీలా పవల్ చొరవ తీసుకొనేవరకు అక్కడివారికి అది చేయూత కాలేకపోయింది. వారిలోని సృజనాత్మకత అందరికీ తెలిసేలా చేయగలిగారామె. వారికే పరిమితం చేసుకొన్న ఆ ఎంబ్రాయిడరీ కళను ఆమె దేశవ్యాప్తం చేశారు. మహిళాసాధికారత కోసం కృషి చేస్తున్న శీలా పవల్ స్ఫూర్తి తెలుసుకుందాం.



మిథిపూవ్ 70 ఏళ్ల వయసులోనూ.. తమిళనాడు నీలగిరిలోని పోర్తిమండు నుంచి వారినికొకసారి ఊటీ వస్తారు. ముప్పావుగంట ప్రయాణం చేసి మరీ అక్కడికి చేరుకొనే ఆమె తనతోపాటు తెచ్చిన ఎంబ్రాయిడరీ వస్త్రాలను శీలాకు అందించి తగిన ధరను తీసుకొని వెనుదిరుగుతారు. ఇలా మిథిపూవ్ ఒక్కరే కాదు. వందలమంది తోడా గిరిజన మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేశారు శీలా. గతంలో తమ దుస్తులకు మాత్రమే వినియోగించే ఎంబ్రాయిడరీ కళను అందరికీ తెలిసేలా చేయాలనే ఆలోచనను శీలా చెప్పేవరకు వీరికి రాలేదు.





**కలిసి పని చేసి..** ఊటీలో పుట్టిపెరిగిన శీలా తోడా గిరిజనులకు చదువు చెప్పేవారు. ఇక్కడి వారికి దుస్తులపై ఎంబ్రాయిడరీ చేసుకోవడం అలవాటు దీన్ని తోడా ఎంబ్రాయిడరీ అని పిలిచేవారు. ఎంతో కష్టమైన ఈ పనిని ఇక్కడివారు అతి సునాయాసంగా అల్లేస్తారు. దాదాపు 20 రకాల మోటిఫ్‌లుండే ఈ కళ వీరికి మాత్రమే ప్రత్యేకం. నేనూ నేర్చుకోవాలనుకున్నా. కానీ, ఇద్దరు పిల్లల పనులతో సమయం దొరికేది కాదు. వారు పెద్దయ్యే కొద్దీ ఇంటి అవసరాలు పెరగడంతో నేను కూడా ఏదైనా చేయాలనుకున్నా. కుషన్ కవర్లు, బ్యాగులు, టేబుల్‌క్లాత్‌లు సొంతంగా తయారుచేసి విక్రయించేదాన్ని నన్ను చూసి కొందరు గిరిజన మహిళలు తాము కూడా కవర్లు, బ్యాగులు తయారుచేసి ఇస్తామని, వాటిని విక్రయించి పెట్టమని అడిగారు. అది వారిని ఆర్థికంగా నిలబెట్టేలా ఉండాలని 20 మందితో ఒక స్వయం సహాయక బృందాన్ని ఏర్పాటుచేశానంటారు శీలా.

ఆ మహిళాబృందం తయారుచేసిన ఉత్పత్తులను శీలా మార్కెట్‌లో విక్రయించేవారు. కొన్నాళ్లకు సమీప గ్రామాల నుంచి మరికొందరు మహిళలు ఈ బృందంలో చేరడానికి ఆసక్తి చూపించారు. తాము ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను నావద్దకు తీసుకొచ్చారు. వాటిని పర్యాటకులకు అమ్మి పెట్టమని లేదా నన్ను కొనుగోలు చేయమని అడిగారు. ఎంతో కష్టపడి అల్లే షాల్స్‌కు వెంటనే నగదును ఇవ్వగలిగితే తమకు సాయంగా ఉంటుందన్నారు. దాంతో 'శాలోం ఊటీ' పేరుతో సంస్థను ప్రారంభించి వారి ఉత్పత్తులను కొనడం మొదలుపెట్టా. ఆ తర్వాత వాటిని మార్కెట్‌లో విక్రయించేదాన్ని దాదాపు 250 మందిపైగా గిరిజన మహిళలు నాతో కలిసి పనిచేస్తూ నేను చెప్పే ఉత్పత్తులను తయారు చేసేవారు. మరో 200 మంది తాము సొంతంగా ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను మాకు విక్రయించి వెళతారు. ఇప్పుడు వీరందరికీ ముడిసరకును ఇవ్వడం ప్రారంభించా. ప్రస్తుతం ఈ మహిళలంతా వారానికి తలా రూ.5వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు. శాలువాలు సహా బ్యాగులు, దిండు కవర్లు వంటి 20 రకాలకుపైగా ఉత్పత్తులు ఆన్‌లైన్, ఎగ్జిబిషన్ల ద్వారా హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, తమిళనాడు తదితర ప్రాంతాలన్నింటిలోనూ అమ్ముడవుతున్నాయి' అంటోన్న శీలా గత రెండు దశాబ్దాలుగా అందిస్తున్న ఈ ప్రోత్సాహం.. ఇప్పుడు వందలమంది గిరిజన మహిళలను ఆర్థికంగా నిలబెట్టింది. ❑

# కండిషనర్ ఇలా కూడా !



**కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా?**

- పొడిబారిన పాదాలు పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. పగుళ్లూ తగ్గుతాయి.
- దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్ల అందంగా కనిపించడానికి క్యుటికల్స్, గోళ్ల తొలగిస్తుంటాం కదా! పగుళ్లు తగ్గుతాయి.
- బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి.
- కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు.
- పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కో సారి గట్టి పడి పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు. ❑

# నీటిలో తేలియాడేలా..


ఇంటికొచ్చే అతిథులను అలరించేలా పూలను రకరకాలుగా తీర్చిది దొద్దచ్చు అంటున్నారు ఇంటీరి యర్ నిపుణులు.

- గులాబీ, తులిప్, జెర్బరా, చామంతి వంటి పూలు డైనింగ్ టేబుల్ లేదా టీపాయ్‌పై అలంకరించ దానికి బాగుంటాయి. ముందుగా గదికి తగినట్లుగా పూలను ఎంపిక చేసుకోవాలి. ఎలక్ట్రానిక్ వస్తువుల ప్యాకింగ్‌లో వచ్చే బబుల్ ర్యాప్‌ను గుండ్రంగా కత్తిరించుకుని ఒక్కో పువ్వు అడుగున అతికించాలి.



ఇప్పుడు ఆ పూలను సగం నీటితో నింపిన గాజు పాత్రలోకి వేస్తే సరి. అవి మునగకుండా అందంగా తేలుతూ కనిపిస్తాయి. ఎక్కువ సమయం తాజాగానూ ఉంటాయి.

- పొడవాటి గ్లాసుల్లా ఉండే రెండు మూడు ఫ్లవర్ వాజ్‌ల్లో పూలను సర్దడం పాత పద్ధతి. అదే జార్‌లో నీటిలో మునిగి తేలేలా పూలను సర్దడం కొత్త ట్రెండ్.



జార్స్‌ను ఎంపిక చేసుకోవాలి. విరిసీ విరియని మొగ్గల్లా ఒకేలా ఉండే లేత రంగు గులాబీలను తీసుకోవాలి. వీటి కాడలు పొడవుగా ఉండేలా కట్ చేయాలి. జార్స్‌లో సగంపైగా నీటిని నింపి అడుగున గోళీలను రెండు వరుసలొచ్చేలా వేయాలి. వీటి మధ్యలో గులాబీలనుంచాలి. నీటిలో మునిగి, తేలియాడుతూ.. గులాబీలు చూడచక్కగా ఉంటాయి.

- నాలుగైదు రంగుల తులిప్ పూలను ఎంచుకోవాలి. చిన్న వెడల్పాటి గ్లాసు లేదా గుండ్రని వెడల్పాటి జార్‌లను తీసుకొని అందులో సగం నీటిని నింపాలి. వీటిలో మునిగేలా పూల కాడను కట్ చేయాలి. వీటిని నీటిలో ఉంచగానే గ్లాసు లోపలే కనిపిస్తూ రంగురంగుల పూలు గదికే అందాన్ని తెస్తాయి.

ఈ రకమైన పూల అలంకరణతో ఇంటిని మరింత అందంగా మార్చుకోవచ్చు. ❑

# చిన్ని మనసులు జాగ్రత్త !

**పిల్లలు తిరిగి చదువుల్లో పడుతున్నారు. వాళ్లకేం ఒత్తిడి అనుకుంటాం కానీ.. కొత్తవారి మధ్య ఇమడటం నుంచి కొత్త విషయాలు తెలుసుకోవడం వరకు ప్రతిదీ చిన్న బుర్రలపై భారం మోపేదే! అడ్డుకట్ట వేయాలంటే ఈ అలవాట్లు చేయండి.**

- నచ్చిన మొక్కను ఎంచుకోమని కొనివ్వండి. దాని సంరక్షణ బాధ్యత వారికే అప్పగించండి. రోజూ నీరందించడం దాని చుట్టూ శుభ్రం చేయడం, చీడ పీడల గురించి పట్టించుకోవడం సహా వాళ్లనే చూసుకోమనండి. ఆ చిట్టినేస్తం వారి ఒత్తిడి, ఆందోళనలను దూరం చేస్తుంది.



- స్కూళ్లు మొదలయ్యాయంటే చాలు. చదువు తప్ప ప్రతిదీ అనవసరంగానే తోస్తుంది. మనకు ఏమాత్రం సమయం దొరికినా చదవొచ్చుగా, రాయొచ్చుగా అనేస్తాం. నిరంతరం మెదడుని చదువుతో నింపేస్తూ పోతే మానసికంగా అలసిపోతారు. ఓ గంట పెయింటింగ్, డ్యాన్స్.. ఇలా నచ్చినవి చేయనీయండి.
- నచ్చిన విషయం, స్నేహితులతో గొడవ.. ఏదైనా మనతో పంచుకోవడానికి వెనకెనకే తిరుగుతుంటారు. ఈ సారి నుంచి కాగితంపై పెట్టమనండి. ఇదో థెరపీ లాంటిదే ఆలోచించి అక్షరరూపం ఇస్తారు కదా.. ఒత్తిడి దూరమవుతుంది. భావోద్వేగాల పైనా, భావవ్యక్తీకరణ పైనా పట్టు వస్తుంది.
- కొత్త పాటమో, పద్యమో నేర్చుకోమంటే 'అబ్బా.. అమ్మా' అనేస్తారు కానీ. భాష నేర్చుకోమనండి ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. నేర్చుకున్నది ప్రయత్నించే క్రమంలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయి.
- ఉదయాన్నే మన అరుపులు, కేకలే వాళ్లకిసుప్రభాతాలు. లేవమనో, ఆలస్యమవుతోందనో.. వాళ్ల కోసమే అరుస్తుంటాం. కానీ, ఆ అరుపులు చిట్టి మెదళ్లపై ప్రతికూల ప్రభావం పడేలా చేస్తాయట. శ్లోకాలు, వ్యా సంగీతం.. వంటివి పెట్టి లేపే ప్రయత్నం చేయండి. మనసు ఆహ్లాదంగా మారుతుంది. ❑

## చెలి చిట్కా



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

# పన్నీర్ వైట్ గ్రేవీ కూర

**కావలసినవి :** పనీర్ ముక్కలు - పావుకేజీ, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు, బిర్యానీ ఆకు–ఒకటి, అనాసపువ్వు– ఒకటి, నల్ల యాలక్కాయ– ఒకటి, దాల్చిన చెక్క– అంగుళం ముక్క, పచ్చిమిర్చి–రెండు కస్తూరీ మేథి టీస్పూను , జీడి పప్పు– పావుకప్పు, పాలు పావు కప్పు, పెరుగు–అరకప్పు, ఉప్పు–రుచికి సరిపడా.



**తయారీ :** జీడిపప్పుని పాలలో ఇరవై నిమిషాలపాటు నానబెట్టాలి. తరువాత పేస్టులా రుబ్బుకోవాలి. బాణలిలో నెయ్యి వేసి వేడెక్కనివ్వాలి. కాగిన నెయ్యిలో పచ్చిమిర్చిని చీల్చివేయాలి. దీనిలోనే బిర్యానీ ఆకు, అనాస పువ్వు, యాలక్కాయ, దాల్చిన చెక్క వేసి వేయించాలి. ఇప్పుడు కస్తూరీ మేథి, జీడిపప్పు పేస్టు, పెరుగు, పనీర్ ముక్కలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలిపి పదిహేను నిమిషాలపాటు సన్నని మంటమీద మగ్గనివ్వాలి. నెయ్యి పైకి తేలిన తరువాత దించేసి సర్వ్ చేసుకోవాలి. రోటీ, చపాతీలోకి ఈ గ్రేవి మంచి సైడ్ డిష్. ❑

# దిండుతోనూ వ్యాయామం !

ప్రసవమయ్యాక క్యాల్షియం తగ్గడం, ఇంటి పనుల్లో భాగంగా గంటల తరబడి నిలుచుని ఉండటం.. ఆడవాళ్లలో త్వరగా మోకాళ్ల నొప్పులకుకారణాలెన్నో. ఇక ఆర్థరైటిస్ కూడా తోడైతే నడవడమూ ఇబ్బందే! ఉపశమనానికి మంచం మీదచేసే ఈ వ్యాయామాలు ప్రయత్నించేయండి.



- మంచం మీద కాళ్లు కిందకి వేలాడేలా కూర్చోవాలి. కాళ్ల కింద వరకు దిండు అమర్చుకోవాలి. చేతులు వెనక ఆధారంగా చేసుకొని నెమ్మదిగా రెండు కాళ్లను పైకి లేపి, కొన్ని సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దించాలి. ఇలా అయిదు సెట్లు చేస్తే సరి. తర్వాత ఒక కాలిని నేలకి అన్చి, మరోదాన్ని పైకి లేపాలి. వీలైనంత సేపు అలా ఉంచి, మరో కాలితో చేయాలి. అలా ఒక్కో కాలితో అయిదు సెట్లు చేయాలి.
- విశ్రాంతిగా పడుకొని నెమ్మదిగా కాళ్లను ముడవాలి. చేతులు పక్కగా ఉంచాలి. కాళ్లను కాస్త దూరంగా జరిపి, మోకాళ్ల మధ్యలో దిండును పట్టి గట్టిగా అదిమినట్లుగా చేయాలి. ఇలా కొన్ని సెకన్లు ఉంచి, యథాస్థితికి రావాలి. దీన్ని పది సెట్లు చేయాలి.
- సుఖాసనంలో పడుకోండి. చేతులు కాళ్లకు పక్కగా ఉండాలి. మోకాళ్ల కిందుగా దిండును ఏర్పాటు చేసుకోవాలి. నెమ్మదిగా ఒక కాలిని పైకి లేపాలి. పది సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దింపాలి. వీటిని ఉదయం, సాయంత్రం రెండుసార్లు చేస్తే కీళ్ల పట్టేసినట్లు ఉండటం, నొప్పి వంటివి క్రమంగా తగ్గుతాయి. ❑

# ఇవి ఫ్రిజ్‌లో పెడుతున్నారా..

కనిపించిన ప్రతి ఆహారాన్ని ఫ్రిజ్‌లో పెట్టేయడం మనలో చాలామందికి అలవాటు కానీ, కొన్ని పదార్థాలను ఇలా పెట్టడం వల్ల లాంభం కంటే నష్టమే ఎక్కువట.

**బ్రెడ్:** దీన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల త్వరగా తేమను కోల్పోయి ముందుగానే పాడవుతుంది. దీన్ని పొడిగా, చల్లగా ఉండే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది. లేదంటే బ్రాడ్ బ్యాగుల్లో భద్రపరచొచ్చు.



**అరటిపండ్లు :** వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం కంటే.. గాలి తగలేలా వేలాడదీస్తే సరి. లోపలి చల్లదనంతో కాయ నల్లగా మారిపోయి క్రమంగా తినడానికి పనికి రాకుండా పోతాయి. మరీ పండిపోతే మాత్రం కొద్దిసేపు లోపల ఉంచితే మిగల మగ్గిపోకుండా ఉంటుంది. ❑

# పులి-గిలి

ఆధ్యాత్మికం

**ఎందుకు మనకు భయం?**

ఖాళీ చేతులతో వచ్చాం, ఖాళీ చేతులతోనే వెళ్లాం అని అందరికీ తెలుసు. కానీ సమస్య మనదాకా వస్తే, గిలగిల లాడిపోతాము. మనం ఎదుర్కొంటున్న సమస్య ఈ భూలోకంలో ఎవ్వరికీ మంచి వుండదన్నట్లుగా తల్లిడల్లిపోతాము.

భయపడే మనల్ని చూసి ఎవరైనా నవ్వితే నా చెప్పులోకాళ్లు పెట్టి నిలబడు, నా బాధ నీకు అర్థమవుతుంది! అని ఎదురు మాట్లాడతాము. మనసు ప్రశాంతం చేసుకుని తాపీగా అదే భయాన్ని బాగా గమనిస్తే, భయమనే పులి చిన్నగా పిల్లిలా మారిపోతుందని తెలుసుకోము. భయపడుతూ కూర్చుంటే అదే గిలి ప్రాణాంతకమవుతుందని ఆలోచించం. గిలి ఎంత పని చేస్తుందో, ఒక సంఘటన చూద్దాం. పట్టణంలో పెద్ద పేరున్న నర్సింగ్ హూమ్ అది. ఆ రోజు డాక్టర్ గారి అబ్బాయి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లబోతున్నాడు. అప్పుడే ఇద్దరు కరోనా పేషెంట్లు అడ్మిట్ అయ్యారు. వారి కేస్ హిస్టరీ అంతా డాక్టర్ గారి అబ్బాయే నమోదు చేశాడు. వైద్యానికి వచ్చిన వారిలో ఒకరు యూనివర్సిటీ ప్రొఫెసర్ కాగా మరొకరు దినకూలీ. సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి వైద్యం ప్రారంభించి డాక్టరుగారి అబ్బాయి అమెరికా వెళ్లిపోయాడు. కొన్ని నెలల తర్వాత మాటల సందర్భంలో తను అమెరికా వచ్చే రోజున అడ్మిట్ అయిన రోగుల పరిస్థితి ఎలా ఉందని తండ్రితో వాకబు చేశాడు. తండ్రి బాధగా ఆ ప్రొఫెసర్ అప్పుడే చనిపోయాడు. అని చెప్పాడు. ఆశ్చర్యంగా అదేమిటి ఎందుకలా జరిగింది? అని బాధపడ్డాడు అమెరికా అబ్బాయి. కొద్దిసేపటికి తేరుకుని మరి ఆ కూల పరిస్థితి ఏమిటి? అని అడిగాడు. అందుకు బదులుగా తండ్రి అతడు వెంటనే కోలుకున్నాడు. అంతే కాదు, ఈ మధ్యనే అతడికి బ్లాక్ ఫంగస్ కూడా వచ్చి బాగయ్యింది అని బదులిచ్చాడు. అమెరికా అబ్బాయి ఆశ్చర్యంగా అడ్మిషన్ సమయంలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రొఫెసర్ శరీరం పట్ల ఎంతో శ్రద్ధ, ఆరోగ్యం మీద చక్కటి స్పృహ కలిగినవాడు. కూలీ ఆలోచనా విధానం ఈ ప్రాణం ఉంటే ఉండనీ, పోతే పోనీ.. అన్నట్లుగా అనిపించింది అని అన్నాడు. ఏమీ లేదు బాబూ.. ప్రొఫెసర్ తనకు వచ్చిన రోగం గురించి అనేక విషయాలు సేకరించి ఆందోళన చెంది నెత్తిమీదకు తెచ్చుకున్నాడు. అదే కూలీ తనకు ఏమి రోగం వచ్చిందో కూడా పట్టించుకోలేదు. మనం ఇచ్చిన వైద్యాన్ని తీసుకున్నాడు. బతికి బయటపడ్డాడు అని వివరించాడు తండ్రి. నిజమే పులికన్నా గిలి ప్రమాదమంటారు. నాకేమయ్యింది? నాకే ఎందుకొచ్చింది? నాకే ఎందుకిలా జరుగుతోంది. అని ఆలోచిస్తూ కూర్చుంటే మంచికన్నా చెడే ఎక్కువ జరుగుతుంది అని గుర్తించాడు అమెరికా అబ్బాయి.

- ఆర్.సి. కృష్ణస్వామి

ఆట




# ఆసీస్ లియాన్ ఈజ్ లయన్!

## 100 టెస్టులు రికార్డు

**లండన్:** ఆస్ట్రేలియా కీలక స్పిన్నర్ నాథన్ లియాన్ అనూహ్యరికార్డు సాధించాడు. ఇంగ్లండ్‌లోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్ ఆస్ట్రేలియా తుదిజట్టులో చోటు సాధించిన లియాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఏకైక బౌలర్‌గా రికార్డుసాధించారు. మొత్తం ఇలా వరుసగా 100 టెస్టులు ఆడిన ఆరో ఆటగాడిగా లియాన్ నిలిచాడు. లియాన్‌కంటే ముందు ఈ జాబితాలో ఐదుగురున్నారు. వారంతా బ్యాటర్లు. వరుసగా వందటెస్టులు ఆడిన తొలి బౌలర్‌గా కూడా లియాన్ రికార్డు సాధించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆలిస్టర్‌కుక్ 159, అలన్‌బోర్డర్ 153, మార్క్‌వా 107, సునీల్ గవాస్కర్ 106, బ్రెండన్ మెక్కల్లమ్ 101లు ఉన్నారు. వరుసగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా 159 టెస్టులతో ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ ఆలిస్టర్‌కుక్ అగ్రస్థానంలో ఉన్నాడు. 35ఏళ్ల నాథన్ లియాన్ 2011 ఆగస్టు 31 ఆస్ట్రేలియా తరపున అరంగేట్రంచేసాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తొలిసారి ఆస్ట్రేలియా జెర్సీ ధరించి బరిలోకి దిగాడు. 2013నుంచి నిర్విరామంగా టెస్టుక్రికెట్ ఆడుతున్నాడు. అప్పటినుంచి టెస్టుల్లోప్రధాన స్పిన్నర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకూ మొత్తంగా 122 టెస్టులాడిన లియాన్ 495 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెట్లు తీస్తే 500 వికెట్లను పూర్తిచేస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ 500 వికెట్లను ఏడుగురు బౌలర్లు మాత్రమే తీసారు. లియాన్ మరో ఐదు వికెట్లు తీస్తే ఈజాబితాలో ఎనిమిదో బౌలర్‌గా నిలుస్తాడు. 12 ఏళ్లుగా ఆసీస్ జట్టులో ఉన్నాడు. వన్డేలు, టి20లతోపోలిస్తే టెస్టులే ఎక్కువ ఆడాడు. 2012లో వన్డేల్లో అరంగేట్రంచేసిన ఈ ఆసీస్ స్పిన్నర్ ఇప్పటివరకూ 29 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. జాతీయ జట్టులోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత అంటే 2016లో తొలి టి20 ఆడాడు. కెరీర్‌లో రెండు టి20ల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. ఇంగ్లండ్ వేదికగా యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఉత్కంఠభరితంగా సాగిన తొలిటెస్టులో బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టులో గెలిచి సిరీస్ సమంచేయాలని ఇంగ్లండ్ జట్టు మంచి పట్టుతో ఉంది.




# రీఎంట్రీకి సిద్ధం అవుతున్న క్రికెటర్లు!

## ఎన్‌సిఎలో భారీ ఎత్తున శిక్షణ

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సమీపిస్తున్నవేళ టీమిండియాకు మరింత కలిసొస్తోంది. జట్టుకు దూరం అయిన ఆటగాళ్లు అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధం అవుతున్నారు. గాయాలతో వీరంతా దూరం కావడంతో తుదిజట్టు ఎంపికలో మార్పులుచోటుచేసుకుంటున్నాయి. కానీ అనూహ్యంగా అనుకున్న లక్ష్యంకంటే వేగంగా రికవరీ అవుతున్న క్రికెటర్లు మళ్లీ జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పేస్‌హార్స్ జస్‌ప్రీత్ బుమ్రా, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు కోలుకుంటున్నారు. తొడగాయంతో ఐపిఎల్‌మధ్యనుంచే వెళ్లిన కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం వేగంగా రికవరీ అవుతున్నాడు. చాలాకాలంగా దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా సైతం ఫిట్‌గా ఉన్నాడు. బుమ్రా, రాహుల్ సాధ్యమైనంత త్వరగా టీమిండియాకు అందుబాటులో ఉంటారని అంచనా. అయితే శ్రేయస్ అయ్యర్‌పరిస్థితిపై స్పష్టతలేదు. బుమ్రా గత మార్చిలో వెన్ను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపిఎల్ 16సీజన్‌కు దూరం అయ్యాడు.

బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న బుమ్రా ప్రాక్టీస్‌కూడా చేస్తున్నాడు. బుమ్రా రోజుకు ఏడు ఓవర్లపాటు బౌలింగ్‌చేస్తున్నాడట. అందువల్లనే ఆగస్టులో ఐర్లాండ్‌తో భారత్ ఆడే టి20 సిరీస్‌లో ఆతడు పునరాగమనంచేస్తాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌తో ఆగస్టు 18 నుంచి 23మధ్యలోభారత్ 3 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది. పాండ్యా కెప్టెన్సీలో భారత్ జట్టు అక్కడికి వెళుతుంది. దీనితో బుమ్రా ఐర్లాండ్ టూర్‌తో రీఎంట్రీ ఇచ్చి ఆసియాకప్‌నాటికి పూర్తిగా రెడీ అవుతాడని చెపుతున్నారు. వచ్చేనెలలోబుమ్రా కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడతాడనితర్వాతనే పిట్‌నెస్‌పై ఒక అంచనాకు వస్తారని తెలుస్తోంది. అయితే బుమ్రాలాంటి కీలకపేసర్ పునరాగమనం పరంగా తొందరపడితే అసలుకే మోసం వస్తుందని మాజీకోసం రవిశాస్త్రి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. రికవరీకాకముందే మ్యాచ్‌లు ఆడిస్తే మళ్లీ గాయం తీవ్రత పెరుగుతుందని హెచ్చరించాడు.

# చీఫ్‌సెలక్టర్ రేసులో అజిత్ అగార్కర్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్ సెలక్టర్ పదవిని భర్తీచేసేపనిలో దరఖాస్తులు ఆహ్వానించిన బిసిసిఐ ఈ పదవికి ప్రముఖులపేర్లనుపరిశీలిస్తోంది. స్టింగ్ ఆపరేషన్‌లో చేతనశర్మ ఆఫ్‌దిరికార్డు అంశాలు లీక్‌చేయడంతో ఆతడే స్వచ్ఛందంగా వైదొలిగాడు. ఈక్రమంలోనే సెలక్షన్ కమిటీ సభ్యుడుఎస్‌ఎస్‌దాస్ తాత్కాలిక చీఫ్ సెలక్టర్ బాధ్యతలునిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం చీఫ్‌సెలక్టర్ పదవికి వీరేంద్రసెహ్వాగ్‌పేరుకుడూఆ ప్రస్తావనకు వచ్చింది. ఇపుడు మాజీ దిగ్గజం అజిత్ అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని అంచనా. చేతన్‌శర్మ ఉద్వాసన తర్వాత సెలక్షన్ కమిటీలో నార్త్‌జోన్‌నుంచి ఖాళీ ఉంది. ఈ క్రమంలోనే నార్త్‌జోన్ ప్లేయర్లనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వీరిలో షార్ట్‌లిస్ట్ అయిన వారిని ఇంటర్వ్యూచయేసేందుకు క్రికెట్ అడ్వయిజరీ కమిటీ రెడీ అయింది. జట్టు మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు వస్తే వాళ్లముందు ధైర్యంగా నిలబడే వ్యక్తిని ఎంచుకోవాలని సిఎసి అనుకుంటున్నట్లు బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. ఈక్రమంలోనే భారత్ తరపున మంచి రికార్డు ఉన్న అజిత్ అగార్కర్‌పేరు బయటకు వచ్చింది. అంతర్జాతీయ కెరీర్‌లోభారత్ తరపున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అగార్కర్ 2007లో టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యుడు. గతంలోకూడా అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని వార్తలొచ్చాయి. కానీ ఈ సారి దాదాపుగా ఖరారయిపోయిందని టాక్. మరికొన్ని వారాల్లోనే చీఫ్ సెలక్టర్‌పదవిలో అగార్కర్‌బాధ్యతలు స్వీకరిస్తాడని సమాచారం.

# వన్డేవరల్డ్‌కప్‌పై గంగూలీ ఆసక్తికరపోస్ట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో బిసిసిఐ మాజీ బాస్ సౌరభ్ గంగూలీ ఉద్వేగభరిత పోస్టుపెట్టాడు. కరోనాకారణంగా తాను ఛీఫ్‌గా ఉన్న కాలంలో ప్రపంచకప్ నిర్వహించలేకపోయానని, ఈ వరల్డ్ కప్ ఎంత గొప్పగా ఉంటుందని ఆసక్తిగా ఉన్నట్లు చెప్పాడు. అద్భుతమైన వేదికలు చక్కగా కేటాయించారని ఇన్ని వేదికలు ఉన్నాయని మరేదేశం కూడా గర్వంగా చెప్పుకోలేదన్నాడు. అలాగే ప్రపంచం మొత్తం గుర్తుంచుకునేవిధంగా ఈ టోర్నీని బిసిసిఐ నిర్వహిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసాడు. ప్రపంచం మరిచిపోలేనంతగొప్పగా బిసిసిఐ ఈ టోర్నీ నిర్వహిస్తుంది. బిసిసిఐ జైషా, రోజర్‌బిన్నీ అందరికీ కంగ్రాట్స్ అని గంగూలీ ట్వీట్‌చేసాడు. గంగూలీ అధ్యక్షుడుగా ఉన్నపుడు 2021 టి20 క్రికెట్‌వరల్డ్‌కప్‌ను భారత్‌లోనిర్వహించాలని అనుకున్నారని కానీ కరోనాకారణంగా ఈ టోర్నీని యుఎఇకి తరలించాల్సి వచ్చింది.

### యాషెస్ రెండోటెస్ట్

# స్మిత్ సెంచరీ..416 పరుగులకు ఆసీస్ ఆలౌట్!



**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్‌వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్‌స్మిత్ 110పరుగులతో సెంచరీ చేయగా ట్రావిస్‌హెడ్ 77, డేవిడ్ వార్నర్ 66 పరుగులుచేసారు. 339/5 ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే తమ పోరాటాన్ని ముగించింది. రెండో రోజు ఆట ప్రారంభం అయిన కాసేపటికే అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. తర్వాత స్టార్క్ కూడా ఆరుపరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ దశలో కమిన్స్ స్మిత్‌కు జతకలిసాడు. ఇద్దరూ కలిసి 8వ వికెట్‌కు 35పరుగులుజోడించి జట్టుస్కోరును 400 దాటించారు. ఈ దశలో స్మిత్ టెస్టుల్లో 32వ సెంచరీ మార్కును సాధించాడు. తర్వాత కాసేపటికే స్మిత్ ఔట్ కావడం, తర్వాత ఇంగ్లండ్ బౌలర్లు టెయిలెండర్ల పనికానిచ్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్‌టంగ్, ఒలి రాబిన్సన్‌లు చెరో మూడు వికెట్లు తీస్తే జోరూట్ రెండు, ఆండర్సన్, బ్రాడ్‌లు ఒక్కోటిచొప్పున వికెట్లు పడేసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ వికెట్ నష్టానికి 145 పరుగులుచేసింది. జట్టు విజయానికి 271 పరుగులు దాటాల్సి ఉంటుంది.

# బట్లర్‌కోసం రాజస్థాన్ భారీ ఆఫర్!




**జైపూర్:** ఐపిఎల్ స్టార్ జోస్ బట్లర్‌కోసం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. గ్లోబల్‌క్రికెట్‌లో ఆతడినితమ ఫ్రాంచైజీకి రాబట్టుకోవాలని ప్లాన్‌చేస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఆడే బట్లర్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో పార్ల్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అయితే కరీబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో మాత్రం బార్బడోస్ రాయల్స్‌కు ఆడటం లేదు. అందుకోసం ఒక భారీ డీల్‌ను తయారుచేసి మొత్తం రాజస్థాన్ రాయల్స్‌కు కట్టిపడేయాలనిచూస్తోంది. ఇంకా బట్లర్‌ముందు ఈ ఆఫర్ ఉంచలేదు. అదే సమయంలో వైట్‌బాల్‌క్రికెట్‌లో చాలా కెరీర్ ఉన్న బట్లర్ ఈ డీల్‌కు సమ్మతిస్తాడా అన్నది ప్రశ్నగా ఉంది. రాజస్థాన్‌తోనే కాకుండా ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకూడా ఇలాంటి ఒక ఆఫర్‌రెడీచేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జోఫ్రా ఆర్చర్‌కు దీన్ని ఇవ్వాలని అనుకుంది. ప్రస్తుతం ఆర్చర్ ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ డీల్ ఒప్పుకుంటే ఆర్చర్ మిగతా లీగ్‌లు కూడా ఆడే ఛాన్స్ ఉంటుంది. ఐఎల్‌టి20, ఎంఎల్‌సి వంటి లీగ్స్‌లో ముంబయి తరపున ఆడాలి. అయితే అందుకోసం తమ దేశ క్రికెట్ బోర్డుతో జాతీయ కాంట్రాక్టుకూడా వదులుకోవాలి. అందువల్లనే ఇసిబి ఇపుడు జాతీయ కాంట్రాక్టుల కాలపరిమితిని పెంచేయోచనలో ఉంది.

ఆటగాళ్లకు నాలుగేళ్లపాటు నేషనల్ కాంట్రాక్టు ఇవ్వడం, వారి జీతభత్యాలు భారీగా పెంచడంద్వారా తమ ప్లేయర్లు ఫ్రాంచైజీ క్రికెట్ ఆడకుండాచేసేందుకు ఈసీబి ప్రయత్నిస్తోంది. బట్లర్, ఆర్చర్ మాత్రమేకాకుండా లియామ్ లివింగ్‌స్టోన్, శామ్‌కర్రన్ వంటి కీలకప్లేయర్లకు కూడా ఇలాంటి ఆఫర్లు ఇచ్చేందుకు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి.

# యుబిఎస్‌లో భారీ లేఆఫ్స్!

**వాషింగ్టన్, జూన్ 29:** ఈ యేడాది ఉద్యోగులకు కలిసిరాలేదు. ఎక్కడ చూసినా లేఆఫ్స్ అనే మాటే వినిపిస్తోంది. ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం వల్ల కుప్పకూలిన క్రెడిట్ సూయిస్‌ను యుబిఎస్ గ్రూప్ టేకోవర్ చేసిన విషయం విదితమే. ఈ డీల్ ప్రభావం క్రెడిట్ సూయిస్ ఉద్యోగులపై పడనుంది. త్వరలోనే భారీ సంఖ్యలో సిబ్బంది కోతలు ఉండవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్ ఉద్యోగుల్లో సగానికిపైగా సిబ్బందిని తగ్గించాలని యుబిఎస్ గ్రూప్ భావిస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లండన్, న్యూయార్క్, ఆసియాలోని క్రెడిట్‌సూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుకు సంబంధించిన బ్యాంకర్లు, వ్యాపారులు, సహాయక సిబ్బంది ప్రభావితమవుతారని నివేదిక పేర్కొంది. దాదాపు అన్ని కార్యకలాపాలు ప్రమాదంలో పడతాయని తెలిపింది. క్రెడిట్ సూయిస్‌లో ప్రస్తుతం 45వేల మంది పనిచేస్తున్నారు. కాగా ఈ మొత్తం హెడ్ కౌంట్‌ను 30 శాతానికి లేదా 35వేల మందిని తగ్గించాలని యుబిఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేవలం రెండు బ్యాంకుల స్విస్ దేశీయ వ్యాపారాలను విలీనం చేస్తే దాదాపు 10వేల ఉద్యోగాలు కోతకు గురవుతాయని తెలుస్తోంది. ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది. ఆస్ట్రేలియా, చైనాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు తగ్గడంతో వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్‌లో ఈ విభాగానికి సంబంధించి సిబ్బందినియుబిఎస్ తగ్గించనున్నట్లు కూడా తెలిపింది. యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి కూడా క్రెడిట్ సూయిస్సే స్వాధీనం అనంతరం ఉద్యోగాల కోతల గురించి స్పందించారు. కొన్ని బాధాకరమైన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు. అయితే ఎంత మందిని తొలగిస్తారు అనే గణాంకాలు మాత్రం వెల్లడించలేదు.



# వర్క్ ఫ్రం ఆఫీస్‌పై ఇన్ఫోసిస్ ప్రత్యేకత: సిఇఒ

**ముంబై, జూన్ 29:** వర్క్ ఫ్రం ఆఫీస్ విధానంపై ఇన్ఫోసిస్ సిఇఒ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా ఆఫీస్ నుంచి పనిచేసేలా వారికి అనువైన అవకాశాన్ని కంపెనీ కల్పిస్తోందని, అయితే తమ క్లయింట్లలో కొందరు వారి ప్రాజెక్ట్‌లను ఆఫీస్ నుంచే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని తాజాగా పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ స్పందిస్తూ, భవిష్యత్తులో మరింత సామాజిక మూలధనం అవసరమని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, శిక్షణ మొదలైన




వాటి కోసం ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. 'మేము ఉద్యోగులకు అనువైన విధానాన్ని అమలు చేస్తున్నాం. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా హైబ్రిడ్ విధానంలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని విశ్వసిస్తున్నాం. క్లయింట్‌లకు అవసరం అయినప్పుడు మాకు క్యాంపస్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన సామాజిక అనుసంధానం, బృందంగా పని చేయాల్సినచోట ఆ మేరకు పనిచేసే ఉద్యోగులు ఉంటారు' అని సిఇఒ పరేఖ్ అన్నారు. సిఇఒ పరేఖ్ అభిప్రాయాలను ఇన్ఫోసిస్ ప్రతిధ్వనిస్తోందని ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ అన్నారు ఉద్యోగులు కొన్నిరోజుల పాటు ఆఫీస్‌కు వచ్చి పని చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ఇది సామాజిక మూలధనాన్ని పెంచుతుందని నమ్ముతున్నాం. వర్క్ ఫ్రం ఆఫీస్ అన్నది మా క్లయింట్ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. క్లయింట్లు పట్టుబట్టినట్లయితే ఉద్యోగులు ఆఫీస్‌కు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది అని వివరించారు. దక్షిణఅమెరికా, మిడిలీస్ట్ ప్రాంతాల్లో వ్యాపారం గురించి మరొక షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ, ఇన్ఫోసిస్ ఆ రెండు ప్రాంతాలలో ఉనికిని కలిగి ఉందని, అయితే ఆదాయంలో వాటివాటా చాలా తక్కువగా ఉందని చెప్పారు. కాగా ఇన్ఫోసిస్‌లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3.4లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

# ఐపిఒ లిస్టింగ్ రూల్స్ మార్చేసిన సెబి..

**ముంబై, జూన్ 29:** భారతీయ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐపిఒలను జారీచేసే కంపెనీల లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కొనసాగుతున్న 6 రోజుల లిస్టింగ్ ప్రక్రియను మూడు రోజులకు తగ్గించేందుకు ఆమోదం తెలిపింది. సెబి ప్రకటించిన టిప్లస్3 రోజుల ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయబడనుంది. కొత్త ఐపిఒ లిస్టింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత రానున్న అన్ని ఐపిఒల కోసం కంపెనీలు 3 రోజుల నుంచి 6 రోజుల మధ్య ఎంచుకోవడానికి అవకాశం ఉంటుంది. మే నెలలోనే సెబి అధ్యయన నివేదిక పేరుతో ఐపిఒ లిస్టింగ్ వ్యవధిని టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3కి తగ్గించాలని నిర్ణయించింది. ఈ మార్పు కంపెనీలతో పాటు ఇన్వెస్టర్లకు కూడా మేలు చేస్తుందని సెబి అభిప్రాయపడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సెబి దేశంలోని ఐపిఒ ఫ్రేమ్‌వర్క్, కంపెనీలు ఐపిఒ అప్లై కోసం ఫైలింగ్, డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకుంటోంది.





# గుజరాత్‌కు మైక్రాన్ టెక్నాలజీస్

**గాంధీనగర్, జూన్ 29:** ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ కొత్త రంగాల్లోకి విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ప్రపంచ అవసరాలకు అవసరమైన ఉత్పత్తులను మేక్ ఇన్ ఇండియాకింద జరిగేలా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలుచేస్తోంది. తాజాగా భారత దేశపు మొట్టమొదటి సెమీకండక్టర్ చిప్‌లతయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు మైక్రోన్ టెక్నాలజీతో గుజరాత్ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీని గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికింద కంపెనీ దేశంలో రూ.22,540 కోట్లు లేదా 2.75బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో మెగా పెట్టుబడి ఒప్పందం జరిగింది. ఇందులో మైక్రాన్ భారతప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయానికి 50% ఆర్థిక సహాయాన్ని అందుకోనుంది. అలాగే ఒప్పందం ప్రకారం గుజరాత్ ప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 20% ప్రోత్సాహకాలను పొందుతుందని వెల్లడైంది. ప్రపంచంలో అతిపెద్ద జనాభాతో కూడిన భారత మార్కెట్ భారత్ సెమీ కండక్టర్‌చిప్‌ల దిగుమతిపై ఆధారపడి ఉన్నందున తయారీ రంగం వృద్ధి చెంది డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. దేశంలో మైక్రాన్‌పెట్టుబడి సెమీకండక్టర్ ఉత్పత్తిలో గ్లోబల్ హాబ్‌గా మారాలనే భారత ఆశయాలను సుస్థిరం చేయనుంది. అమెరికా-చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో కంపెనీలు తమ కార్య కలాపాలను చైనా నుంచి ఇతర సురక్షితమైన దేశాలకు తరలిస్తున్నాయి. ఇది ఇండియాకు కలిసొస్తోంది.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, జూన్ 29:** దేశంలో బంగారం ధరలు గతంలో ఎన్నడూ లేనంత వేగంగా పడిపోతున్నాయి. అయితే రేట్లు తగ్గుతున్నప్పటికీ డిమాండ్ మాత్రం పెరగడం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా పడిపోతున్న పసిడి ధరలు, గురువారం కూడా అదే ధోరణిని కొనసాగించాయి. ఈ క్రమంలో 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.200 తగ్గింది. 24 క్యారె ట్లు రూ.210 మేర తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర చెన్నైలో రూ.54,370, ముంబైలో రూ.53,850, ఢిల్లీలో రూ.54వేలు, కోల్‌కతాలో రూ.53,850, బెంగళూరులో రూ.53,850, వడోదరలో రూ.53,900, జైపూర్‌లో రూ.54 వేలు, మధురైలో రూ.54,370, పాట్నాలో రూ.53,900, నాసిక్‌లో రూ.53,880గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో రూ. 53,850గా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు చెన్నైలో రూ.59,300, ముంబైలో రూ.58,750, ఢిల్లీలో 58,900 రూపాయలు, కోల్‌కతాలో 58,750 రూపాయలు, బెంగళూరులో రూ.58,750, వడోదరలో రూ.58,800, జైపూర్‌లో రూ.58,900, మధురైలో రూ.59,300, పాట్నాలో రూ.58,800, నాసిక్‌లో రూ.58,750గా, విజయవాడ, విశాఖపట్నంలలో రూ.58,750గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా దేశంలో కిలో వెండి ధర రూ.71,900గా కొనసాగుతోంది.



# కోటక్ మహీంద్రా బ్యాంకు రూపే క్రెడిట్ కార్డులు!

**న్యూఢిల్లీ, జూన్ 29:** ప్రైవేట్ రంగ కోటక్ మహీంద్రా బ్యాంకు తన క్రెడిట్ కార్డు వినియోగదారులకు కొత్తగా రూపే కార్డులను తీసుకొచ్చింది. దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులు రూపే క్రెడిట్ కార్డులను యుపిఐ యాప్‌లలో వాడుకోవచ్చని ప్రకటించాయి. కోటక్ రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి అనుసంధానం చేయడం ద్వారా భౌతికంగా కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. క్యూఆర్ కోడ్, పిఒఎస్ పరికరాల వద్ద క్రెడిట్ కార్డు నుంచి లావాదేవీలను నిర్వహించవచ్చని, ఇ-కామర్స్ లావాదేవీలకోసం కూడా వాడుకోవచ్చని తెలిపింది. యుపిఐ చెల్లింపులకు రివార్డు పాయింట్లు, 50 రోజుల వరకు వడ్డీ లేకుండా వినియోగించవచ్చని వివరించింది. ఈ రూపే క్రెడిట్‌కార్డులను ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్, మొబిక్విక్




వంటి యాప్‌లలో ఉపయోగించవచ్చు. కాగా రూపేకార్డులను యుపిఐతో అనుసంధానం చేసుకునే సదుపాయాన్ని వివిధ బ్యాంకులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.

# వాణిజ్యం

## షావోమికి చుక్కలు చూపిస్తున్న భారత్

**వాషింగ్టన్, జూన్ 29:** చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థ షావోమీ గత కొంత కాలంగా భారత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇడి కేసులతో పాటు, మార్కెట్ షేరు కూడా పడిపోవడంతో షావోమీ ఇండియా సంస్థలో మార్పులకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే భారీగా లేఆఫ్‌లు విధిస్తోంది. తన కంపెనీలో ఉద్యోగుల సంఖ్యను 1000 దిగువకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ యేడాది ఆరంభం నాటికి షావోమీ ఇండియాలో దాదాపు 1400-1500మంది ఉద్యోగులున్నారు. ఇటీవల ఇందులో 30 మందిని కంపెనీ తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందికి పింక్




స్లిప్‌లు అందేఅవకాశాలున్నట్లు తెలుస్తోంది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను 1000దిగువకు తీసుకు రావాలని ప్రయత్నిస్తోంది. దీనిపై షావోమీ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఇతరకంపెనీల మాదిరిగానే సంస్థ మార్కెట్ స్థితి, వ్యాపార అంచనాల ఆధారంగా ఉద్యోగుల సంఖ్యపై మేం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మాకు సిబ్బంది అవసరమైనప్పుడు తప్పకుండా మళ్లీ నియామకాలు చేపడుతాం' అని చెప్పినట్లు ఒక నివేదిక వెల్లడించింది. కాగా షావోమీ ఇండియాలో పునర్వ్యవస్థీకరణ బాధ్యతలను చైనాలోని మాతృక సంస్థే చూస్తుందని, నిర్ణయాలన్నీ అక్కడి నుంచే అమలవుతున్నాయని తెలిసింది. గత కొన్ని రోజులుగా భారత్‌లో షావోమీ విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. మార్కెట్ షేరు కూడా పడిపోయింది. గతరెండు త్రైమాసికాల్లో మార్కెట్ షేరులో షావోమీ ఇండియా అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. 2023 తొలి త్రైమాసికంలో కంపెనీ ఎగుమతులు కూడా 7-8 మిలియన్ల నుంచి 5 మిలియన్లకు తగ్గాయి. దీనికి తోడు ఫెమా నిబంధనల ఉల్లంఘనల కింద షావోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బ్యాంకు ఖాతాల్లోని రూ.5,551.27 కోట్ల డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు గతేడాది జప్తు చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.